తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
హైదరాబాద్ సిటీ
fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-8-2017 బుధవారం సంపుటి :23 సంచిక : 189 పేజీలు :12 వెల : 5.00

Government of India

సంకల్పంతో సాధిస్తాం

న్యూ ఇండియా ఉద్యమం (2017-2022)

నవభారత సంకల్పం

నవభారత నిర్మాణానికి మనందరం సంకల్పం తీసుకుందాం
1942లో మన స్వాతంత్ర సమరయోధులు తీసుకున్న **'క్విట్ ఇండియా'**
సంకల్పం ద్వారా **1947**లో భారతదేశానికి స్వరాజ్యం సిద్ధించింది

2022కి **నవభారతాన్ని నిర్మిద్దామని** మనందరం సంకల్పిద్దాం.

స్వచ్ఛభారతానికి మనందరం సంకల్పిద్దాం

దేశంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు మనందరం సంకల్పిద్దాం

దేశంలో అవినీతిని అంతం చేద్దామని మనందరం సంకల్పిద్దాం

ఉగ్రవాద శక్తుల్ని దేశం నుంచి తుడిచిపెట్టేందుకు మనందరం సంకల్పిద్దాం

మత తత్వాన్ని దేశం నుంచి తరిమికొడుదామని మనందరం సంకల్పిద్దాం

కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని మనందరం సంకల్పిద్దాం.

నవభారత నిర్మాణానికి తీసుకున్న సంకల్పం సిద్ధించడానికి మనందరం త్రికరణశుద్ధిగా పాటుపడదాం





“ మన దేశ చరిత్రలో 'క్విట్ ఇండియా ఉద్యమం' ఒక కీలక మైలురాయి. గాంధీజీ ఇచ్చిన 'డూ ఆర్ డై' నినాదంతో జాతి యావత్తూ సంఘటితమై స్వతంత్రాన్ని సాధించేంత వరకు ఉద్యమిస్తామని ప్రతిజ్ఞ పూనింది.

“క్విట్ ఇండియా” ఉద్యమానికి నేటితో 75 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా, ఉద్యమంలో పాల్గొన్న సమరయోధులను స్మరించుకుందాం.

మన స్వాతంత్ర్య సమరయోధులు గర్వపడే విధంగా, భుజం భుజం కలిపి నవభారత నిర్మాణానికి అంకితమౌదామని ప్రతిజ్ఞ చేద్దాం. ”

– నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

న్యూ ఇండియా నిర్మాణంలో భాగస్వాములు కండి. న్యూ ఇండియా మథనంలో, న్యూ ఇండియా క్విజ్‌లో పాల్గొనండి. న్యూ ఇండియాపై మీ అభిప్రాయాలను **http://newindia.in** ద్వారా మాతో పంచుకోండి.



మంగళవారం ఏపి ఐటి మంత్రి లోకేష్‌ను అమరావతిలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న 'వార్త' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ్ సంఘ్వీ

కొత్త వెలుగులు

≫ జగ్గంగూడ గ్రామాలను కూడ కేశవరం, మూడిచింతలపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలతో పాటు అభివృద్ధి చేయటానికి కృషి చేస్తానని అన్నారు. పోతారం, అనంతారం, నారాయణపూర్ గ్రామాల వారు కూడ రావాలని కోరినట్లు, అయితే మండలంలోని అన్ని గ్రామాలు పర్యటించటం సాధ్యంకాదని, అన్ని గ్రామాల అభివృద్ధి కోసం శామీర్‌పేట మండల కేంద్రంలో సభను ఏర్పాటు చేసి నిధులు అన్ని గ్రామాలకు ఇచ్చి మండలాన్ని ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేయటానికి శ్రీకారం చుట్టనున్నట్లు సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ తరువాత రెండు, మూడు రోజుల్లో మళ్లీ శామీర్‌పేట మండల కేంద్రానికి వస్తానని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

మూడుచింతలపల్లి గ్రామ సర్పంచు వంగ పద్మలక్ష్మారెడ్డి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. దీనిలో మూడుచింతలపల్లి, లింగాపూర్‌తండ గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టటానికి సుమారు 15కోట్ల రూపాయల వరకు ప్రతిపాదనలు కలెక్టర్ ఎంవి రెడ్డితో పాటు సర్పంచు సిఎంకు నివేదికను అందజేశారు. దీనికి సిఎం కెసిఆర్ స్పందించి ప్రజా అవసరాలకు ఉపయోగపడే వాటిని మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఎంపిఓపల్లితో పాటు లింగాపూర్‌తండ గ్రామాల అభివృద్ధికి గ్రామపంచాయతీభవనంపై సమావేశ హాలునిర్మాణం, గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్, పశువైద్యశాల, ధోబీఘాట్, మహిళల కోసం భవనం, సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు, ఆర్అండ్‌బి రోడ్డు వద్ద డ్రైనేజీ నిర్మాణం, మూడుచింతలపల్లి నుంచి వీకటిమామిడి వరకు డబుల్‌బిటి రోడ్డు వాటి నిర్మాణాలకు, యూత్‌కు ఆటస్థలం, పాఠశాలలో వర్చువల్ ఏర్పాటు, ఆ రెండు గ్రామాలకు వంద డబుల్‌బెడ్‌రూం ఇళ్లను మంజూరు ఇస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ 5 మరుసటి రోజునుంచి అందిస్తానని సిఎం అన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ తెలంగాణను తెచ్చుకున్నామని, ప్రతి గ్రామం బాగుపడితేనే బంగారు తెలంగాణ అయినట్లు అని దశలవారీగా అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాల్సి ఉందన్నారు. మేడ్చల్ మండలంలో మాజీ మంత్రి ఎస్.వెంకటరామ్‌రెడ్డి, మూడుచింతలపల్లిలో తెలంగాణ యోధుడు సమితి మాజీ అధ్యక్షుడు కె.వీరారెడ్డిలు తెలంగాణ కోసం 1969లో పోరాడిన మహనీయులని అన్నారు. మూడుచింతలపల్లిలో ఆయనకు గుర్తింపుగా వీరారెడ్డి పేరుతో వీరారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు మంజూరు చేస్తున్నట్లు, వారం రోజుల్లో మంత్రులు కెటిఆర్, మహేందర్‌రెడ్డిలు వచ్చి శంకుస్థాపన చేస్తారని అన్నారు. సర్పంచు సూచించిన వాటిని చేపట్టటానికి నిధులు మంజూరు ఇస్తున్నట్లు రెండు రోజుల్లో జిఓలు విడుదల కానున్నట్లు వివరించారు. వచ్చే జూన్ నాటికి గజ్వేల్ ప్రాంతంతో పాటు మేడ్చల్ నియోజకవర్గంలోని 374చెరువు,కుంటలను గోదావరి జలాలతో నింపనున్నట్లు తెలిపారు.

వాటి వల్ల 75వేల ఎకరాలకు సాగు నీరు అందించటం జరుగుతుందన్నారు. గ్రామాల్లో రైతు సంఘాలను ఏర్పాటు చేస్తామని, వాటికి ఎన్నికలు ఉండవని, సభ్యులను నామినేట్ చేస్తామని వాటి ద్వారా పంటలకు ప్రభుత్వం పెట్టుబడి ఎకరానికి 4వేలు అందించటానికి రైతుగా నిర్ణయించనున్నట్లు, రైతుల ఖాతాలో రూపాయలు జమకానున్నట్లు తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో మార్పులు తీసుకురావటానికి, లంచాలు అనేవి లేకుండా చేయటానికి భూముల రికార్డుల ప్రక్షాళన జరుగనున్నట్లు, సర్వేలు నిర్వహించి భూముల ఖాతాలబట్టి రైతులకు ఎకరానికి 4వేలు బ్యాంకు ఖాతాలో వచ్చే ఏడాదిలో రెండు సార్లు జమ చేస్తామన్నారు. రాష్ట్రంలో 90శాతం రైతులు, సన్న,చిన్నకారు వారు ఉన్నారన్నారు. లింగాపూర్‌తండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా చేయాలని సర్పంచు కోరినందున వచ్చే ఎన్నికల నాటికి చేస్తామని, అదే విధంగా రాష్ట్రంలోని అన్ని తండాలను గ్రామపంచాయతీలుగా చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో 84లక్షల గొర్రెల పంపిణీ చేయాలని నిర్ణయించగా, ఇప్పటి వరకు 10లక్షల వరకు గొర్రెలను పంపిణీ చేశామన్నారు. మూడుచింతలపల్లిలో 62మందికి గొర్రెలు ఇవ్వాల్సి ఉండగా 31మందికి వస్తున్నట్లు, మిగతా వారికి కూడ ఇవ్వనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు అన్ని అధికారులతో సమన్వయంతో ఉండి కలెక్టర్ పర్యవేక్షిస్తారని, లక్ష్మాపూర్, మూడిచింతలపల్లి, కేశవరం గ్రామాలకు కలెక్టర్ వద్ద మరో 5కోట్ల రూపాయల బడ్జెట్ ప్రత్యేకంగా ఇవ్వనున్నట్లు అవసరాన్ని బట్టి వినియోగించాలన్నారు.



మంగళవారం మూడుచింతలపల్లిలో జరిగిన సిఎం కెసిఆర్ సభకు హాజరైన జనసందోహం

వృద్ధిరేటులో తెలంగాణ దేశంలోనే ముందంజ

దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వృద్ధిరేటులో ఆదాయంలో 21.7శాతం ముందుందని కెసిఆర్ పేర్కొన్నారు. బంగారు తెలంగాణ కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సమైక్య పాలనలో అన్ని రంగాలలో ఇబ్బందులు పడ్డామని, కరువుతో పాలమూరు నుంచి వేలాది మంది వలస కూలీలు వివిధ జిల్లాలకు పనుల కోసం వచ్చేవారని గుర్తు చేశారు. కరువును నివారించటానికి గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవటానికి ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నామని, రాష్ట్రంలో 40లక్షల ఎకరాలకు సాగు నీరు అందించటానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కెసిఆర్ స్పష్టం చేశారు. రైతుకు విద్యుత్, నీరు, పెట్టుబడి కీలకమని వాటిని పరిష్కరించటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

రెవెన్యూ వ్యవస్థలో మార్పులు తీసుకురావటానికి విదేశీ టెక్నాలజీతో భూముల సర్వేలు, భూముల రికార్డులు, ఖాతాలు సరిచేయటానికి చర్యలు తీసుకుంటున్నామని, రైతుల భూముల ఖాతాలు పూర్తి జరిగిన తరువాతనే రైతుల పంటలకు పెట్టుబడిగా ప్రభుత్వం అందజేస్తుందని కెసిఆర్ అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 17వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేశామని అన్నారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం అమలుకు మొక్కలు నాటటానికి సర్పంచులు అంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అటవీ సంపద కనుమరుగు అవుతుందని వర్షాలు లేక ఇబ్బందులు కల్గుతున్నందున హరితహారం చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో మూడుచింతలపల్లి, లింగాపూర్‌తండ గ్రామాల వారు ప్రతి ఇంటి వద్ద కుటుంబసభ్యులు ఆరు మొక్కలు నాటాలని పెంచితే ఆరునెలల తరువాత అధికారులతో విచారణ చేయించి ప్రతిఇంటికి రెండు పాడిగేదెలు పంపిణీ చేయటం జరుగుతుందని, గ్రామంలో ఇళ్ల కన్నా చెట్లు కనిపించాలని సిఎం కెసిఆర్ వారికి సూచించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డను నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి లక్ష్మారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, ఎంపి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, వివేక్‌గౌడ్, కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్‌రాజు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ ఎంవి రెడ్డి, జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, గ్రామ సర్పంచు వంగ పద్మలక్ష్మారెడ్డి, ఎంపిటిసి సక్రి, ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, జడ్పీటిసి పి.బాలేశ్, రాష్ట్ర ఉన్నతాధికారులు స్మితాసబర్వాల్, నీతుప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, మండల జిల్లా అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్ రాజ్యసభ స్థానాలకు అర్ధరాత్రి తరువాత జరిగిన కౌంటింగ్

బరిలో అమిత్ షా, స్మృతి, అహ్మద్ పటేల్

రోజంతా కొనసాగిన ఉత్కంఠ

అహ్మదాబాద్, ఆగస్టు 8: గుజరాత్‌లో ఎన్నికలు జరిగిన మూడు రాజ్యసభ స్థానాలకు మంగళవారం అర్ధరాత్రి తరువాత కౌంటింగ్ జరిగింది. రోజంతా కొనసాగిన ఉత్కంఠ అనంతరం కౌంటింగ్‌కు ఈసీ అనుమతి ఇచ్చింది. బరిలో అమిత్‌షా, స్మృతి ఇరానీ, కాంగ్రెస్ నుంచి అహ్మద్ పటేల్ ఉన్నారు. అంతకు ముందు అత్యంత ఉత్కంఠభరితంగా గుజరాత్‌లోని మూడు రాజ్యసభ స్థానాల పోలింగ్, లెక్కింపు ప్రక్రియ జరిగాయి. మంగళవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర అసెంబ్లీలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగా అసెంబ్లీలోని 182 మంది సభ్యులలో 176 మంది శాసనసభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మూడు స్థానాలకు జరిగిన ఈ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ నుంచి పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీలు రంగంలో ఉండగా మూడో స్థానం కోసం 51 మంది సభ్యులున్న కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల మద్దతుతో సోనియాగాంధీ ఆంతరంగిక సలహాదారు అహ్మద్ పటేల్‌ను నిలిపింది.

దీపక్ మిశ్రా

≫ ర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులైన ఆయన1997 మార్చిలో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీపై వచ్చారు. ఆపై అదే ఏడాది డిశంబర్‌లో శాశ్వత న్యాయమూర్తిగా ఖరారైన ఆయన 2009లో పాట్నా హైకోర్టుకు ప్రధాన న్యాయ మూర్తిగా వ్యవహరించారు. 2010లో ఢిల్లీ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించి, 2011 నవంబర్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నది పొందారు. ప్రస్తుత సిజెఐ జస్టిస్ ఖేహార్ ఈ నెల 27వ తేదీన పదవీ విరమణ చేస్తుండటంతో సుప్రీం కోర్టులో అత్యంత సీని యర్ న్యాయమూర్తి అయిన దీపక్ మిశ్రాని ఎంపిక చేయటం విశేషం.

వారం - వర్జ్యం

9-8-2017 బుధవారం
హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణమాసం కృష్ణపక్షం
విదియ రా. 11.51
శతభిషం తె. 5.46
రా. మ. 12.00-1.30
దు. ఉ. 11.42-12.33
వ. ఉ. 11.01-12.47

మంత్రి కెటిఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం

గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్‌లో ప్రసంగించేందుకు పిలుపు

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావుకు మరో ప్రత్యేక ఆహ్వానం అందింది. యుఎస్ ఇండియా బిజెనెస్ కౌన్సిల్ సారథ్యంలోని గ్లోబల్ ఎంటర్‌ప్యూనర్‌షిప్ సమ్మిట్ ప్రసంగించాలని మంత్రి కెటిఆర్‌ను కోరారు. సెప్టెంబర్ 12వ తేదిన అమెరికాలోని వాషింగ్టన్ డిసిలో ఈ సదస్సు జరగనుంది. ఈ సమ్మిట్‌లో ప్రసంగించాలని కోరుతూ యుఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ లీగల్ పాలసీ కౌన్సిల్ ఉపాధ్యక్షులు ఏమిహరియాని మంత్రి కెటిఆర్‌కు ఆహ్వానం పంపించారు. అమెరికాతో సహా భారతదేశానికి చెందిన అత్యున్నత స్థానంలోని వ్యక్తులు పాల్గొని ప్రసంగించడంతో పాటు బృందాలుగా చర్చల్లో పాల్గొని, అమెరికా-భారత్‌దేశాల మధ్య వాణిజ్య సంబంధాల మెరుగు అంశాలపై చర్చించను న్నారు. రెండు దేశాల వ్యాపారాలను ప్రభావం చేసే విధంగా అత్యున్నతస్థాయి సమావేశాల్లో తెలుసుకోవాలని భావిస్తున్నాం. ఈ సమావే శంలో అమెరికా ప్రభుత్వ కార్యదర్శి రేక్స్ టిల్లర్ సన్, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ పాల్గొంటున్నారు.

వరంగల్‌లో టాస్క్‌ను ఏర్పాటు చేయండి కెటిఆర్‌ను కోరిన ఎంఎల్‌ఏలు

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంఎల్‌ఏలు వినయ్‌బాస్కర్, తాటికొండ రాజ య్యలు సచివాలయంలో ఐటి శాఖమంత్రి కె.తారకరామారావును కోరారు. వరంగల్ జిల్లా పరిధిలో సుమారు 20వరకు ఇంజనీరింగ్, ఫార్మా కళాశాలలు ఉన్నాయన్నారు. ప్రతి సంవ త్సరం 30వేల మంది విద్యార్థులు గ్రాడ్యు యేషన్‌చేసి బయటకు వస్తున్నారని, ఈ నేప థ్యంలో టాస్క్‌ను ఏర్పాటుచేయాలని కోరారు.

భూకంపం

≫ మంది రోడ్లపైకి చేరుకోవటంతో మృతుల సంఖ్య చాలా వరకు తగ్గిందని, అయితే భయంతో పరుగులు తీస్తుండటంతో అనేక మంది తీవ్రగాయాల పాలవుతున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. విపత్తు సంభవించిన ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ఇక్కడి ప్రజలను సహాయక శిబిరాలకు తరలిస్తున్నట్లు ప్రభుత్వం మీడియాకు వెలువరించిన ప్రకటనలో పేర్కొంది. కాగా దేశంలో అత్యంత పేరెన్నిక గన్న జాతీయ ఉద్యానవనాలలో ఒకటి, ప్రపంచ వారసత్వం సంపదగా గుర్తింపు పొందిన కార్స్ట్ నిర్మాణాలు సరస్సులున్న ప్రాంతం సైతం ప్రస్తుత భూకంప ప్రభావానికి లోనుకావటంతో ఈ ప్రాంతాన్ని సందర్శించడానికి వచ్చిన వారంతా ఆందోళనతో పరుగులు తీసారని, వీరిలో నలుగురు గాయపడగా, నిర్మాణాల వద్ద వందమందికి పైగా చిక్కుకున్నట్లు స్థానిక వార్తాపత్రిక పీపుల్స్ డైలి ప్రకటించింది.

రెండేళ్లు పెంపు!

≫ గురుకుల టీచర్ పోస్టుల పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: రాష్ట్రంలో వాయిదా పడిన గురుకుల ఉపాధ్యాయ పోస్టుల పరీక్షల షెడ్యూల్‌ను మంగళవారం టిఎస్ పిఎస్సీ ప్రకటించింది. దాని ప్రకారం వివిధ పరీక్షల షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి.

ఈనెల 29న గురుకుల టీజీటీ ఫిజికల్ సైన్స్, సోషల్ పరీక్షలు, 30న టీజీటీ సైన్స్ పరీక్ష.31న ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్ల పరీక్ష, సెప్టెంబర్ 1న మ్యూజిక్ టీచర్ల ఎంపిక పరీక్ష, 10న డిగ్రీ, జూనియర్ కాలేజీ లెక్చరర్లు, ఫిజికల్ డైరెక్టర్, జూనియ్ కాలేజీలు, డిగ్రీ, స్కూల్ ప్రిన్సిపాల్ పరీక్షలు, జూనియర్ కాలేజీ లైబ్రేరియన్ల పరీక్షలు.

వివాదం తెగేదెలా?

≫ చేసినా అది అమలు జరిగే అవకాశం లేని పరిస్థితి కూడా కౌన్సిల్‌లో ఉండటం గమనార్హం. దీంతో కౌన్సిల్ పలు రాష్ట్రాల సూచనను కేంద్రం కూడా అంగీకరించాల్సిన పరిస్థితి ఉంటుంది. అయితే బిజెపి పాలిత రాష్ట్రాల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటంతో ఈ రాష్ట్రాల మద్దతుతో కేంద్రం తాను కోరుకున్న విధంగా నిర్ణయాలు తీసుకునేలా పరిస్థితి ఉంది. అయిన్నప్పటికీ ప్రతి రాష్ట్రంలోనూ నీటిపారుదల ప్రాజెక్టులున్నందున ఖచ్చితమైన ప్రతిపాదనలతో అన్ని రాష్ట్రాలతో సంప్రదించి, కేంద్రంపై ఒత్తిడి పెంచడంతో ప్రయోజనం ఉంటుందనే చర్చ జరుగుతున్నది.

కొత్త ప్రాజెక్టుల పనులకు ఓకే

తెలంగాణ ప్రభుత్వం కూడా జిఎస్‌టి అమలు విషయంలో కొనసాగుతున్న(ఆన్‌గోయింగ్) నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులకు మాత్రమే వర్తింప చేయరాదని డిమాండ్ చేస్తున్నది. ఎప్పుడో టెండర్లు పిలిచి కంట్రాక్టర్లకు పనులు అప్పగించినందున తిరిగి వాటి నిర్మాణ వ్యయం పెరిగిందని కంట్రాక్టర్లు కోరితే అన్ని రాష్ట్రా ప్రభుత్వాలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందనేది తెలంగాణ ప్రభుత్వ వాదన. ఈ మేరకు ఎపి సర్కార్ కూడా కలిసి వచ్చే అవకాశం కనిపిస్తున్నది. ఇతర రాష్ట్రాలకుతోడు బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా సహకరిస్తే హైదరాబాద్‌లో జరుగనున్న తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ మీటింగ్‌లో ఈ మేరకు పన్ను రేటును సవరిస్తూ తీర్మానించే అవకాశాలుంటాయి. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల పనులకు అంగీకరిసే , కొత్త పనులకు ఇప్పటికే అమలులో ఉన్న జిఎస్‌టికి సుముఖత వ్యక్తం చేసే వీలుంది. జిఎస్‌టి కౌన్సిల్ లో అన్ని రాష్ట్రాలకు సభ్యత్వం ఉన్నందున తెలంగాణ చొరవ తీసుకొని ఆయా రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపాల్సి ఉంది.

SINGAM KUIL GREEN TUESDAY
Draw No:113 DrawDate on:08/08/17

SINGAM SERIES
1st Prize Rs.10,000/- S 963359
2nd Prize Rs.7,000/- 28633
3rd Prize Rs.3,500/-
09448 11102 29458 31474 40256
47530 48266 86593 87643 98164
4th Prize Rs.200/-
0586 1280 2164 2934 2977 3850 6742
6924 7108 7575
5th Prize Rs.100/-
0412 1305 1533 1850 2540 5542 7778
8251 8495 9571
6th Prize Rs.50/-
0020 2057 3247 4686 6404 7921 9061
0027 2083 3471 4857 6466 7944 9135
0181 2114 3507 4923 6496 7972 9333
0237 2147 3542 5003 6582 8065 9421
0285 2163 3554 5051 6614 8155 9543
0326 2242 3719 5147 6858 8216 9548
0553 2292 3892 5205 6932 8226 9685
0810 2391 3942 5243 7033 8345 9690
1030 2575 4037 5293 7296 8403 9811
1049 2618 4057 5579 7466 8500 9986
1266 2692 4160 5697 7605 8574
1546 2723 4190 5724 7621 8602
1899 3088 4551 6036 7636 8716
1902 3122 4600 6198 7661 8741
1993 3197 4663 6307 7696 8895

KUIL SERIES
1st Prize Rs.10,000/- K 742137
2nd Prize Rs.7,000/- 45642
3rd Prize Rs.3,500/-
10069 12000 18020 29739 31447
35885 47965 87554 94172 99573
4th Prize Rs.200/-
0103 1928 2141 2734 3277 4810 6665
8231 8267 8840
5th Prize Rs.100/-
0321 0885 4081 4962 5768 6339 7697
8339 8699 8863
6th Prize Rs.50/-
0023 1733 3060 4223 6633 7551 8603
0099 1791 3077 4558 6643 7647 8610
0366 1865 3216 4615 6690 7663 8651
0376 1882 3256 4700 6707 7739 8715
0592 1901 3466 5285 6817 7802 8951
0670 1982 3488 5476 6849 7840 9239
0851 2038 3540 5493 6966 7986 9292
0862 2198 3620 5551 7017 8097 9305
1003 2410 3790 5626 7082 8148 9369
1065 2553 3802 6157 7114 8328 9885
1319 2642 3848 6192 7122 8337
1402 2666 3862 6202 7334 8387
1522 2867 4009 6229 7341 8451
1620 2898 4017 6325 7471 8543
1681 2944 4025 6378 7524 8565

ROSA DEER SUPER TUESDAY
Draw No:113 DrawDate on:08/08/17

ROSA SERIES
1st Prize Rs.10,000/- R 187927
2nd Prize Rs.7,000/- 47240
3rd Prize Rs.3,500/-
07556 18881 19540 24212 46900
61298 73961 74461 93046 98328
4th Prize Rs.200/-
2765 3230 3424 4745 7247 7821 8890
9158 9167 9268
5th Prize Rs.100/-
0501 1143 1793 2016 3969 5023 5304
8769 8859 9465
6th Prize Rs.50/-
0204 1466 2851 4434 5652 7141 8972
0454 1622 2874 4566 5867 7173 8999
0461 1648 3433 4619 5935 7364 9329
0470 1671 3443 4678 5936 7503 9428
0589 1822 3658 4774 6173 7515 9553
0638 1886 3858 4793 6254 7616 9619
0652 1987 3860 5001 6555 7665 9694
0665 2072 3899 5024 6556 8041 9898
0748 2291 4113 5196 6679 8371 9993
1079 2322 4130 5237 6708 8401 9997
1192 2389 4178 5524 6895 8854
1210 2534 4267 5533 7007 8868
1239 2744 4375 5536 7039 8945
1316 2795 4414 5590 7045 8954
1341 2843 4419 5614 7076 8959

DEER SERIES
1st Prize Rs.10,000/- D 028885
2nd Prize Rs.7,000/- 70652
3rd Prize Rs.3,500/-
09630 20757 37470 51504 53900
56282 75312 80704 96716 99942
4th Prize Rs.200/-
0277 0481 0875 1651 1816 2151 5414
5784 5963 9309
5th Prize Rs.100/-
0037 1596 4049 5331 5470 6809 6917
7597 8230 9976
6th Prize Rs.50/-
0140 1496 3703 4828 5636 6867 8559
0168 1683 3789 4862 5643 6953 8592
0227 1722 3797 4887 5825 7061 8640
0236 1779 3810 4899 6126 7193 9018
0391 1992 3878 4971 6135 7318 9083
0463 2145 3894 4975 6188 7498 9107
0604 2191 3971 4981 6227 7565 9157
0836 2405 4003 4988 6258 7723 9228
0879 2588 4086 4997 6349 7783 9415
1093 2715 4211 5173 6373 8030 9659
1098 2859 4256 5230 6500 8105
1147 3464 4371 5399 6634 8193
1205 3530 4395 5441 6667 8333
1223 3621 4399 5555 6724 8461
1410 3645 4477 5571 6775 8540

THANGAM NALLANERAM CHANCE TUESDAY
Draw No:113 DrawDate on:08/08/17

THANGAM SERIES
1st Prize Rs.10,000/- T 972918
2nd Prize Rs.7,000/- 74125
3rd Prize Rs.3,500/-
12054 14976 25027 57857 64590
69783 78229 79602 85932 89385
4th Prize Rs.200/-
0654 2796 4974 5210 5319 8502 8526
8720 9103 9825
5th Prize Rs.100/-
0230 0873 1482 2217 2417 2456 5969
7427 7754 8377
6th Prize Rs.50/-
0139 1985 3612 5115 6911 7943 9240
0162 2215 3735 5253 6947 7947 9394
0207 2307 4036 5347 7181 7957 9454
0629 2360 4046 5487 7279 7998 9456
0667 2450 4109 5530 7303 8118 9461
0822 2459 4197 5572 7307 8129 9867
0837 2520 4378 5648 7438 8191 9921
1010 2601 4504 5673 7481 8212 9930
1154 2813 4562 5772 7632 8271 9981
1194 2986 4616 5899 7766 8298 9995
1556 3017 4671 6146 7811 8532
1650 3166 4702 6155 7838 8647
1693 3263 4750 6290 7880 8763
1799 3467 5000 6689 7910 8853
1903 3491 5112 6715 7925 9195

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 942734
2nd Prize Rs.7,000/- 95236
3rd Prize Rs.3,500/-
07978 12480 26784 43909 46235
51351 63611 66084 73637 92946
4th Prize Rs.200/-
1553 2927 4241 4263 4389 6252 6297
6435 7029 8437
5th Prize Rs.100/-
0178 2049 2330 2454 3045 3618 7264
7976 8039 8080
6th Prize Rs.50/-
0005 1594 2711 3815 5706 7153 8846
0110 1603 2766 3853 5718 7215 8898
0159 1669 2837 3977 5720 7790 8971
0235 1810 2954 4018 5849 7839 9013
0240 1820 2985 4122 5990 7898 9356
0354 1828 3006 4210 6141 7970 9496
0395 1837 3014 4559 6382 8062 9785
0409 1894 3024 4867 6479 8200 9835
0432 1904 3372 4886 6580 8236 9882
0473 1941 3387 5050 6695 8422 9963
0648 1999 3391 5322 6734 8524
0705 2095 3457 5406 6763 8550
1042 2231 3511 5598 6975 8753
1173 2309 3562 5646 6998 8781
1437 2474 3788 5680 7068 8825

KUMARAN VISHNU MOON TUESDAY
Draw No:113 DrawDate on:08/08/17

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 244404
2nd Prize Rs.7,000/- 14816
3rd Prize Rs.3,500/-
08289 10369 34980 36502 37901
52462 54064 62253 76955 84955
4th Prize Rs.200/-
0182 0992 3047 4463 4531 4709 5016
6079 6313 7579
5th Prize Rs.100/-
2693 3154 3269 5248 6470 8250 8677
8758 9590 9949
6th Prize Rs.50/-
0011 1310 3320 4499 6078 7311 8862
0082 1665 3325 4575 6100 7344 8878
0184 1752 3487 4618 6176 7733 8976
0239 1825 3632 4734 6300 7899 8987
0405 1840 3644 4780 6375 7905 9093
0596 2022 3691 4956 6542 7913 9265
0641 2086 3693 4979 6560 7962 9585
0679 2106 3727 5141 6566 7966 9686
0729 2295 3996 5150 6625 7969 9745
0759 2446 4090 5233 7001 8134 9860
0850 2669 4116 5255 7030 8139
0990 2873 4288 5435 7131 8243
1007 2889 4311 5445 7148 8274
1118 2959 4383 5497 7221 8287
1257 3120 4430 5675 7230 8342

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 156326
2nd Prize Rs.7,000/- 29419
3rd Prize Rs.3,500/-
23361 35937 39733 50419 66183
73152 74698 77238 84703 99178
4th Prize Rs.200/-
0246 2110 3393 4045 4758 6301 8556
8833 9559 9652
5th Prize Rs.100/-
0489 2034 2638 3089 4176 4259 4265
4345 7163 9720
6th Prize Rs.50/-
0289 1197 2442 4476 6001 7492 8829
0315 1214 2633 4556 6032 7502 9114
0342 1488 2641 4567 6086 7517 9249
0358 1612 2860 4695 6147 7566 9565
0373 1672 2951 4795 6299 7615 9597
0583 1714 3043 4832 6620 7791 9774
0593 1745 3141 5054 6840 7816 9775
0628 1881 3495 5197 6923 7891 9854
0779 1887 3531 5318 6941 8060 9863
0803 1900 3643 5505 6978 8299 9869
0827 1974 3946 5560 7149 8459
0962 2047 4027 5820 7229 8621
0979 2249 4032 5874 7355 8681
1012 2268 4035 5921 7421 8750
1016 2390 4051 5945 7425 8800

వారసత్వం లేకున్నా జవసత్వంతోనే ఈ స్థాయికి వచ్చా: వెంకయ్యనాయుడు

కసి, కృషి కలిపితే వెంకయ్య: స్పీకర్ మధుసూదనాచారి

వెంకయ్యనాయుడు రచనలతో రూపొందించిన 'అలుపెరుగని గళం - విరామమెరుగని పయనం' పుస్తకం ఆవిష్కరణ

సైబరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 8 ప్రభాతవార్త: భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడుపై రూపొందించిన పుస్తకాలను మంగళవారం మాదా పూర్‌లోని సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. వెంకయ్యనాయుడు పార్లమెంట్‌లో చేసిన ప్రసంగాలు, రచనలు, ఉపన్యా సాలతో కూడిన ఈ పుస్తకాలను 'అలుపెరుగని గళం - విరామమెరుగని పయనం' పేరుతో గ్రంథాలుగా పుస్తకాలను రూపొందించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి, ఆంధ్రప్రదేశ్ స్పీకర్ కోడెల శివప్రసాద్, రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ స్పీకర్ మధు సూదనాచారి మాట్లాడుతూ కసి, కృషిని కలిపితే అది వెంకయ్యనాయుడు అని అన్నారు. వెంకయ్యనాయుడు భాషతో చైతన్యం తీసుకురాగల గొప్ప వ్యక్తిఅని, ఆయనను వాగ్భూషణుడు అనిఅంటే ఎంతో బాగుంటుందన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వెంకయ్యనాయుడు సొంత ప్రతిభతో భారత ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగారన్నారు. చట్టసభల్లో వెంకయ్య వంటి వాళ్లు శాశ్వతంగా ఉండాలని ఆయన అభిలాషించారు. ఆంధ్రప్రదేశ్ స్పీకర్ కోడెల శివప్రసాద్ మాట్లాడుతూ వెంకయ్యనాయుడు ప్రసంగాలంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయన ఉపన్యాసంలో చురకలు, హాస్యం ఉంటాయ న్నారు. ప్రత్యర్థులు సైతం ప్రశంసించేలా వెంకయ్య ప్రసంగాలు ఉంటా యన్నారు. గత 30ఏళ్లుగా వెంకయ్యనాయుడును వివిధ కోణాల్లో, హోదాల్లో చూశానని, ఆయన ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడం తెలుగు ప్రజ లకు గర్వకారణమన్నారు. రామోజీరావు మాట్లాడుతూ భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కావడం వెంకయ్యనాయుడుకు దక్కిన గౌరవం కాదని, ఇది తెలుగు ప్రజలకు లభించిన అరుదైన గౌరవమని పేర్కొన్నారు.వెంకయ్య రచనల సంకలన గ్రంథాలను ఆవిష్కరించే అవకాశం తనకు రావడం అదృష్ట మని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో వెంకయ్యనాయుడు అరుదైన అగ్రస్థా నానికి చేరారని, క్రియాశీల రాజకీయాల్లో ఆయన ప్రస్థానానికి విరామం ఉండదన్నారు. ప్రవాహంలా సాగే ఆయన వాగ్ధాటిని వినే అదృష్టం ఇకపై అరుదుగానే లభిస్తుందన్నారు. ఇప్పటివరకు ఆయన నిర్వహించిన పదవుల న్నింటికి ఎంతో వన్నె తెచ్చారని పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతిగా ఆయన అందరి మన్ననలు పొందుతారని, రాజ్యసభ చైర్మన్ బాధ్యతల్ని ఎంతో హుందాగా నిర్వహిస్తారని ఆకాంక్షించారు. వెంకయ్యనాయుడు ఎంతటి ఉన్నత పదవులు పొందినా తెలుగు వారికి మాత్రం ఎప్పుడు దగ్గరగానే ఉంటారన్నారు. నిజాయితీ, నిబద్ధత, కార్యదక్షత ఉన్న వెంకయ్యనాయుడు భవిష్యత్తులో భారత రాష్ట్రపతిగా సైతం సేవలందిస్తారని ఆశిస్తున్నానన్నారు.



మంగళవారం హైదరాబాద్‌లో పుస్తకావిష్కరణ అనంతరం ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుకు పుస్తకాన్ని బహూకరిస్తున్న వెంకయ్యనాయుడు. చిత్రంలో తెలుగురాష్ట్రాల స్పీకర్లు మధుసూదనాచారి, కోడెల

వారసత్వం లేకున్నా జవసత్వంతోనే ఈ స్థాయికి వచ్చా: వెంకయ్యనాయుడు

పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తనకు రాజకీయాల్లో వారసత్వం లేకపోయినా జవసత్వంతోనే ఈ స్థాయికి వచ్చాన న్నారు. రాజకీయాల్లోకి వచ్చినప్పుడు ఇంట్లోనుంచి రూపాయి తీసుకు రాలే దని, రాజకీయాల్లోఉన్నప్పుడు ఇంట్లోకిరూపాయి తీసుకువెళ్లలేదని చెప్పారు. తానుకోరని, అర్హతకు మించినపదవులన్నీ వచ్చాయని, రాజకీ యాల్లో వారసత్వం మంచిది కాదన్నారు. కన్నతల్లి, జన్మభూమి, మాతృ భాషను మరిచిన వారు మనుషులే కాదని, ఎన్‌టిఆర్ ఆహ్వానించినా తాను పార్టీ మారలేదన్నారు. చట్ట సభలు చర్చలకు వేదికగా ఉండాలని, ప్రస్తుత రాజకీ యాల్లో కాళ్ల మొక్కడం జబ్బుగా మారిందన్నారు. వాజ్‌పేయి హయాంలో మంత్రి పదవిని వీడి పార్టీ పదవిని చేపట్టానని, 2019లో మెడీనీ మరోసారి ప్రధానమంత్రినిచేసి రాజకీయాల నుంచి తప్పుకోవాలని అనుకున్నానన్నారు. దేశంలో పరిపాలనా మార్గాన్ని ఏకం చేసిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ తనకు ఆదర్శమని, ఉపరాష్ట్రపతిగా ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలకు ఇళ్లస్థలాలు ఇవ్వవద్దని తానే చెప్పా నని, పుచ్చలపల్లి సుందరయ్యతోపాటు తాను ఇళ్ల స్థలాలు తీసుకోలేద న్నారు. నేడు ప్రపంచం ఆర్థికంగా మంద గమనంలో ఉన్నా భారత్ మాత్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ప్రముఖ విశ్లేషకులు ఎస్.గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ f: fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-8-2017 బుధవారం సంపుటి :23 సంచిక : 189 పేజీలు :12 వెల : 5.00



'సుప్రీం' కొత్త సిజెగా జస్టిస్

దీపక్ మిశ్రా

27న జస్టిస్ ఖేహార్ పదవీ విరమణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా దీపక్ మిశ్రా పేరు ఖరారైంది. ఈమేరకు కేంద్ర న్యాయశాఖ మంగళవారం అధికారిక ఉత్తర్వులు రీ చేసింది. భారత 45వ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సిజేఐ)గా ఆయన 27నే ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 1953 అక్టోబర్ 3న జన్మించిన జస్టిస్ దీపక్ మిశ్రా 1977లో న్యాయవాద వృత్తిలోనికి అడుగుపెట్టి ఒడిశా రాష్ట్ర హైకోర్టులో రెవెన్యూ, సేవలు మరియు వాణిజ్య పన్నులు, క్రిమినల్, సివిల్ కేసులతో పాటు రాజ్యాంగ సంబంధిత వ్యవహారాలలో అనేక సేవలందించారు. 1997 జనవరిలో ఒడిశా హైకో ≫2

అంతర్రాష్ట్ర బదలీలపై మార్గదర్శకాలు జారీ

స్థానిక, జిల్లా, జోనల్, మల్టీజోనల్ కేడర్లకు అనుమతి

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త : తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల అంతర్రాష్ట్ర బదిలీలకు సంబంధించి సంయుక్త మార్గదర్శకాలు జారీ అయ్యాయి. ఈమేరకు తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు ఎస్పీ సింగ్, దినేశ్ కుమార్ సంయుక్తంగా మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం...స్థానిక, జిల్లా, జోనల్, మల్టీజోనల్ క్యాడర్ వారీగా బదిలీలకు అనుమతిఇచ్చారు. స్థానికత ఆధారంగా స్పౌజ్‌కేసుల్లో బదిలీలకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు రాష్ట్రాలలో ఉద్యోగుల బదిలీలకు సంబంధించి నియమించిన ప్రత్యేక కమిటీ ఇచ్చిన సిఫారసుల ఆధారంగా పరస్పర బదిలీలకు అవకాశం కల్పించారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ-ఏపీ ఉద్యోగులను విభజించే విషయంలో వివాదం తలెత్తింది. దీంతో ఏరాష్ట్రానికి చెందిన ఉద్యోగి ఎక్కడ స్థానికత కలిగి ఉంటాడు? విభజనలో భాగంగా మరో రాష్ట్రానికి వెళ్లినఉద్యోగి తన సొంత రాష్ట్రానికి రావాలంటే ఏ నిబంధనలు ఉండాలి ? వంట వివాదాలను పరిష్క రించుకోవడానికి ఇరు రాష్ట్రాలకుచెందిన ప్రధాన కార్యదర్శులు పలుమార్లు సమావేశమయ్యారు.



6 వారాల్లో సమాచార కమిషనర్లు

హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త : సమాచార హక్కు ప్రధాన కమిషనర్, సహ కమిషనర్లను ఆరువారాల్లోగా నియమించాలని తెలంగాణ-ఎపిప్రభుత్వాలను హైకోర్టు ఆదేశించింది. రెండు రాష్ట్రాలలో చీఫ్ కమిషనర్లు, కమిషనర్లు లేకపోవడంతో సమాచార హక్కుచట్టంఅమలు సరిగా లేదంటూ ఫోరంఫర్ గుడ్ గవర్నెన్స్ సంస్థ పిటిషన్ దాఖలుచేసింది. రెండు రాష్ట్రాలలో సమాచార హక్కుచట్టం నిర్వీర్యం అవుతోందనీ, ప్రభుత్వ కార్యాలయాలలో పాలనాపరంగా ప్రజలకు జరుగుతున్నఅసౌకర్యంపై ప్రశ్నించేందుకువీలులేకుండా పోయిందని, ప్రధాన కమిషనర్, సహకమిషనర్ల పదవీకాలం పూర్త యినప్పటికీకొత్తగా నియామక ప్రక్రియను ప్రభుత్వాలు చేపట్టడంలో జాప్యం చేస్తున్నాయని పిటిషనర్ వాదించారు.

రేపు హస్తినకు కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు8: టిఆర్ఎస్ అధినేత,సిఎం కెసిఆర్ గురువారం ఢిల్లీకి వెడుతున్నారు. 11న ఢిల్లీలోజరిగే కొత్త ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. సిఎం కెసిఆర్ రెండు రోజుల పాటు అక్కడే ఉండి ప్రధాని నరేంద్రమోడీని, ఇతర కేంద్ర పెద్దలను కలిసే అవకాశంఉంది. జిఎస్టీ మినహాయింపులపై కేంద్ర నేతలతో ముఖ్యమంత్రి చర్చలు జరిపే అవకాశం ఉంది.

ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు వయోపరిమితి

రెండేళ్లు పెంపు

గురుకుల టీచర్ పోస్టుల పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన టిఎస్‌పిఎస్సీ

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులకు శుభవార్త. అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు అదనంగా మరో రెండేళ్ల వయో పరిమితిని పొడిగిస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహా ప్రభుత్వ నియామక సంస్థలు నేరుగా చేపట్టే నియామకాలకు గరిష్ట వయో పరిమితిని 34 నుంచి 44 ఏళ్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో పొడిగించింది. అయితే పోలీస్, అగ్నిమాపక, జైళ్లు, అటవీ శాఖల్లోకి కొన్ని పోస్టులకు ఈ నిబంధన వర్తించదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ నియామకాలకు ఉన్న 34 ఏళ్ల వయో పరిమతిని పదేళ్లకు పెంచుతూ 27.7.2015న ఉత్తర్వులు జారీ చేసింది. ఈసడలింపు గత జులై 26వ తేదీలో ముగిసింది. దీనితో 2019 జులై వరకు 44 సంవత్సరాల గరిష్ట వయో పరిమితి పొడిగింపు ఉత్తర్వులు అమలు కానున్నాయి. ఈ నేపథ్యంలో..గత రెండు సంవత్సరాలుగా కోర్టు కేసుల వల్ల పెద్దగా ఉద్యోగాల భర్తీ కాలేదని..అందువల్ల మరో రెండేళ్లు పొడించాలనీ పలు విద్యార్థి, యువజన సంఘాలు.. పార్టీలు ఇటీవల కాలంగా ప్రభుత్వాన్ని కోరుతోన్నాయి. ఈవిషయాన్ని పరిశీలించిన ప్రభుత్వం ఇప్పటి నుంచి అదనంగా రెండేళ్ల వయో పరిమతిని పెంచుతూ ఉత్వర్వులు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అందుకు అనుగుణంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్ ఈమేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి శాసన సభా సమావేశాల్లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆయా ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగ ఖాళీలను సేకరించారు. ఈదశలో విద్యుత్ సంస్థలు, ఆర్టీసీ తదితర సంస్థల్లోని కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీరించారు. ఇవికాకుండా నేరగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుంచి వరుసగా నోటిఫికేషన్ల వేశారు. సుమారు 30 వేలకు పైగానే కొత్త ఉద్యోగ నియామకాలకు సంబంధించి పరీక్షలు నిర్వమించినా..ఇంతవరకు పది వేల లోపుగానే వాటిని భర్తీచేశారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాదు.. కాదు..25 వేలకు పైగా కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేశామని, మరో 25 వేల వరకు ఉద్యోగాలు భర్తీ చేశామని..మొత్తంగా 50 వేలకు పైగానే ఉద్యోగాలు భర్తీచేసినట్లు అధికారులు చెబుతున్నారు.

ఈవిధంగా ప్రతిపక్షాలు..ప్రభుత్వ వాదనలు భిన్నంగా ఉన్న నేపథ్యంలో నోటిఫికేషన్లు జారీ చేసిన ఉద్యోగాల భర్తీకి కోర్టు కేసుల వల్ల తీవ్ర అటంకాలు ఎదుఐ నెలలకొద్ది ఆలస్యమవుతోంది. ఈదశలో కనీసం మరో రెండేళ్లు వయో పరిమితి సడలింపు చేయాలనే రాష్ట్రంలోని లక్షలాది మంది ఉన్నత విద్యావంతులైన నిరుద్యోగులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవటంతో అనివార్యంగా అదనంగా రెండేళ్లు వయోపరిమితిని పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల వారందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ≫2



2లో

వారసత్వం లేకున్నా జవసత్వంతోనే ఈ స్థాయికి వచ్చా: వెంకయ్యనాయుడు

కసి, కృషి కలిపితే వెంకయ్య: స్పీకర్ మధుసూదనాచారి



మంగళవారం మూడుచింతలపల్లిలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

గ్రామాలకు కొత్త వెలుగులు

శామీర్‌పేట మండలాన్ని ఆదర్శం చేస్తా, మేడ్చల్ నియోజకవర్గంలోని 374 చెరువులు,కుంటలకు గోదావరి నీరు అందిస్తా

మూడుచింతలపల్లిలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం మంజూరు

తండాలను వచ్చే ఎన్నికల నాటికి గ్రామపంచాయతీలుగా చేస్తా

మూడుచింతలపల్లిలో జరిగిన గ్రామసభలో సిఎం కెసిఆర్

శామీర్‌పేట, ఆగస్టు 8, ప్రభాతవార్త: శామీర్‌పేట మండలాన్ని ఆదర్శంగా ఉండేలా చేస్తానని, మండల పరిధిలోని ప్రతి గ్రామంతో పాటు అనుబంధ గ్రామాలు కూడ బాగుపడాలని, గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయటానికి నిధులు 120కోట్ల రూపాయల వరకు అయినా మండలానికి మంజూరు ఇస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. మూడుచింతలపల్లి గ్రామం మూడుపువ్వులు, ఆరుకాయలుగా మారాలని, అనుబంధ గ్రామంగాఉన్న లింగాపూర్‌తండను వచ్చె ఎన్నికల నాటికి ప్రత్యేక గ్రామపంచాయతీగ మారుస్తామని, రాష్ట్రంలోని అన్ని తండాలను కూడ గ్రామపంచాయతీలుగా చేయటానికి చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని గ్రామాల వారు మా గ్రామానికి రావాలని సిఎంగా తనను కోరుకుంటున్నందున, ఇదే రూట్‌లోఉన్న అలియాబాద్, లాల్‌గడిమలక్‌పేట్, ≫2

జిఎస్‌టి వివాదం తెగేదెలా?

12వ హైదరాబాద్‌లో జిఎస్‌టి కౌన్సిల్ మీటింగ్

ఇతర రాష్ట్రాలు కలిసి వచ్చే అవకాశం

న్యాయ పోరాటం కంటే ఒత్తిడి ద్వారానే పరిష్కారం

పాత ప్రాజెక్టులకు జిఎస్‌టి వద్దు, కొత్త వాటికి ఓకే అంటున్న తెలంగాణ

కోనేటి రంగయ్య / హైదరాబాద్

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) అమలును ప్రారంభంలో ఆహ్వానించిన తెలుగు రాష్ట్రాలు... తాజాగా దాని లోటుపాట్లు అవగతం అవుతుండటతో మార్పు చేర్పులపై కేంద్రంతో సంప్రదింపులకు సమాయత్తమవుతున్నాయి. ముఖ్యంగా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులకు జిఎస్‌టి పెనుభారంగా మారడంతో పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. దీంతో తెలంగాణ ప్రభుత్వంముందుగా కొంత దూకుడుగా వ్యవహారించి, కేంద్రంపై పోరాటానికి సంసిద్ధమైనా తర్వాత తన ప్రయత్నం మార్చుకొని న్యాయ సలహా తర్వాత జిఎస్‌టి సమస్య పరిష్కారానికి సంప్రదింపులేమేలనే అభిప్రాయానికి వచ్చినట్లు భావిస్తున్నారు. కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ప్రత్యేక పంథాపై పాలనా యంత్రాంగం కార్యాచరణ రూపొందించేందుకు చర్యలు తీసుకుంటు న్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు వచ్చే నెల 12 వ తేదీన హైదరాబాద్ వేధిక జరుగనున్న తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశానికి అన్ని రాష్ట్రాల మంత్రులకుతోడు కేంద్ర మంత్రి కూడా హాజరు కానున్నందున ఈ మీటింగ్‌లో అర్ధవంతమైన చర్చ ద్వారా ఇతర రాష్ట్రాల తోడ్పాటు కూడా లభిస్తుందని దీంతో కేంద్రంపై ఒత్తిడి పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. కోర్టులను ఆశ్రయించడం కంటే కౌన్సిల్ నిర్ణయాలతోనే జిఎస్‌టిలో మార్పు-చేర్పులకు అవకాశం ఉన్నందున ఇదే వేధికను వినియోగించుకోవడం సమంజసం అని భావిస్తున్నారు. పెరిగిన పన్నుల వల్ల ప్రధానంగా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంపై భారం అధికమనేది తెలంగాణవాదన. ఇదేవిషయంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడా జిఎస్‌టిని తగ్గించాల్సిందేనని కేంద్రాన్ని కోరుతున్నది. మరో 32 రోజుల తర్వాత హైదరాబాద్ నగరంలో కౌన్సిల్ సమావేశం జరుగుతున్నందున ఇతర రాష్ట్రాలతోనూ సంప్రదింపులు జరిపి కీలకమైన నీటిపారుదల రంగంపై భారం పెరుగకుండా జిఎస్‌టిలో పన్ను శాతం తగ్గించేందుకు మార్పులకు తీర్మానం జరిగేలా ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నించాలనే సూచనలు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వస్తున్నట్లు సమాచారం.



కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జిఎస్‌టిని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ స్థాయిలో కూడా దీని ప్రాధాన్యతను వెల్లడించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగానే ప్రధాని నరేంద్రమోడి తన అమెరికా పర్యటనలోనూ దేశంలో అమలు చేస్తున్న జిఎస్‌టి గురించి బడా పారిశ్రామిక వేత్తలకు వివరించిన విషయం తెలిసిందే. అయతే తెలంగాణ ప్రభుత్వం జిఎస్‌టి అమలుపై అభ్యంతరాలు వ్యక్తం చేయకపోయినప్పటికీ కొన్ని అంశాలను ప్రస్తావిస్తూ వాటిపై పన్ను శాతాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ వస్తున్నది. ఇతర అంశాలు ఎలా ఉన్నప్పటికీ నీటిపారుదల ప్రాజెక్టుల విషయాన్ని అధికంగా ప్రస్తావిస్తూ ఈ మేరకు గతంలో ఉన్న పన్ను రేటుకు మూడు రెట్లు పెంచడంలోని ఔచిత్యాన్ని ప్రశ్నించింది. దీంతో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరుగుతుందని, ఇది సహజంగానే రాష్ట్ర ఖజానాపై పెనుభారం మోపుతుందనేది తెలంగాణ వాదనగా ఉంది. రెండు లక్ష కోట్లకు అంచనా వ్యయంతో తెలంగాణలో అనేక ప్రాజెక్టులు అమలవుతున్నాయి. ఇతర అంశాలను కూడా ప్రస్తాంచిన తెలంగాణ జిఎస్‌టి వల్ల 19 వేల కోట్లకుపైగా భారంభరించాల్సి వస్తున్నదని సవివరంగా వెల్లడించింది. ఈమేరకు ప్రధానికి ప్రత్యేకంగా లేఖ రాసి సమస్యలను వివరించడంతోపాటు పన్ను రేటు తగ్గించాల్సిన ఆవశ్యకతను కూడా వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధాని కి రాయాల్సిన లేఖవిషయంలో రెవెన్యూ అధికారులు ఇప్పటికే రూపొందించిన లేఖ చిత్తు ప్రతిని చదివిన ముఖ్యమంత్రి లేఖలో కొన్ని మార్పులను సూచించినట్లు తెలిసింది. సమగ్ర సమాచారంతో ప్రధాని లేఖ పంపడంతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ జిఎస్‌టి వల్ల ఉన్న ఇబ్బందుల దృష్ట్యా ఆయా రాష్ట్రాలు కలిసి వస్తాయనేది తెలంగాణ ఆలోచనగా ఉంది.

నిబంధనల ప్రకారం జిఎస్‌టి తీసుకున్న ఏ నిర్ణయం అయినా.. కేవలం కేంద్ర ప్రభుత్వం మాత్రమే ప్రతిపాదిస్తే అది అమలు చేయడానికి అవకాశం లేదు. రాష్ట్రాలకు, కేంద్రానికి నిర్దిష్ట నిష్పత్తిలో అధికారాలున్నాయి. అటురాష్ట్రాలన్నీ ఒకే ప్రతిపాదన ≫2



చైనాలోని సిచువాన్ ప్రాంతంలో భూకంపధాటికి కూలిన భవనాలు

చైనాలో భారీ భూకంపం

100 మందికి పైగా మృత్యువాత

కుప్పకూలిన వందలాది భవనాలు

బీజింగ్, ఆగస్టు 8 : చైనాలోని సిచువాన్ ప్రావిన్స్ ప్రాంతంలో జరిగిన భూకంపంలో 100 మందిపైగా మరణించి ఉంటారని ప్రభుత్వం ప్రకటించింది. మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో ఈ ప్రాంతంలోని భూమిలోపల 20కిలోమీటర్ల లోతు కేంద్రంగా భూకంపం సంభవించినట్లు చైనా భూకంప కేంద్రం మీడియాకు వివరించింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.0గా నమోదైనట్లు వెల్లడించింది. ఈ భూకంపం తీవ్రత 25 కిలోమీటర్ల మేర విస్తరించి ఉందని ప్రకటించింది. కాగా భూకంప ధాటికి ఈ ప్రాంతంలోని ఇళ్లలో చాలా వరకు కుప్పకూలిపోయాయి. ఇళ్లలో సామాన్లు కదులుతుండటాన్ని గుర్తించిన అనేక ≫2



మంగళవారం వేములవాడలో మీడియాతో మాట్లాడుతున్న ఐటి మంత్రి కెటిఆర్

నేరెళ్ల ఘటన బాధాకరం

ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయి: ఐటి, మున్సిపల్ శాఖల మంత్రి కెటిఆర్

వేములవాడ (రాజన్న సిరిసిల్ల జిల్లా), ఆగస్టు 8, ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేరెళ్ల బాధితులు పెంట బాణయ్య, కోల హరీశ్, చిట్యాల బాలరాజు, బత్తు మహేశ్, పసుల ఈశ్వర్‌కుమార్, గంధం గోపాల్‌లను రాష్ట ఐటి, మున్సిపాల్ శాఖ మంత్రి కెటిఆర్, ఎమ్మెల్యేలు చెన్నమనేని రమేశ్ బాబు, పుట్ట మధు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్‌లతో కలిసి పరామర్శించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షాలు నేరెళ్ల ఘటనను రాజకీయం చేస్తుయన్నారు. ఇసుక మాఫియా జరుగుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.. కాని ఇసుక మాఫియా జరిగితే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత మూడేళ్లలో ఇసుక క్వారీలపై వెయ్యి కోట్లకు పైగా ఆదాయాన్ని ఎలా సమకూర్చుకుంటుందని ప్రశ్నించారు. ఇసుక మాఫియా జరిగితే ప్రభుత్వానికి ఆదాయం రాదని ప్రతిపక్షాలు ఎరుగవా..? అని ప్రశ్నించారు.

ఏది ఏమైనా నేరెళ్ల ఘటన బాధకరమన్నారు. బాధితులను స్వయంగా పరామర్శించినపుడు తమను పోలీసులు చిత్రహింసలకు గురి చేశారని.. ప్రజలను కొట్టేఅధికారం పోలీసులకు ఎక్కడిదని.. ప్రశ్నించారన్నారు. చిత్రహింసలకు గురి చేసినఘటనపై డిఐజి స్థాయిలో విచారణ జరుగుతోందని తుది నివేదిక తరువాత ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతిపక్షాలు అనవసరపు రద్దాంతం చేయకుండా సద్విమర్శలు చేయాలని సూచించారు. బాధితులకు ప్రభుత్వ పరంగా మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని ప్రజల నుండి తనను ఎడం చేయడానికే ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో నగరపంచాయతీ చైర్ పర్సన్ నామాల ఉమ, టిఆర్ఎస్ నాయకులు ఎర్రం మహేశ్,నామాల లక్ష్మీరాజం, సెస్‌డైరెక్టర్ రామతీర్థపు రాజు, చక్రపాణితో పాటు తదితరులున్నారు.

ఒకరు ఒకసారి నిన్నుమోసం చేస్తే అదివాడి తప్పు. రెండోసారి మోసపోతే అది నీ తప్పు.

-స్వామి వివేకానంద

భూ దస్త్రాల ప్రక్షాళన

ఎంతో కాలంగా అనేక వివాదాలకు మూలకారణమైన భూముల సరిహద్దులు, యాజమాన్యపు హక్కులు తదితర సమస్యలకు కొంతవరకైన శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు సమగ్ర సర్వే జరపాలని తెలంగాణ ప్రభుత్వం నడుంకట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. సోమవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో భూ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాలని నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా పదివేల ఎనిమిది వందల యాభై రెవెన్యూ గ్రామాల్లో ఈ సర్వే నిర్వహించాలని తలపెట్టారు. వాస్తవంగా చూస్తే 1936లో నిజాం కాలంలో భూ బందోబస్తు తప్ప మళ్లీ ఇప్పటి వరకు సమగ్ర సర్వే జరగలేదనే చెప్పొచ్చు. ఇందువల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది వివాదాలు తలెత్తాయి. దశాబ్దాల తరబడి కొన్నివేల కేసులు వివిధ న్యాయస్థానాల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల రాష్ట్రంలోని భూ దస్త్రాలన్నింటిని ప్రక్షాళన చేయాలని, ఏ భూమి ఎవరి పేరిట ఉందో నిగ్గుతేల్చి బహిరంగపర్చాలని ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక సర్వే నిర్వహించి సర్వే సెటిల్‌మెంట్ చేయాలని భూముల క్రయవిక్రయాలు పూర్తి పారదర్శకంగా సాగాలని, వాటితోపాటు పట్టేదార్, పాస్‌పుస్తకాలు, పహని పత్రాలు లాంటివిమరింత సరళంగాఉండాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా వచ్చే ఏడాది ఖరీఫ్ నుంచి చిన్నా పెద్ద అనేతేడా లేకుండా రైతులందరికీ పెట్టుబడి కింద సంవత్సరానికి ఎనిమిదివేల రూపాయలు నగదు అందించే పథకానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుండడంతో లెక్కల స్పష్టత అవసరమైంది. వ్యవసాయశాఖ రూపొందించిన రైతుల వివరాలకు రెవెన్యూ లెక్కలకు పొంతన లేకుండాపోవడంతో ఈ సమగ్ర సర్వేకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు.

సూదిపోయిందని సోదికిపోతే సంగతంతా బయటికి వచ్చినట్లు ఇప్పుడు ఈసర్వేతో అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయని అంటున్నారు. ఏ భూములు ఎవరు ఆక్రమించుకున్నారు? బినామీ పేర్లతో ప్రభుత్వాన్ని ఎలామోసం చేస్తున్నారు? సబ్సిడీలు ఎలా దిగమింగుతున్నారు? ఒకటేమిటి రైతుల పేరుతో ఎవరెన్ని ప్రభుత్వనిధులు భోంచేస్తున్నారనే విషయం కూడా వెలుగుచూసే అవకాశాలున్నాయి. వాస్తవంగా చూస్తే స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ల తర్వాత కూడా ఏ కేటగిరిలో ఎంత భూమి ఉన్నది? అనేది కూడా ప్రభుత్వం వద్దే లేకుండాపోయింది. రాజకీయ అవసరాల కోసం భూమిని చూపి పేదల జీవితాలతో ఆటలాడుకుంటున్న విమర్శలు ఏనాటి నుంచోఉన్నాయి. 1971లో కేంద్ర ప్రభుత్వం భూగరిష్టపరిమితి చట్టం తీసుకురావడంతో కొంత కదలిక వచ్చింది. ఆ తర్వాత 1973 జనవరి ఒకటిన రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసింది. కానీ 1975 జనవరి నుంచి ఈ చట్టం అమలులోకి వచ్చింది. చట్టం చేసిన తర్వాత అమలు చేసేందుకు రెండు సంవత్సరాల వ్యవధి ఉండటంతో చాలామంది పెద్దలకు సర్దుబాటు చేసుకునే అవకాశందొరికింది. దీనికితోడు రబ్బరుతోటలని, పరిశ్రమలని మినహాయింపులు ఇస్తూ పదిరకాలకుపైగా పెంచారు. మొత్తంమీద ఆనాడు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఎనిమిది లక్షల ఎకరాల భూమిని సేకరించి అందులో ఆరులక్షల నలభైవేల ఎకరాలనుస్వాధీనం చేసుకొని ఐదు లక్షల తొంభైవేల ఎకరాలు పేదలకు పంచినట్లు రికార్డుల్లో నమోదు చేసుకున్నారు. ఇందులో అధిక శాతం కొండలు,గుట్టలు సాగు యోగ్యంకానివే ఎక్కువగా ఉన్నాయి. మరోకపక్క వేలాది ఎకరాల దేవాలయ భూములు ఆక్రమణలకు గురయ్యాయి. ఇక్కడా అక్కడాకాదు. రెండు తెలుగురాష్ట్రాల్లో యధేచ్ఛగా ఈ దోపిడీ జరిగిపోయింది. అటవీ,గిరిజన భూముల రక్షణకు పటిష్ట చట్టాలున్నా అవేవీ వాటిని కాపాడలేకపోతున్నాయి. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూములు నయానో, భయానో కొందరు పెద్దలు ఆక్రమించుకుంటున్నారన్న ఆరోపణలతో అలా వీలుకాకుండా పటిష్టమైన 9ఆఫ్ 77చట్టాన్ని తీసుకువచ్చారు. అయినా ఆక్రమణలను నిరోధించలేకపోయారు. అసైన్‌మెంట్, బదిలీ నిషేధ చట్టంలో భూముల రిజిస్ట్రేషన్ చేయకూడదని స్పష్టంగా పేర్కొన్నారు. ఎవరు అమ్మినా, కొన్నా వాటిని తిరిగి తీసుకొని లబ్ధిదారునికి అప్పగించే విధంగా ఉన్న నాటి చట్టానికి ప్రజోపయోగ అవసరాలకు వినియోగించుకోవచ్చని సవరణ కూడా చేశారు. ఇంత పకడ్బందీగా చట్టాలున్నా లక్షలాది ఎకరా లకు లావాదేవీలు జరిగిపోయాయి.


చట్టాలు చేస్తున్నారే తప్ప వాటిని ఏమేరకు అమలు చేస్తున్నారనే విషయాన్ని పట్టించుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందనేది కాదనలేని వాస్తవం. అన్నిటికంటే ముఖ్యంగా రిజిస్ట్రేషన్ చట్టంలో ఇప్పటికే ఎన్నో సవరణలు చేశారు. అవేవీ నిరోధించలేక పోతున్నాయనే విషయం మొన్నటి మియాపూర్ భూముల కుంభకోణంబయటపెట్టింది. రిజిస్ట్రేషన్ అనేది ప్రభుత్వ పరంగా జరుగుతున్న అధికార కార్యక్రమం. వారికి డబ్బే ముఖ్యంకాకూడదు. ఒకసారి చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత విదేశాలవలే ఆ ఆస్తిపై కానీ, భూమిపై కానీ అన్ని హక్కులు ఆ వ్యక్తికే చెందాలి. ఆ వ్యక్తికి తెలియకుండా ఆ ఆస్తిపై ఎలాంటి లావాదేవీలు జరగకూడదు. అలాంటి పటిష్టమైన చట్టంతేవాలి. ఇందులో ఎన్నో సాధకబాధకాలున్నాయి. భూముల విషయంలో జోక్యం చేసుకొని చేతులేకాదు ఒళ్లుకాల్చుకున్న పెద్దలున్నారు. అవన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. ఆరోపణలు, విమర్శలు వెల్లుబుకు తాయి. కాచే చెట్టుకే దెబ్బలన్నట్లు చేసేవారి పైనే విమర్శలుంటాయి. ముఖ్యమంత్రి లక్ష్యాన్ని సాధించి ప్రజలకు అందించగలిగితే రాష్ట్ర చరిత్రలో సుస్థిర స్థానం ఏర్పర్చుకుంటారు.

"బీమారంగంలో ఖాతాదారు ధ్రువీకరణకు వినియోగించే కేవైసీకి ఆధార్ తప్పనిసరి కానప్పటికీ ఈ ప్రక్రియకు అదే అత్యంత సులువైన మార్గం."



■ ఐఆర్‌డీఎఐ ఛైర్మన్ టి.ఎస్. విజయన్

"ప్రపంచ దేశాలకు ఉత్తరకొరియా పెనుముప్పుగా మారింది."



■ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

ప్రజావాక్కు



తెలుగుభాషకు అన్యాయం

[illegible]

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

అంతా హైటెక్కు మాయాజాలం

[illegible]

● పుల్లూరు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశం

చెట్లను కాపాడుకోవాలి

[illegible]

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

[illegible]

● పి.శ్రీనివాస్, వరంగల్

రికార్డుల భద్రతకు ముప్పు

[illegible]

● జి.ఆదిశేషయ్య, సత్యవాడ, ఈ.గో

జాతీయ రహదారులపై భద్రత అవసరం

[illegible]

● ఆమంచర్ల ఉష, తిరుపతి

నిరంతర నిఘా అవసరం

[illegible]

● సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

స్వదేశీ గోజాతి సంరక్షణపై అలక్ష్యం

పి.వెంకటేశం

దేశం మొత్తంమీద గోవుల సంరక్షణపై చర్చలు తీవ్రంగా సాగుతున్నా, ప్రభుత్వం గోసంరక్షణకు చట్టాన్ని అమలు చేస్తున్నా పాడిని అందించే స్వదేశీ గో సంపదకు సరైన రక్షణ కలగడం లేదు. దీనికి ఉదాహరణ డియోనీ అనే గో సంపదను పేర్కొనవచ్చు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నేలపై జన్మించి విస్తరించే ఈ డియోనీ గో జాతిపై నిర్లక్ష్యం పూర్తిగా ఆవరించింది. గిర్, రథి, రెడ్‌సింధీ, సహివాల్, తర్‌పాల్కర్, ఒంగోలుజాతి తదితర దేశవాళీ గో సంపదకు మనకు కొదువ లేదు. కానీ పాలక వర్గాలు ఈ దేశవాళీ గోసంపదను ఉపేక్షిస్తున్నాయి. ఒంగోలు జాతి పశువులను బ్రెజిల్ తీసుకెళ్లి లక్షలసంఖ్యలో హైబ్రిడ్ ఒంగోలుజాతి పశువులను పురుత్పత్తి చేయగలుగుతున్నారు. బ్రెజిల్ కృషి వల్లనేకాంక్రెజ్, అంపోలా పాడిపశువులు పాలదిగుబడిని అత్యధికంగా అందిస్తున్నాయి. కేవలం స్వదేశీ జాతి పాడి పశువు లపై ఆధారపడితే అనుకున్న లక్ష్యాలు సాధించలేమని ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడంలోతప్పులేదు. కానీ అన్నివిధాలా మేలురకమైన స్వదేశీ గోసంపదపై అలక్ష్యం వహించడం మన దేశానికే అప్రతిష్ట. ఇదేవిధంగా స్వదేశీ గోసంపదలో మేలైన డియోనీ గోవుల సంరక్షణ పోషణ, విస్తరణ విషయాలలో ప్రభుత్వాలు ఎలాంటి శ్రద్ధ చూపడం లేదు.



మామూలు గోవులకు డియోనీ గోవులకు కొన్ని పోలికల్లో బేధాలున్నాయి. ఈ గోవుల నుదురు బాగా ఉబ్బినట్టు ఉంటుంది. చెవులు వాలి ఉంటాయి. సాధారణంగా తెల్లగానే ఉన్నా నల్లని మచ్చలు అక్కడక్కడ ఉంటాయి. ఎలాంటి వ్యాధులనయినా ఇవి తట్టుకోగలుగుతాయి. దుర్భిక్ష పరిస్థితుల్లో కూడా ఇవి మన గలుగుతాయి. ఈ జాతి గోవుల పాలను ఎ2 కేటగిరి కింద పరిగణించారు. ఈ పాలలో బీటాకెసియన్, ప్రొలైన్ విటమిన్లు ఉంటాయి. విదేశీ గోవులు అందించే ఎ1 కేటగిరి పాలకన్నా ఈ డియోనీ గోవుల పాలు సులువుగా జీర్ణం అవుతాయి. బంజరు భూముల్లో, పోడినేలలో, పచ్చిబీళ్లలో పొలంగట్లపై ఇవి ఎక్కువగా సంచరిస్తుంటాయి. ఇవి చురుకుగా ఉండటమేకాక, సాధుస్వభావం కలిగి ఉండడంతో రైతులు ఈ జాతి గోవులపై మక్కువ చూపుతుంటారు. ఇన్ని విశిష్ట లక్షణాలున్న డియోనీ గోసంతతి అభివృద్ధికోసం కేంద్రం నుంచి కానీ రాష్ట్రాల నుంచి కానీ సరైన ప్రోత్సాహం కనిపించడం లేదు.

డియోనీ గోవులవల్ల రెండు ప్రయోజనాలున్నాయి. ఇవి అత్యంత పోషకాహార విలువగల పాల దిగుబడిని ఇవ్వడమేకాక వ్యవసాయానికి కూడా బాగా ఉపయోగపడతాయి. ఈ జాతి గోవులకు మంజీరా నదీ తీరమే జన్మస్థలం. బీదర్ నుంచి చుట్టుపక్కల ఉన్న తెలంగాణలోని జహీరాబాద్, మహారాష్ట్రలోని లాతూర్ వరకు దాదాపు 12 వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో ఈ డియోనీ గోజాతి విస్తరించి ఉంది. వీటిపై పరిశోధన సాగించడానికి ఏర్పాటు చేసినకేంద్రాలు దా దాపు మూతపడేస్థితిలో ఉన్నాయి. డియోనీ అభివృద్ధి కోసం రాష్ట్ర పశుసంవర్థక శాఖ జహీరాబాద్ వద్ద నిర్వహిస్తున్న వ్యవసాయక్షేత్రం 2017 సంవత్సరం మొదట్లోనే మూతపడింది. ఇక్కడ ఉన్న స్వచ్ఛమైన 46 డియోనీ గోవులను దగ్గరలోని గోశాలలకు తరలించారు. అప్పటి నుంచి తెలంగాణ రాష్ట్ర పశుసంవర్థక విభాగం నేషనల్ డెమొక్రటిక్ ఎలియన్స్ గవర్నమెంట్ రాష్ట్రీయ గోకుల్ మిషన్ (ఆర్‌జిఎం) నుంచి కానీ లేదా ఇతర ఏదైనా పథకం నుంచి కానీ ఈ డియోనీ గో సంతతి అభివృద్ధికోసం నిధుల కోసం ప్రయత్నించకపోవడం విశేషం. వాస్తవానికి స్థానిక అధికార యంత్రాంగం ఈ గోజాతి వీర్య రక్షణ కోసం దృష్టి కేంద్రీకరించలేదు. ఇదే విధంగా మహారాష్ట్రలోని ఉద్గిర్ పశుసంరక్షణ కేంద్రాన్ని కాలేజి ఆఫ్ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ (సివిఎఎన్) నిర్వహించేది. ఇప్పుడు ఆ కేంద్రాన్ని కేవలం పశువుల శాల స్థాయికి తగ్గించేశారు. అర్హులైన సిబ్బంది లేకపోవడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఈ వ్యవసాయ క్షేత్రంలో 50 డియోనీ గోవులు మాత్రమే ఉన్నాయి. శాస్త్రీయ పశు ఉత్పత్తి కానీ అభివృద్ధికానీ జరగడం లేదు. డియోనీ గోవుల దాణాకు సంబంధించి వివిధ రకాల దాణాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నామని కాలేజీ ఆఫ్‌వెటర్నరీ యానిమల్ సైన్సెస్ (సివిఎఎన్) సీనియర్ ఫాకల్టీ సభ్యుడు ఒకరు అన్నారు. నిధుల కొరత కూడా ఈ పరిస్థితి ఏర్పడడానికి దారి తీసిందని చెప్పవచ్చు. ఈ గోవుల సంరక్షణ, అభివృద్ధికోసం అధికార యంత్రాంగానికి ఇమెయిల్స్ పంపుతున్నా స్పందన కనిపించడం లేదు. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్థక విభాగానికి ఆ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ద్వారా ఇమెయిల్ పంపినా అటు నుంచి వివరణ కానీ తదుపరి సమాచారం కానీ రావడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఈలోగా కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రీయ గోకుల్ మిషన్ గ్రాంటుతో బళ్లారిలోని కురికుప్పెలోడియోనీ గోవుల అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పడానికి సన్నాహాలు ప్రారంభించింది. అదే కేంద్రంలో ఇతర గో జాతుల, గేదెల సంతతికి చెందిన వీర్య అభివృద్ధి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. మంజీరా నదీ తీరమే డియోనీ గో జాతికి జన్మస్థలం అయినా ఆ ప్రాంతానికి దూరంగా అభివృద్ధి కేంద్రం కర్ణాటకలో ఏర్పాటు చేయడం గమనార్హం. అయితే కర్ణాటకలోని బీదర్ జిల్లాలో భల్కి ప్రాంతం దగ్గర 30 ఏళ్ల క్రితమే రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో కర్ణాటక వెటర్నరీ యానిమల్, ఫిషరీస్ సైన్సెస్ యూనివర్శిటీ ప్రారంభించినా దానికి నిధుల కరువు తప్పడం లేదు. బీదర్ క్షేత్రంలోని 120 డియోనీ గోసంతతికి ఏటా 16 లక్షల రూపాయలు మాత్రమే మంజూరవుతున్నాయి. దీనికన్నా, బళ్లారిలోని గో క్షేత్రానికి కేంద్రప్రభుత్వ ఆర్‌జిఎం పథకం నుంచి అయిదేళ్ల వరకూ నిర్వహణ కోసం10కోట్లరూపాయలు మంజూరు కానుండడం చెప్పుకోతగ్గ విషయం. ఈవిషయంలో కర్ణాటక రాష్ట్ర పశుసంవర్థక శాఖ మంత్రి ఎ.మంజు బళ్లారిలో గోసంరక్షణ కేంద్రానికి నిధులు ఎక్కువగా మంజూరుకానుండడాన్ని సమర్థించుకున్నారు. బీదర్‌లోని క్షేత్రనిర్వహణ, కార్యక్రమాలకు తామెంటువంటి నష్టం కలిగించబోమని పేర్కొన్నారు. ఆ క్షేత్రనిర్వహణకు వెచ్చించిన నిధులను కర్ణాటక వెటర్నరీ, యానిమల్, ఫిషరీస్ సైన్సెస్ యూనివర్శి టీకి భర్తీ చేసేలా తిరిగి నిధులను మంజూరు చేసే అవకాశం ప్రభుత్వానికి లేదని అన్నారు. అయితే మంత్రిత్వశాఖలోని అధికారులు ఈ డియోనీ గో వీర్య సంరక్షణకు అత్యంత శ్రద్ధ తీసుకొంటున్నట్టు చెప్పారు.

స్వదేశీ గోవుల వీర్యసంరక్షణకు, అభివృద్ధికి ప్రత్యేకంగా గోకుల్ గ్రామ్ అనేపథకాన్ని కేంద్రం అమలులోకి తెచ్చింది. పాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, డిస్టిలేషన్, ఆవుపేడతో కంపోస్టుయార్డు ఏర్పాటు, ఇతర ఉత్పత్తులను అభివృద్ధి చేయడం ఇవన్నీ గోకుల్ గ్రామ్ పథకం లక్ష్యాలు. గ్రామస్థుల భాగస్వామ్యంతో ఈ పథకాన్ని ఆయా ప్రాంతాల్లోనే నిర్వహించాలి. ఈ నిబంధనలను పాటించకపోతే కేంద్రప్రభుత్వం నిధులను ఆపివేస్తుంది. అందుకనే కర్ణాటకలో ఈ పథకం అమలు తీరుతెన్నులు ఎలాఉన్నాయో పరిశీలించడానికి కేంద్ర బృందం త్వరలో వస్తుందని అధికారి ఒకరుచెప్పారు. కెవిఎఫ్ఎస్‌యు సంస్థాపక రిటైర్డు వైస్ ఛాన్సలర్ ఆర్ఎన్ శ్రీనివాస గౌడ్ డియోనీ క్షేత్ర నిర్వహణపై మాట్లాడుతూ శాస్త్రీయ పరిశీలనలతో, సిఫార్సులతో ఈ క్షేత్రాన్ని నెలకొల్పడమైంది తప్ప రాష్ట్రప్రభుత్వ నిర్వహణ సౌలభ్యాన్ని దృష్టిలోపెట్టుకుని కాదనివివరించారు. బళ్లారిలో డియోనీ క్షేత్రాన్ని నెలకొల్పడం పొరపాటుగా పేర్కొన్నారు. కాళబుర్గి లేదా ఉడిపిలోని కందుల క్షేత్రంలోకాఫీ ఎస్టేట్‌ను ఏర్పాటు చేయగలరా అని ఆయన ప్రశ్నించారు. పాడిపశువులు లేదా పంటలు వాటిని సహజమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయడమే సమంజసమని చెప్పారు. డియోనీ గోవుల కృత్రిమసంపర్కం, వీర్యోత్పత్తి ఇవన్నీ క్షీణించిపోతున్నాయని, జన్యువులు బలహీనమవుతున్నాయని విశ్లేషించారు. కేంద్ర ప్రభుత్వ పశుసం వర్థక విభాగ కమిషనర్ కెవిఎఫ్ఎస్‌యు మాజీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ సురేష్ హొన్నప్పగోల్ జహీరాబాద్ గోసంరక్షణ క్షేత్రాన్ని మూసివేయడాన్ని, ఉద్గిర్‌లో అలాంటి కార్యక్రమాలు లేకపోవడాన్ని పరిశీలిస్తానని చెప్పారు. రాష్ట్రీయ గోకుల్ పథకం ద్వారా డియోనీ గో వీర్య భద్రతకు, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అంకితమయిందని వివరించారు. ఇదే విధంగా మలెనాడు గిడ్డ గోజాతి సంరక్షణకు ప్రాజెక్టు మంజూరైందని చెప్పారు. హైదరాబాద్, కర్ణాటక రీజియన్ డెవలప్‌మెంట్ బోర్డు సెక్రటరీ హర్షగుప్తా డియోనీ వీర్యపరిరక్షణకు అన్నివిధాలా ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. కెవిఎ ఎఫ్ఎస్‌యు డియోనీ ఫోరమ్‌కు సహాయం అందించడమేకాక ఆ వీర్య అభివృద్ధికి కృత్రిమ సంపర్కానికి, గో సంతతిని విస్తరింప చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమాలు అన్నిటిలో ఆయా ప్రాంతాల ప్రజలను భాగస్వాములు చేస్తామని చెప్పారు. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ ప్రత్యేకంగా డియోనీ గోవుల పాలను మార్కెటింగ్ చేసే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని అన్నారు. ❐

స్వాతంత్ర్య విప్లవ క్రాంతి 'క్విట్ ఇండియా'

జయసూర్య

భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో నేటి 75 ఏళ్ల ప్లాటినం మహోద్యమ సందర్భం క్విట్ ఇండియా సమరం. స్వతంత్ర భారతావని, జాతి సజీవంగా ఉన్నంత కాలం పవిత్రంగా స్మరించుకోవలసిన చారిత్రక ఘట్టం. రెండు దశాబ్దాలు బ్రిటిష్ నిరంకుశ పాలనావ్యవస్థను ఎదుర్కొన్న అఖండ భారతావని, స్వేచ్ఛా స్వాతంత్ర్య పోరాటంలో విప్లవాత్మక సమరోజ్జ్వల సాహస చరిత్రతోపాటు శాంతియుత, సత్యాహింసల ప్రతిఘటనోద్యమాలతో బ్రిటిష్ సామ్రాజ్యవాదం మెడ వంచింది. 1942 ఆగస్టు ఎనిమిదివ తేదీ బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, క్విట్ ఇండియా తీర్మానాన్ని ప్రతిపాదించి బ్రిటిష్ ప్రభుత్వాన్ని భారతదేశాన్ని వదలి వెళ్లిపోవలసినదిగా అల్టిమేటమ్ జారీ చేసింది. శాంతి, అహింసా ప్రవక్త మహాత్ముని నోటివెంట 'క్విట్ ఇండియా' గర్జన వెలువడటం బ్రిటిష్ ప్రభుత్వాన్ని దేశం నుంచి పారద్రోలే పోరాటంలో 'కరేంగే.. యా మరేంగే! 'డూ ఆర్ డై' నినాదాలతో స్వాతంత్ర్యపోరాటం కొత్త ఊపిరితో మలుపు తిరిగింది. అహింసాపథం అనుసరిస్తూనే, స్వతంత్ర సాధన కోసం ప్రాణత్యాగాలకు జాతియావత్తు ఉవ్వెత్తున బ్రిటిష్ సామ్రాజ్య అధికార ఆధిపత్యాన్ని నిలదీసి ప్రశ్నించింది.

1885లో ఆవిర్భవించిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ క్రమేపీ మితవాద ధోరణులకు స్వస్తి చెప్పి విప్లవోత్తేజంతో సమరోత్సాహాన్ని ఆచరణాత్మకం చేసుకొన్న ఘట్టంగా క్విట్ ఇండియా చరిత్రాత్మక సాధించింది. భారత్ ఛోడో ఆందోళన్, 'ఆగస్టు క్రాంతి' ఉద్యమంగా పిలుచుకొనే క్విట్ ఇండియా 1947 స్వాతంత్ర్యదినోత్సవ శుభ తరుణానికి నాంది శ్రీకారమైంది. 1939 సెప్టెంబరులో ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామ కారుమేఘాలు కమ్ముకొంటున్నాయి. బ్రిటిష్ సామ్రాజ్యవాదం భారత సహాయం కోసం కుతంత్రాలు, కుయుక్తులు ఆరంభించింది. స్వతంత్ర కాంక్షతో రగిలిపోతున్న అఖండ భారతావని శాసనోల్లంఘన, సత్యాగ్రహోద్యమాలతో అట్టుడికిపోతోంది.



అప్పటికి రెండు,మూడు దశాబ్దాల స్వాతంత్ర్య పోరాటాలలో విప్లవ యువకులు ఉరికంబాలను ఆహ్వానిస్తూ బ్రిటిష్ ప్రభుత్వ క్రూర రాజనీతికి బలి అవుతున్నారు. రెండవ ప్రపంచ యుద్ధంలోకి బ్రిటన్‌కు మద్దతుగా భారత్ సైన్యాన్ని దింపాలని, యుద్ధం పేరిట దేశాన్ని దోచుకోవాలని బ్రిటన్ కుతంత్రాలు పన్నుతోంది. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు హరించటమేకాకుండా వేలాది భారతీయ సైనికబలం బ్రిటిష్ సామ్రాజ్యాధికార నిరంకుశత్వానికి యుద్ధంలో బలి అయ్యే ప్రమాదఘంటికలు మోగుతున్నాయి. మద్దతు రాకపోవడంతో 1942 మార్చిలో క్రిప్స్ సారథ్యంలో రాయబార ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. యుద్ధానంతరం పరిమితాధికారాల వాగ్దానాలు కాంగ్రెస్ నాయకత్వం అంగీకరించలేదు. సంపూర్ణ స్వరాజ్యం తప్ప మరో అంశం చర్చించేది లేదని గాంధీజీ క్రిప్స్ రాయబారాన్ని తోసిపుచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వం వైఫల్యం చెందింది. శాసనోల్లంఘనం మరింత తీవ్రతరం చేయాలని 1942 జూలై 15న వార్ధా కాంగ్రెస్ పిలుపు నిచ్చింది. ఆగస్టు 8న బొంబాయి గోవాలియా ట్యాంక్ మైదానంలో భారీ బహిరంగ సభలో మహాత్ముని పిలుపుతో భారతజాతి ఉవ్వెత్తున నిరసన ఆగ్రహజ్వాలలతో భగ్గుమంది. మర్నాడే జాతీయ స్థాయిలో దేశమంతటా కాంగ్రెస్ నాయకులు నెహ్రూ, అజాద్, పటేల్ వంటి నేతలు లక్షలాది దేశభక్తులు జైళ్లపాలయ్యారు. దేశమంతటా రైల్వేస్టేషన్లు, తంతికార్యాలయాలు, ప్రభుత్వభవనాలు ముట్టడించారు. బ్రిటిష్ ప్రభుత్వం స్వాతంత్ర్య సమర యోధులపై ఉక్కుపాదం మోపింది. తుపాకులు, బాంబుదాడులతో మారణకాండలో కాల్పులలో వందలాది దేశభక్తులు రొమ్ముఒడ్డి ప్రాణాలు అర్పించారు. కాంగ్రెస్‌పై నిషేధంతో యువనాయకులు, సోషలిస్టులు అజ్ఞాత ఉద్యమాన్ని నడిపించారు. సోషలిస్టు పార్టీ జాతి నేతలు జయప్రకాశ్ నారాయణ్, రామమనోహరలోహియా, అచ్యుత పట్వర్ధన్, ఈ నారాయణ్, పి.విశ్వనాధ్, అసఫ్‌అలీ, అరుణా అసఫ్ అలీ, ఉషా మెహతా ప్రాణాలకు తెగించి స్వాతంత్ర్య చైతన్య దీప్తి రగిలించారు. జనాగ్రహం బ్రిటిష్ పాలనా వ్యవస్థపై కట్టలు తెంచుకొని విజృంభించింది. మూడేళ్లపాటు బ్రిటిష్ ప్రభుత్వం నిరంకుశ అరాచక చర్యలతో జైళ్లలో నాయకులు మగ్గవలసి వచ్చింది. మహాత్ముని జీవిత భాగస్వామిని కస్తూర్బా 1944 ఫిబ్రవరి 22న వ్యక్తిగత కార్యదర్శి మహాదేవ్ దేశాయ్ నెలలవ్యవధిలో తరువాత జైలులోనే కన్నుమూశారు. గాంధీజీ ఆరోగ్యం క్షీణించడంతో భయపడి ప్రభుత్వం 1944 మే 6న విడుదలచేసింది. అయినా ఉద్యమం చల్లారలేదు. జాతియావత్తు మరింత సంఘటితంగా శక్తివంతమై బ్రిటిష్ సామ్రాజ్యాధికారాన్ని పారద్రోలటానికి 'క్విట్ ఇండియా'సారథ్యం వహించింది. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, సరోజినీ నాయుడు, ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్, జె.బి కృపలానీ, జవహర్‌లాల్‌నెహ్రూ, సర్దార్ పటేల్ ఎందరోజాతి నేతలు స్వాతంత్ర్యసమర యోధులు క్విట్ ఇండియా ఉద్యమంలో త్యాగ,సాహసాలతో చరిత్ర సృష్టించారు. బొంబాయిలోని గోవాలియా ట్యాంక్ మైదానంలో ఆ రోజు బ్రిటిష్ కిరాతక సైనిక బలాలను ఛేదించుకొని అత్యంత సాహసోపేతంగా భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసిన సోషలిస్టు పార్టీ యువ విప్లవకారిణి అరుణ అసఫాలీకి భారత స్వతంత్ర జాతి వినమ్ర కృతజ్ఞతా పూర్వకంగా శిరస్సువంచి ప్రణతి అర్పించవలసినదే. ❐

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

ఆదివాసీలకు స్వయం పరిపాలన కల్పించలేరా?

వూకె రామకృష్ణ

ఆదివాసులు అడవితల్లి ముద్దు బిడ్డలు. ఆ సమాజానికి మూలవారసులు. భారతదేశానికి అసలు వారసులు. నీతినిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ఈ ఆదివాసీలు. నేడు ఈ ఆదివాసేతర (అ)నాగరిక సమాజంలో 70 సంవత్సరాలు భారతావనిలో తమ అస్థిత్వం కోసం, మనుగడ కోసం అల్లాడిపోతున్నారు. ఈ సామ్రాజ్యవాద అభివృద్ధి నమూనాలో ఆదివాసీలు అంతం అవుతున్నారు. సంస్కృతి సంప్రదాయాలకూ, ప్రాచీన చరిత్రకూ నీతినిజాయికి నిలువుటద్దం ఈ ఆదివాసీలు. క్రీ.శ 1240-1750 మధ్యకాలంలో స్వేచ్ఛగా,స్వతంత్రంగా విలసిల్లిన గోండ్వానా రాజ్యాలను ఏలినా ఆదివాసీలు నేడు ఈ దోపిడీ నాగరిక సమాజ పరిణామక్రమంలో తమ అస్థిత్వం, మనుగడ కోల్పోతూ జీవన విధానం విధ్వంసం అవుతూ అంతరించిపోతున్నారు. తరతరాలుగా దోపిడీకి వ్యతిరేకంగా ఈ బూర్జువా సమాజానికి వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీలునేడు ఈ ఆధునిక ప్రజాస్వామిక యుగంలో తప్ప జీవించే హక్కు కోసం పోరాడి ఎక్కడైనా కూడా అస్థిత్వపు అంచుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. తరతరాలుగా దట్టమైన అడవులు, కొండలలో, జంతువులతో మమేకం అయి వాటితో అవినాభావ సంబంధంతో జీవనం గడిపే ఆదివాసీలకు తమ సాంస్కృతిక జీవన వ్యవస్థ వారసత్వం విధ్వంసం అయింది. జల్ జంగిల్ జమీన్ అనేది గిరిజనేతర వలసలతో ధ్వంసం చేయబడింది. ఆదివాసుల స్వయంపాలన, స్వయం నిర్ణయం హక్కుహరించబడింది. అంతేకాక సామ్రాజ్యవాద ముసుగులో జరిగే విధ్వంసకర అభివృద్ధిలో దుర్భరమైన జీవనాన్ని గడుపుతున్న తరుణంలో ఆదివాసీల సాంప్రదాయక పోరాటాలను ఐక్యరాజ్యసమితి గుర్తించింది. ఆదివాసీలవారసత్వపు హక్కులు అటవీ వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 1982 ఆగస్టు9న జెనీవాలో 26 మంది స్వతంత్ర్య మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కమిటీ 1992నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి 1994నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా ప్రకటించి ఆగస్టు -9వ తేదీ ఆదివాసీల తెగల దినోత్సవంగా ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ప్రపంచంలో 100 దేశాలలో ఐదువేల తెగలకు చెందిన 50కోట్ల ఆదివాసీలు 6700 భాషలను మాట్లాడుతున్నారు. మనదేశంలో 461 ఆదివాసీల తెగలుండగా 92 శాతం మంది ఆదివాసీలు నేటికీ అడవి పైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి ఆదివాసీల కోసం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం నాడు తీర్మానించిన విధానాలను, ప్రజాస్వామిక, ప్రభుత్వాల విధానంతో పోల్చిచూస్తే ఐక్యరాజ్యసమితినే తలదన్నే విధంగా అత్యంత అమానుష విధ్వంసకాండ ఆదివాసీల విషయంలో పాలకవర్గాలు

నేడు అంతర్జాతీయ ఆదివాసుల దినోత్సవం

చేస్తున్న కుట్రలు కుతంత్రాలు మనకు కనిపిస్తాయి. ఐక్యరాజ్య సమితి తీర్మానించిన విధానాలు, లక్ష్యాలు ప్రధానంగా అందులో ఆరు ముఖ్యాంశాలున్నాయి. స్వయం ఆదివాసీల స్వయం పాలన హక్కు, ఆదివాసీల స్వేచ్ఛ హక్కు, ఆదివాసీల మానవ హక్కుల సంరక్షణ హక్కు, ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాల జీవన విధానం, భాషావేషాధారణనూ రక్షించేహక్కు, ఆదివాసీల కోసం స్వయం పాలనవ్యవస్థలు ఏర్పాటు చేసే హక్కు, ఆదివాసీల విద్యా, వైద్యం, మౌలిక సంప్రదాయాల కల్పనా చర్యలకు జీవం పోసే హక్కుగా తీర్మానించింది. కానివాస్తవంగా నేడు జరుగుతున్నదేమిటి? ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధిముసుగులో విధ్వంసం కాబడుతున్నది ఎవరు? అంటే ఆదివాసీ అడవి బిడ్డలే. ఆఫ్రికాలో ఆదివాసీలు ఏనాడు స్వేచ్ఛాయుతంగా బ్రతికిన సందర్భాలు లేవు. ఇరాక్, ఆఫ్ఘనిస్థాన్‌లో ఆస్ట్రేలియాలో అక్కడ వాళ్ల ఖనిజ వనరులనూ ముడిసరుకులను కొల్లగొట్టడానికి అమెరికా సామ్రాజ్యవాదులు, బహుళజాతి సంస్థలు కుట్రలుపన్నుతున్నాయి. ప్రపంచం నలుమూలల ఆదివాసీలు పోరాడేది సామ్రాజ్యవాదం నుండి తమ అస్థిత్వాన్ని కాపాడుకోవడమే. ఒకప్పుడు పూర్తిగా ఆదివాసీలతో నిండిన అమెరికా తన సామ్రాజ్యవాదపంథాలో 'రెడ్‌ఇండియన్స్'అనే ఆదివాసీలను చంపి అంతం చేసివారి సహజ వనరులను దోచుకొని అమెరికా అగ్రరాజ్యంగా అవతరించింది. ప్రపంచవ్యాప్తంగా పురాణాలు చెపు తున్నది ఆదిమ తెగలపై అణచివేతకు సంబంధించిన చరిత్ర కనిపిస్తున్నది. రాచరిక పాలన మొదలుకొని నేటి ప్రజాస్వామిక పాలన వరకూ ఈ అణచివేత ఒకనిరంతర సాంప్రదాయంలా ప్రవహిస్తుంది. ఏ దేశంలో చూసినా సామ్రాజ్యవాద విధ్వంసకర అభివృద్ధికి ఆదివాసీలే విధ్వంసకులు అవటం సర్వసాధారణంగా మారి పోయింది. ఇంకా మన దేశంలో అయితే ఒక ప్రభుత్వం రాజ్యాంగ చట్టాలకు విరుద్ధంగా ఆదివాసీలను నిర్వాసితులు చేస్తుంటే వ్యతిరేకించాల్సిన ప్రజాస్వామ్య విలువను చక్కబెట్టాల్సినరాజకీయ ప్రతిపక్ష పార్టీలు ఆదివాసీలను ముంచటంలో మేము సైతం అనే విచిత్ర విన్యాసాలు చేస్తున్నాయి. మొదట భారతదేశంలోకి వ్యాపార వర్తకం కోసం వచ్చిన ఆర్యుల సామ్రాజ్యవాద విధానాన్ని వ్యతిరేకించడం మొదలుకొని, బ్రిటిషు సామ్రాజ్యవాద విధానంపై విల్లు ఎక్కుపెట్టిన చీర్సా ముండా, గుండాదర్‌కాను, సిద్దూ, కొమరం భీం, రాంజీ గోండుల చరిత్ర నాడు రాజ్యాంగంలో 5,6వ షెడ్యూలలో ఏర్పాటుకు కారణమైంది. నేడు ఈ చట్టాల ఊసేలేదు. ప్రపంచీకరణ నూతన ఆర్థిక విధానాలు నేపథ్యంలో అభివృద్ధి పేరుతోదేశంలో ప్రజలు విస్తాపనకు గురవుతున్నారు. సహజవనరులు ఖనిజ సంపద నిక్షిప్తమైనా అడవి ఆదివాసీప్రాంతాల్లో ఆవనరులు తరలింపుఫలితంగా జరుగుతున్న విస్తాపన, విధ్వంసంలో ఆదివాసీల అస్థిత్వానే ప్రమా దంలోకి నెట్టివేస్తున్నాయి. అడవిపై ఆదివాసీలకే సంపూర్ణ హక్కుకల్పించాలి. జంతువుల్ని వేటాడుతూ అడివికి వెళ్లే పద్ధతిలో మనుషుల్ని వేటాడుతూ దండకారణ్యంలోకి ప్రవేశించే అనాగరిక విధానాలు నశించాలి. సమిష్టి సంపదైన సహజవనరులు సమిష్టి సంక్షేమం అభివృద్ధి కోసమే వినియోగించాలి. ప్రభుత్వాలు మారాయికానీ ఆదివాసులపైయుద్ధం ఆగలేదు. పాలకుల నీతిలో మార్పు లేదు. కార్పొరేట్ సంస్థల కనుసన్నులలోనే ఇక్కడ రాజ్యపాలన సాగుతుంది. మావోయిస్టురహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామనే సాకుతో ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను తీవ్రతరం చేస్తున్నారు. ఈ గ్రీన్‌హంట్‌లను వెంటనే నిలిపివేయాలి. ఇప్పటివరకు జరిగిన నరమేధానికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అధికారంతో ఆయుధ బలంతో చేస్తున్న ఆగడాల కువెంటనే స్వస్తిపలికి చట్టబద్ధపాలన అమలయ్యేలాచూడాలి. ❐

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపాలనుకునేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

వెంకయ్యనాయుడుకు స్వగ్రామంలో ఘన సన్మానం



మంగళవారం వెంకటాచలం మండలంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

నెల్లూరు (వెంకటాచలం), ఆగస్టు 8, ప్రభాతవార్త: జీవితంలో ఎవరు ఎంతటి స్థాయికి ఎదిగినా కన్న తల్లి, జన్మభూమి, మాతృ భాష మరచిపోకూడదని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనా తరువాత మెదటిసారిగా తన స్వంత గ్రామమైన వెంకటాచలం మండలంలోని చవటపాళెం, శ్రీరామపురం, కసుమూరు గ్రామాల్లో వెంకయ్యనాయుడు మంగళవారం పర్యటించారు. మెదట చవటపాళెంకు చేరుకోవడంతో వెంకయ్యనాయడుకు దారిపొడవునా మేళ తాళాలు, మంగళ వాయిద్యాల మద్య ఘనంగా స్వాగతం పలికారు. వారి అత్త మనోహరమ్మ ఇంటికి వెళ్లి వారి బంధువులతో మాట్లాడి చవటపాళెంలో ఉన్న కోదండరామ స్వామి అలయానికి చేరుకోవడంతో వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ జరిగి సన్మాన సభలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, రాజ్యాంగ బద్దమైన, ఉన్నత పదవి ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత స్వంత గ్రామంలోని ప్రజలను, మిత్రులను కలుసుకోవాలనే కోరికతో ఈ ఊరుకు రావడం జరిగిందన్నారు. తన తల్లి చిన్నతనంలో చనిపోయిన చవటపాళెం శ్రీరామపురం నుంచి కోంత దూరం నడిచి వెళ్లి కష్టపడి చదువుకున్నానని గుర్తుచేశారు. చవటపాళెం అబివృద్ధి చేయటం జరిగిందని నేను ఎక్కడ ఉన్నా సోంత ఊరును మరువనని, తన వంతు సహాయ సహాకారం ఉంటుందని తెలిపారు. చవటపాళెం శ్రీరామపురం కసుమూరు చుట్టప్రక్కల గ్రామాలకు రోడ్లను 32 కోట్ల రూపాయలతో మంజూరు చేయించానని తెలిపారు. వాజ్‌పాయ్ హయాంలో కృష్ణపట్నం నుంచి వెంకటాచలం మీదగా కడప జిల్లా ఓబులాయపురం రైల్వేలైన్‌ను మంజూరు చేయటం జరిగిందని, పనులు చివరి దశలో ఉన్నాయని చవటపాళెంలో రైల్వే స్టేషన్‌తోపాటు చుట్టప్రక్కల వారికి రైల్వే ప్రయాణంచేసే సౌకర్యం కల్పిచటం జరుగుతుందన్నారు. గ్రామస్తులు వెంకయ్యనాయుడును పూలమాలతో శాలువలతో ఘనంగా సన్మానించారు. అక్కడ నుంచి శ్రీరామపురం చేరుకోని రామలయంలో పూజలు నిర్వహించి గ్రామస్తులు, బంధువులతో మాట్లడి అనారోగ్యముతో బాదపడుతున్న అల్లూరు శ్రీహరి నాయడును పరామర్శించారు. మేనమామ అల్లూరు మస్తాన్‌నాయడు చిన్న తనం నుంచి ఎంతో చేరదిశారని అయన లేక చపోవటం చాల బాదగా ఉందిని అయన తలుచుకుంటు బాగ్వోద్వేగానికి లోనయ్యా కన్నీటి పర్యంతమైనారు. గ్రామంలో అందరు కలిమెలసి సోదరిభావంతో ఉండాలని తెలిపారు. ఈకార్యక్రములో అయన వెంట వైద్య అరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసురావు దీపావెంకట్ అర్డీవోకాసా వెంకటేశ్వర్లు భాజపా అధ్యక్షలు సురేంద్రరెడ్డి ట్రస్ట్‌చెర్మన్ కృష్టాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కసుమూరు దర్గాలో వెంకయ్య ప్రత్యేక పూజలు

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనా తరువాత మెదటిసారిగా కసుమూరుకు వెంకయ్యనాయుడు రావడంతో ముజావర్లు వెంకయ్యనాయుడుకు ఘనంగా స్వాగతం పలికారు. మేళతాళాల నడుమ దర్గాలోకి తీసుకునివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మస్తాన్ వలీ దర్శించుకున్న తరువాత ముజావర్లు వెంకయ్యనాయుడును పూలమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

స్వర్ణభారత్ ట్రస్ట్‌లో విద్యార్థులతో ముఖాముఖీ

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తరువార మెదటిసారిగా స్వర్ణభారత్ ట్రస్ట్‌కు రావడంతో విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లడుతూ విద్యార్థులు కష్టపడి ఉన్నత అశయంతో చదివితే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చున్నారు. సమయ పాలన వృధాచేయకుండా అంకితభావంతో, క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. కష్టపడి చదివి చిన్న పల్లెటూరులో నుంచి ఎదిగి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలో అనేక పదవులు చేశానని, ఈరోజు దేశంలోని అత్యున్నతమైన ద్వితీయ పౌరుడు ఉప రాష్ట్రపతిగా ఎంపిక కావడం చాలా అనందంగా, సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు వెంకయ్యనాయుడుని కొన్ని ప్రశ్నలు వేయడంతో వాటికి వెంకయ్యనాయుడు సమాధానాలు చెప్పారు. అన్ని కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు వెంకయ్యనాయుడుతో ఫోటోలుదిగారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు, స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, ట్రస్ట్ ఛైర్మెన్ కృష్టప్రసాద్ ట్రస్ట్ డైరక్టర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

10, 11న గీతంలో 'ఏపి బయో' అంతర్జాతీయ సదస్సు

వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రసాదరావు



మంగళవారం విశాఖపట్నం మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న గీతం విసి ప్రొఫెసర్ ప్రసాదరావు

విశాఖపట్నం (ఎయు క్యాంపస్), ఆగస్టు 8, ప్రభాతవార్త: రాష్ట్రంలో బయోటెక్నాలజీ రంగాన్ని అభివృద్ధిచేసే లక్ష్యంతో జరుగుతున్న ప్రణాళికాయుత కార్యక్రమాలలో భాగంగా 10, 11 తేదీల్లో గీతం విశ్వవిద్యాలయం వేదికగా 'ఎపి బయో-2017' పేరుతో అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్టు గీతం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.ఎస్.ప్రసాదరావు తెలిపారు. ఈమేరకు మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు, గీతం వర్శిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో స్టాన్‌ఫర్డ్ వంటి ప్రఖ్యాత సంస్థలతో పాటు దేశంలోని పలు ప్రముఖ పరిశోధనా కేంద్రాల నుంచి పెద్దఎత్తున శాస్త్రవేత్తలు పాల్గొననున్నారన్నారు. బయెటెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేసే క్రమంలో ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రత్యేక ప్రణాళికల నేపథ్యంలో జరగనున్న ఈ సదస్సుకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. సదసు ్సలో బయోటెక్నాలజీ రంగంతో పాటు వ్యవసాయ, సముద్ర సంబంధ ఉత్పత్తుల రంగంలో బయోటెక్నాలజీ పాత్ర, జీవశాస్త్రాలు, ప్రజారోగ్యం, ఔషద రంగంకు సంబంధించిన అంశాలపై శాస్త్రవేత్తలు ప్రసంగిస్తారని తెలిపారు. ఔషద రంగంపై ప్రత్యేక చర్చలు ఉంటాయన్నారు. సదస్సులో యువ శాస్త్రవేత్తల చర్చాగోష్టి, రెండవ రోజైన 11వ తేదీన బయోటెక్నాలజీ, ఫార్మశీ పరిశ్రమలకు చెందిన సిఇఓలతో సమావేశం ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సిఇఓ అధ్యక్షతన ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ ఫర్ లైఫ్ సైన్సస్ అండ్ అడ్వాన్స్‌డ్ బయోటెక్నాలజీ రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలలో పరిశీలించిన మీదట గీతం వర్శిటీను సెంటర్ ఆఫ్ ఎక్స్‌లైన్స్‌గా గుర్తించిందని వీసీ తెలిపారు. సమావేశంలో గీతం ప్రొ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామ కృష్ణ, స్టాన్‌ఫర్డ్ వర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ సంజయ్ మల్‌హోత్రా, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్.గణపతి తదితరులు పాల్గొన్నారు.

21 వరకూ ఆర్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ

సెప్టెంబరు 16, 17 తేదీలలో పరీక్ష

విశాఖపట్నం (ఎయు క్యాంపస్), ఆగస్టు 8, ప్రభాతవార్త: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్, సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మశీ, లా కోర్సులలో పరిశోధనలకోసం నిర్వహించే ప్రవేశపరీక్ష ఆంధ్రా యూనివర్సిటీ రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఆర్‌సెట్)ను సెప్టెంబర్ 16, 17వ తేదీల్లో నిర్వహించనున్నట్టు వర్సిటీ అడ్మిషన్ల కేంద్రం డైరక్టర్ ఆచార్య కె.రాజేంద్రప్రసాద్ తెలిపారు. అదేవిధంగా ఈ పరీక్షకు రూ.5000 అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకునే తేదీ పొడిగించామని, 21వ తేదీ వరకు రూ.5000 ఆలస్య రుసుంగా చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పరీక్ష టైంటేబుల్, పరీక్ష కేంద్రం, హాల్‌టిక్కెట్లు తదితర వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు. విద్యార్థులు ఈ మార్పును గమనించి అవకాశం సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

మున్సిపాల్టీలకు రూ.108 కోట్లు విడుదల

హైదరాబాద్, అగస్టు 8, ప్రభాతవార్త: వివిధ ప్రభుత్వ శాఖలకు నిధులను విడుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వీటికి సంబంధించి పలు ఉత్తర్వులను మంగళవారం విడుదల చేసింది. 2017-18 వార్షిక బడ్జెట్‌లో జరిపిన కేటాయింపులననుసరించి ప్రధానంగా మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖకు 107.96 కోట్ల రూపాయలను విడుదల చేసింది. మున్సిపాల్టీలు తీసుకున్న వడ్డీ లేని రుణాల నిమిత్తం ఈ నిధులను వినియోగిస్తుంది. అదేవిధంగా మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖకు 20,46,59,000 రూపాయలను, పర్యాటక శాఖకు 60 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు వేర్వేరు ఉత్తర్వుల్లో వెల్లడించింది.

హామీలు అమలుచేయలేదన్న ఆవేదనతోటే అన్నా

ఇసికి వివరణ ఇచ్చిన వైఎస్ జగన్

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయనందుకే నంద్యాల సభలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై తాను వ్యాఖ్యలు చేసినట్లు ఈసికి ప్రతిపక్ష నేత, వైఎస్సార్సీపార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివరణ ఇచ్చారు. ఈ వ్యాఖ్యల్లో ఎలాంటి దురుద్దేశం లేదని ఆయన స్పష్టం చేశారు. నంద్యాల ఎన్నికల ప్రచార సభలో సిఎం చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చినా తప్పులేదంటూ జగన్ అన్నారు. దీనిపై టిడిపి నేతలు ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించారు. 48గంటల్లో వివరణ ఇవ్వాలని జగన్‌కు నోటీసులు ఇచ్చారు. ఈ మేరకు వైఎస్ జగన్ వివరణ ఇచ్చారు. రైతు, రుణాల మాఫీ, నిరుద్యోగ భృతి, స్వాతంత్ర్య వేడుకల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, హామీల అమలులో చంద్రబాబు వైఫల్యం చెందాడని, ఈ కారణంగా మనస్థాపం చెంది వ్యాఖ్యలు చేసానంటూ వివరణ ఇచ్చారు.

వైఎస్ జగన్ ప్రకటన శుభపరిణామం

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: అధికారంలోకి రాగానే ఆర్యవైశ్యుల కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని వైఎస్సార్సీ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ పట్ల పలువురు ఆర్యవైశ్య సంఘాల నేతలు సంతోషం ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం వైఎస్ జగన్‌ను కోలగట్ల వీరభద్రస్వామి, వెల్లంపల్లి శ్రీనివాస్, గుబ్బా చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో పలువురు నేతలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. 2014 ఎన్నికల్లో ఆర్యవైశ్యులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి రాగానే మాటను నిలబెట్టుకోలేదన్నారు. కార్పోరేషన్ ఏర్పాటుచేస్తానంటూ జగన్ ప్రకటించడం శుభపరిణామమని ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వరరావు అన్నారు. నంధ్యాల ఎన్నికల్లో శిల్పామోహన్‌రెడ్డి ఓటు వేయడంద్వారా తమ స్పందనను తెలియజేస్తామన్నారు.

ఆ నాలుగురోజులు శ్రీవారి దర్శనానికి సిఫార్సులేఖలు స్వీకరించబోం

-12నుంచి 16వరకు విఐపి బ్రేక్ రద్దు



తిరుమల, ఆగస్టు 8, ప్రభాతవార్త: కలియుగవైకుంఠవాసుడు.. కోట్లాదిమందిభక్తుల ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరస్వామి నెలకొన్న ఏడుకొండలలో రానున్న శుక్రవారం నుంచి మంగళవారం వరకు వరుససెలవుల నేపథ్యంలో భక్తుల తాకిడి అధికంగా వుండేవీలుంది. ఈ కారణంగా శ్రీవారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తిరుమలకొండకు చేరుకునే అవకాశం వున్నందునటిటిడి ముందస్తుగా విఐపి బ్రేక్‌దర్శనాలను రద్దుచేసింది. పెరిగే భక్తుల రద్దీతో సామాన్యభక్తుల కనీస సౌకర్యాలు పొందడం కోసం అవస్థలు పడేపరిస్థితి వుంది. దీన్ని దృష్టిలో వుంచుకుని ఈనెల 12వతేదీ నుంచి వరుసగా నాలుగురోజులు సెలవులురావడంతో తిరుమలకు భక్తులరద్దీ పెరిగే సూచనలు వున్నాయి. ఈ నేపథ్యంలో 12వతేదీ నుంచి 15వతేదీ వరకు పూర్తిగా విఐపి బ్రేక్‌దర్శనాలు రద్దుచేయడం జరిగిందని జెఇవో శ్రీనివాసరాజు వెల్లడించారు. ఎటువంటి సిఫార్సులేఖలు కూడా స్వీకరించబోమని తెలిపారు. కేవలం ప్రొటోకాల్‌లోవున్న విఐపిలకు మాత్రమే పరిమితంగా దర్శనం కల్పిస్తామని జెఇవో శ్రీనివాసరాజు తెలిపారు.

చిద్గగనానందస్వామి ఆస్తులపై సిట్‌కు ఫిర్యాదు: మంత్రి అయ్యన్న

(విశాఖపట్నం) నర్సీపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త: నర్సీపట్నం చిద్గగనానంద మహర్షివారి ఆశ్రమానికి సంబంధించిన భూములను అన్యాక్రాంతమైనట్టు సిట్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఆశ్రమానికి న్యాయం చేయాలని కోరుతున్నట్టు రాష్ట్ర రోడ్ల భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నంలో గల ఆయన స్వగృహంలో మంగళవారం ఏర్పాటైన విలేకర్ల సమావేశంలో మాట్లా డారు. నర్సీపట్నం సమీపంలో గల చిద్గగనానంద ఆశ్రమానికి 1962 సంవత్సరంలో పెందుర్తికి చెం దిన సరగడం అప్పన్న దానపట్టా నెంబరు 2158/62 ఆశ్రమపేరున రిజిష్టర్ చేయడం జరిగిం దని మరలా 1933లో సరగడం అప్పన్న 22.12.1973లో వీలునామా నెంబరు 163/1973 లతో 4ఎకరాల భూమిని దానంచేయడం దానిపై వచ్చే ఆదాయాన్ని ఆశ్రమానికి చెందేటట్టుగా రిజిస్ట్రేషన్‌ద్వారా వీలునామా రాయడం జరిగిందని అయ్యన్న చెప్పారు. అంతేగాకుండా పెందుర్తి గ్రామంలో పట్టా నెంబరు 2699 ఇనాం మెట్టసర్వే 140/2 లోగల 15సెంట్ల భూమిలోవున్న పెంకు టిల్లు నిర్మించి గగనానందస్వామి ఆశ్రమానికి ఆ యన నిర్మించడం జరిగింది. కాలక్రమేణ ఆ భూమి ని చదునుచేసి సరగడం నారాయణమ్మ, భాగ్యలక్ష్మీ, అప్పలనాయుడు ఆ భూమిని ఇతరు కుల అమ్మివేయడం, ప్లాట్ల నిర్మాణం భవనాల నిర్మాణం చేపట్టడం జరిగిందని అయ్యన్న చెప్పారు. దీనిపై ఆశ్రమానికి చెందిన ఒక వ్యక్తి తమకు తెలియజేయడంతో దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఆశ్రమానికి న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్‌కు, సిట్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని అయ్యన్న చెప్పారు. దీనిపై పూర్తి విచారణ చేపట్టి ఆశ్రమానికి న్యాయం చేకూర్చుగలరని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. విశాఖలో జరిగిన భూకుంబ కోణాలకు సంబంధించి తమకు సంతృప్తి కలిగి న్యా యం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిజాయితీగల అధికారి సిట్‌లో వుండటంతో ఫిర్యాదులపై శరవేగంతో విచారణ జరుగుతుందని ఆయనన్నారు.

రానున్న రోజుల్లో విశాఖలో భూ ఆక్రమణ చేపట్టడానికి భయపడే విధంగా రికార్డును సిద్ధమవుతున్నట్టు అయ్యన్న చెప్పారు. ఇతర జిల్లాలకు చెందిన కొంతమంది విశాఖ వచ్చి ఇక్కడ సెటిల్మెంట్ చేయడం దారుణమని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకుంటారని ఆయనన్నారు.

జన్మభూమి కమిటీలు మార్పు

జన్మభూమి కమిటీల్లో త్వరలో మార్పులు చేయడం జరుగుతుందని అయ్యన్న అన్నారు. ప్రభుత్వ నిబం ధనల ప్రకారం జన్మభూమి కమిటీల్లో సర్పంచ్, ఎంపిటిసి, పంచాయతీ కార్యదర్శి ఈ ముగ్గురు కూడా సభ్యులుగా వుంటారని మరో ఇద్దరు మహి ళలు, ఇద్దరు సోషల్ వర్కర్లుమాత్రం నియమిం చడం జరుగుతుందని వీరు గతంలో సక్రమంగా పనిచేస్తే తిరిగివారినే నియమించనున్నట్టు చెప్పారు.

నామినేషన్ల పోస్టుల భర్తీ

జిల్లాలో రానున్న రోజుల్లో టిడిపి పార్టీకి చెందిన సుమారు 40-50మంది వరకు నామినేషన్ పోస్టులు నియమించనున్నట్టు అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. గిరిజన కార్పొరేషన్, గ్రంథాలయ, సింహాచల దేవస్థానంతోపాటు మరికొన్ని వాటికి సభ్యులుగా టిడిపి పార్టీకి ఎన్నో ఏళ్లగా పనిచేస్తున్న వారిని గుర్తించి నామినేట్ చేయడం జరుగుతుందన్నారు.

రోడ్లు అభివృద్ధికి నిధులు కేటాయింపు

నర్సీపట్నంలో ప్రధాన రోడ్డు అభివృద్ధి చేయడానికి సుమారు 140 కోట్ల రూపాయలు మంజూరైనట్టు మీడియాకు అయ్యన్న చెప్పారు. పట్టణ శరవేగంతో అభివృద్ధి చెందడంవల్ల రోడ్లు విడల్పు అనివార్యమని వంద అడుగుల వరకు రోడ్డు నిర్మించడం జరుగుతుందని దీనికిగాను 120 కోట్ల రూపాయలు నష్టపరిహారానికిగాను మరో 20 కోట్ల రూపాయలు రోడ్డు నిర్మాణానికి ఖర్చు చేయడానికి విలేకర్ల సమావేశంలో చెప్పారు.

భూమా హయాంలోనే రూ.380 కోట్ల పనులకు జీఓలు జారీ

- 50 వేల ఓట్లకు పైగా మెజార్టీతో టిడిపి గెలుపు

- సాంప్రదాయాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న వైఎస్సార్సీ: మంత్రి కాలవ

గుత్తి, ఆగస్టు 8, ప్రభాతవార్త: దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ఉన్నప్పుడే నంద్యాల నియోజకవర్గం అభివృద్ధికి 380 కోట్ల అభివృద్ధి పనులకు ప్రభుత్వం జీఓ జారీచేసిందని రాష్ట్ర గృహనిర్మాణశాఖ, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. పరిపాలనాపరంగా మరో 200 కోట్ల రూపాయలమేర అభి వృద్ధి పనులు చేపట్టామన్నారు. అయితే కేవలం ఉప ఎన్నిక దృష్టిలో వుంచుకుని తాము నియోజకవర్గానికి వందల కోట్లు వ్యయం చేసు న్నామని ప్రతిపక్ష వైఎస్ఆర్ దుష్ప్రచారం చేస్తోందని ఆయన దుయ్య బట్టారు. అనంతపురం జిల్లా గుత్తిలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూమాబ్రహ్మనందరెడ్డి 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాం క్షించగా ప్రజలు అంతకుమించి భారీ మెజార్టీతో గెలిపించేం దుకు నంద్యాల ప్రజలు సంకల్పించారని ఆయన పేర్కొన్నారు. సాం ప్రదాయలకు భిన్నంగా వైఎస్సార్సీ వ్యవహరిస్తోందన్నారు. నియో జకవర్గంలో ఎమ్మెల్యే మృతి చెందితే వారి కుటుంబసభ్యులకే ప్రాధాన్యత ఇచ్చి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు వ్యవహరించాల్సిన వైకాపా అందుకు తిలోదకాలు ఇచ్చిందన్నారు. గతంలో పులివెందు లలో వైఎస్ విజయమ్మ, ఆళ్లగడ్డలో శోభానాగిరెడ్డి స్థానంలో భూమా అఖిలప్రియ ఏకగ్రీవం కావడానికి తమ పార్టీ ఆయా స్థానాల్లో అభ్యర్థులు బరిలో వుంచలేదని వారి గెలుపుకు టిడిపి సహకరిం చిందని ఆయన గుర్తు చేశారు. 1992లో అప్పటి ఎమ్మెల్యే భూమా వీరశేఖర్‌రెడ్డి మరణంతో ఆయన వారసునిగా భూమా నాగిరెడ్డి రాజ కీయాల్లోకి వచ్చారని ఆయన వారసునిగా ప్రస్తుతం భూమా బ్రహ్మనందారెడ్డి ఎన్నికల బరిలో వున్నప్పటికి వైకాపా సాంప్రదాయాన్ని విస్మరించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.26 లక్షల పక్కా గృహాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని అందులో భాగంగానే నంద్యాలలో 13 వేల గృహాలను నిర్మిస్తున్నామని ఇందులో ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని ఆయన స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియపట్ల వైఎస్సార్సీ ఎమ్మెల్యే రోజాచేసిన నుచిత వ్యాఖ్యలను తాము ఆమె విజ్ఞతకే వదిలివేస్తున్నామని ఆయన అంటూ శోభా నాగిరెడ్డికి ఎమ్మెల్యే రోజు సమకాలికురాలన్న అంశాన్ని ఆమె గుర్తుం చుకోవాలని హితవు పలికారు. అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఖచ్చితంగా ఎ క్యాటగిరి కింద ట్రిబుల్‌బెడ్ గృహాలు నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇవి ఎన్నికల హామీయేనా అని విలేకరుల ప్రశ్నించగా తప్పకుండా అమలు చేసి చూపుతామని జర్నలిస్టులు ఆందోళనపడాల్సిన అవసరం లేదని ఆయన తెలియచేశారు. తాము అధికారంలోకి వున్నప్పటికి కేవలం కొంత మంది ఎమ్మెల్యేలు భూమా కుటుంబానికి సాన్నిహిత్యం కలిగిన మంత్రులు మాత్రమే ప్రచారం చేస్తున్నామని అయితే వైకాపా ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ నుండి 150 మందికిపైగా నాయకులు, ఎమ్మెల్యేలతో ఆర్భాటంగా ప్రచారం చేస్తు న్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఏది ఏమైనప్పటికి నంద్యా లలో టిడిపి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్య దర్శి వెంకటశివుడుయాదవ్, ఆదినారాయణ, రవితేజ, నారా యణస్వామి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం: డిప్యూటీ సీఎం మహమూద్ అలీ



మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ గిరిజనుల దినోత్సవసభలో మాట్లాడుతున్న మహమూద్ అలీ. చిత్రంలో హోంమంత్రి నాయిని, రమణాచారి, జి.శంకర్‌నాయక్, ఎస్వీ తదితరులు

● వైభవంగా ప్రపంచ గిరిజనుల దినోత్సవం

● కొమరంభీమ్ అవార్డుల ప్రదానం

హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 8, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా వారి సంక్షేమానికి ఎన్నో పథకాలను ఏర్పాటు చేయడమే కాక ప్రస్తుతమున్న రిజర్వే షన్లను పెంచేదిశగా కృషిచేస్తుందని డిప్యూటీ సిఎం మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. అలాగే బంజారా హిల్స్‌లో గిరిజన భవన్‌కు స్థలం, భవన నిర్మాణానికి తమవంతు కృషిచేస్తామన్నారు. తెలం గాణ గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం, తెలంగాణభాషా సాంస్కృతికశాఖ, పర్యాటకశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజనుల దినోత్సవాన్ని పురస్కారించుకొని మంగళవారం ఉదయం రవీంద్రభారతిలోని కొమరంభీమ్ అవార్డుల ప్రదానోత్సవం, గిరిజన సాంస్కృతిక సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డిప్యూటీ సిఎం మహమూద్ అలీ, హోంమంత్రి మంత్రి నాయిని నర్సింహారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య ఎస్.వి.సత్యనారాయణ, విశిష్ట అతిథులుగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ ఎ.వెంకటేశ్వరరెడ్డి, గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ లక్ష్మణ్, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, జయరామ్‌స్వామి తదితరులు పాల్గొన్న కార్యక్రమానికి తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షుడు జి.శంకర్ నాయక్ సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లు చట్టపరంగా తప్పక కల్పిస్తామని తెలిపారు. ఎస్‌సి, ఎస్టీ, బిసి, మైనార్టీలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ గిరిజనులు బాగా చదువుకొని ఉన్నతవిద్యను అభ్యసించి తమ సంస్కృతి, సాంస్కృతిక విలు వలను కాపాడుకోవాలన్నారు. ఎస్వీ సత్య నారాయణ మాట్లాడుతూ మానవజాతి నిర్మాతలు ఆదివాసులేనన్నారు. జల్, జంగిల్, జమీన్ పరిరక్షకులు మీరేనని కొనియాడారు. జి.శంకర్ నాయక్ తన అధ్యక్షోపన్యాసంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధరంగాల్లో పేరుప్రఖ్యాతలు గాంచిన గిరిజనజాతి, సంస్కృతి, సంప్రదాయాలను, ఆత్మ గౌరవాన్ని కాపాడుతున్న నిష్ణాతులను కొమరంభీమ్ అవార్డులతో సత్కరించుకోవడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజనుల సర్వతో ముఖాభివృద్ధికి చేస్తున్న కృషిని, ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాలను మరువలేమని, బంగారు తెలంగాణ నిర్మాణంలో తమవంతు భాగస్వామ్యం తప్పక ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సభ ఆమోదించిన 18 అంశాలతో కూడిన తీర్మానాన్ని ప్రభుత్వానికి సమర్పించారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా ఆయారంగాల్లో నిష్ణాతులను ఘనంగా సత్కరించి కొమురంభీమ్ పురస్కారాలను ప్రదానం చేశారు. గిరిజన సాంస్కృతిక సంబరాల్లో భాగంగా గిరిజన కళాప్రదర్శనలు కొమ్ముకోయ, గుస్సాడి, దిమ్సా, బంజారా, కోలామ్, ఎరుకల, చెంచు, రేలా పాటల నృత్యం, తీజ్ డోలీలు నృత్యం తదితర గిరిజన తెగల నృత్యాలతో రవీంద్రభారతిని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో అశ్విని, రాజునాయక్, బిక్షపతినాయక్, దేవునాయక్, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ కేసులో మీ పరిధి ఎంతో వారం రోజుల్లో చెప్పండి

ఆబ్కారీ శాఖకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన మాదకద్రవ్యాల మాఫియా వ్యవహారంలో దర్యాప్తు చేస్తున్న అబ్కారీ శాఖకు అధికారికంగా వున్న పరిధి ఏమిటో చెప్పాలని హైకోర్టు ఆ శాఖను ఆదేశించింది. ఈ వ్యవహారంపై తెలుగుదేశం నేత రేవంత రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం విచారించిన హైకోర్టు ఈ మేరకు అబ్కారీ శాఖకు ఆదేశాలు జారీ చేస్తూ వారం రోజుల్లో దీనిపై సమాధానం చెప్పాలని కోరింది. డ్రగ్స్ మాఫియా వ్యవహారంలో అబ్కారీశాఖ ఏర్పాటు చేసిన సిట్‌విచారణ సవ్యంగా లేదని రేవంత్ రెడ్డి తరపు న్యాయవాది రచనా రెడ్డి హైకోర్టుకు నివేదించారు. అబ్కారీ శాఖకు మాదక ద్రవ్యాలతో పాటు మత్తు మందులను నివారించే అధికారం వున్నా నిందితులను ప్రాసిక్యూషన్ చేసే అధికారం లేదని ఆమె తెలిపారు. ఇతర రాష్ట్రాలు, వేరే దేశాల్లో విచారణ చేబట్టలేదని ఆమె హైకోర్టుకు తెలిపారు. అబ్కారీ శాఖకు ఈ అంశాలలో పరిమితంగానే అధికారాలు వుండడంతో డ్రగ్స్ మాఫియా వ్యవహారంపై విచా రణ సిబిఐ చేత దర్యాప్తు చేయించాలని ఆమె కోరారు. అయితే ఈ వాదనలతో ప్రభుత్వ న్యాయవాది శరత్ విబేధించారు. ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ కే సులను విచారించే అధికారం అబ్కారీ శాఖకు వుందని, ఇందులో ఎవరికి ఎలాంటి అనుమానాలు వున్నా చట్టాలను పరిశీలించుకోవచ్చని ఆయన తెలిపారు. ఇ రు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ఏ చట్టం ప్రకారం, ఎవరిని ఎంత మేరకు విచారించే అధికారం అబ్కారీ శాఖ ఏర్పాటు చేసిన సిట్‌కు వుందో వారం రోజు ల్లో తెలపాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.

పొన్నం ప్రభాకర్ దీక్ష భగ్నం

- వేకువజామున ఆస్పత్రికి తరలించిన పోలీసులు

- కోదండరామ్, ఎమ్మెల్యే సంపత్ పరామర్శ



మంగళవారం దీక్షా స్థలి నుంచి పొన్నంను పోలీసులు అరెస్టు చేసి తీసుకువెళ్తున్న దృశ్యం

ప్రభాతవార్త ప్రతినిధి / కరీంనగర్

ప్రభుత్వ మెడికల్ కళాశాల సిఎం హామీని అమలుపరచాలని మూడురోజులపాటుగా కొనసాగుతున్న మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరాహారదీక్షను మంగళవారం వేకువజామున 4.50 గంటలకు పోలీసులు భగ్నం చేసారు. ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ఐసియులో చేర్పించారు. ఉదయం 10 గంటల వరకు వైద్యులకు సహకరించని పొన్నం ప్రభాకర్ టిపిసిసి చీఫ్ ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డితో మంతనాలు జరిపిన తర్వాత ఫ్లూయిడ్స్ ఎక్కించేందుకు ఒప్పుకున్నారు. పొన్నం అరెస్టు విషయం దావాలనంలా వ్యాపించడంతో ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల రాస్తారోఖోలు, దిష్టిబొమ్మల దహనం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పలువురు అభిమానులు కాంగ్రెస్ క్యాడర్ ఆస్పత్రికి తరలివచ్చి పొన్నం ఆరోగ్య పరిస్థితి వాకబుచేసారు. మూడు రోజులుగా మంచినీరు కూడా సేవించక పోవడంతో కిడ్నీల పనితీరు దెబ్బ తింటుందని వైద్యులు ఆందోళన చెంది ఆ దిశగా చికిత్స ప్రారంభించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల సాధించి తీరుతానని మంగళవారం సాయంత్రం ఆస్పత్రిలోనే పొన్నం ప్రభాకర్ ప్రకటన చేసారు. జెఎసి ఛైర్మన్ కోదండరాం పొన్నంను పరామర్శించిన అనంతరం 1999 నుండే ఇక్కడ డిమాండ్ ఉందని ఎమర్జెన్సీ కేసులను వరంగల్ లోని ఎంజిఎం కు పంపిస్తున్నారని పలువురి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నందున కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్‌కళాశాల ఆవశ్యకత ఉందన్నారు. ఎమ్మెల్యే సంపత్‌కుమార్ పొన్నంను పరా మర్శించారు. డిసిసి అధ్యక్షుడు కె.మృత్యుంజయం పొన్నం దీక్షకొనసాగింపుపై క్యాడర్‌తోచర్చలు జరుపుతున్నారు.

స్వాతంత్ర్య దిన వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు



♦ జిల్లాలు సాధించిన అభివృద్ధిపై ప్రసంగాలు రూపొందించండి ♦ బతుకమ్మ చీరలపై కార్యాచరణ సిద్ధం చేయండి

♦ హరితహారం అమలులో కలెక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగులే ఛాంపియన్లు ♦ కలెక్టర్‌లతో చీఫ్ సెక్రటరీ ఎస్.పి.సింగ్ విడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాల్లో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శి ఎస్.పి.సింగ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, మిషన్ భగీరథ, హరితహారం, బతుకమ్మ చీరల పంపిణీ, రెవెన్యూ భూరికార్డుల ప్రక్షాళన తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పి.సింగ్ మాట్లాడుతూ జిల్లాల్లో ఈనెల 15వ తేదిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌లకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు జిల్లాలు సాధించిన అభివృద్ధిపై ప్రసంగాలు రూపొందించుకోవాలన్నారు. బతుకమ్మ పండగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 90లక్షల చీరలు పంపిణీ చేయనున్నందున గ్రామాల వారీగా తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని, మహిళలకు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దీనికిగానూ జిల్లా, మండల, గ్రామ స్థాయిలో నోడల్ అధికారులను గుర్తించి, టీమ్‌లను ఏర్పాటు చేసి అర్హులైన మహిళలకు చీరల పంపిణీకై చర్యలు తీసుకోవాలన్నారు. బతుకమ్మ చీరలను భద్రతపరడానికి అవసరమైన గోడౌన్‌లను జిల్లా స్థాయిలో ఎంపిక చేసుకోవాలని కలెక్టర్‌లను సూచించారు. సెప్టెంబర్ 20 నుంచి బతుకమ్మ పండగ ప్రారంభమవుతుందని, పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకోవాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై ప్రత్యేక సమీక్షలు నిర్వహించాలని, వచ్చిన దరఖాస్తులను సంబంధిత తహశీల్దార్‌లు తనిఖీలు వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. రెవెన్యూ భూమి రికార్డుల ప్రక్షాళనకు సంబంధించి తదుపరి సమావేశంలో ప్రత్యేకంగా సమీక్ష చేయనున్నట్లు, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా, వాస్తవ పరిస్థితుల ఆధారంగా రికర్డులను రూపొందించాలన్నారు. అర్హులైన రైతులకు ప్రభుత్వం అందించబోయే సబ్సిడీ చేరాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జిల్లాలో కొత్త బోర్లు తవ్వడానికి అనుమతి ఇవ్వవద్దని కలెక్టర్‌లకు సూచించారు.

రేపటి సమాజానికి ఆరోగ్యకరమైన మంచి భవిష్యత్తును, వాతావరణాన్ని ఇవ్వాలన్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలోంచి పుట్టిందే తెలంగాణకు హరితహారం పథకమన్నారు. రాష్ట్రాన్ని ఆకుపచ్చని తెలంగాణగా మార్చాలన్న సంకల్పంతో సమాజంలోని ప్రతి ఒక్కరికి బాధ్యత ఉందన్నారు. హరితహారం పథకంపై సమీక్షించిన ఆయన ఇప్పటి వరకు నాటిని మొక్కలు, వాటి పరిస్థితులు, జియో ట్యాగింగ్, గ్రీన్ బ్రిగేడ్‌ల ఏర్పాటుపై జిల్లాల వారీగా పురోగతిని కలెక్టర్‌ల నుంచి అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల్లో మొక్కల రక్షణ కోసం తీసుకున్న చర్యలను ఆరా తీసారు. మరోమూడు నాలుగు రోజుల్లో మళ్లీ వర్షాలు పడే అవకాశం ఉందని, ఈనేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు లేనప్పుడు మొక్కల టార్గెట్ పూర్తిచేయాలన్న ఆందోళన వద్దని, నాటిన మొక్కలను ఏ మేరకు రక్షించుకుంటున్నామన్న దానిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రహదారుల భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి సునీల్‌శర్మ మాట్లాడుతూ రవాణశాఖతో పాటు రోడ్లు భవనాలు, ఆర్టీసి సిబ్బంది హరితహారంలో పాల్గొనేందుకు అర్బన్ పార్కుల లాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉన్నామన్నారు. అవసరం మేరకు సిబ్బందిని, బస్సులను వాడుకోవాలని కోరారు. హైదరాబాద్-వరంగల్, హైదరాబాద్-ఆదిలాబాద్-నాగ్‌పూర్ జాతీయ రహదారి వెంట ప్లాంటేషన్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. నిజామబాద్-జగదల్‌పూర్, హైదరాబాద్-పూణే, హైదరాబాద్-వరంగల్-భూపాల్‌పల్లి, హైదరాబాద్-అమన్‌గల్-అచ్చంపేట రహదారుల వెంట గ్రీనరీ పనులను అటవీశాఖ సహకారంతో చేపడుతున్నట్లు వెల్లడించారు. కాళేశ్వరం పర్యటనలో భాగంగా ఇటీవలం ఐఎఎస్ అధికారులు రాజీవ్ రహదారి వెంట పర్యటించారని, ఎవెన్యూ ప్లాంటేషన్ అద్భుంతంగా ఉందని అందరూ మెచ్చుకున్నట్లు తెలిపారు.

ట్రీ గార్డులను దొంగలిస్తే కేసులు పెట్టి...జైల్లో వేయండి: హోంశాఖ ముఖ్యకార్యదర్శికి సిఎస్ ఆదేశం

హరితహారం, ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా నాటిన మొక్కలను రక్షించేందుకు ఏర్పాటు చేసిన ట్రీ గార్డులు పలు ప్రాంతాల్లో చోరికి గురికావడంపై వీడియో కాన్ఫరెన్సులో ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఇలాంటి వాటిపై కఠినంగా ఉండాలని సిఎస్ ఆదేశించారు. ట్రీ గార్డులను దొంగిలించే వారిపై కఠినంగా ఉండాలని, కేసులు నమోదు చేసి జైల్లో వేస్తే మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కావన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని హోంశాఖముఖ్యకార్యదర్శి రాజీవ్ త్రివేదిని ఆదేశించారు. మొక్కలు నాటడం, నాటిన ప్రాంతాలను జియోట్యాగింగ్ చేయడం, వీటైనన్ని గ్రీన్ బ్రిగేడ్‌లను ఏర్పాటు చేసి మొక్కల రక్షణ కోసం భాగస్వామ్యం చేయడం అనే మూడు ప్రధాన అంశాలుగా కలెక్టర్లు పనిచేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న అర్బన్ పార్కులు, స్మృతి వనాలకు మంచి పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమాలను కొనసాగించాలని సిఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిఏడి ముఖ్యకార్యదర్శి అదర్‌సిన్హా, రవాణాశాఖ ముఖ్యకార్యదర్శి సునిల్‌శర్మ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి రాజీవ్ త్రివేది, అటవీశాఖ ముఖ్యకార్యదర్శి రజత్‌కుమార్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి అశోక్‌కుమార్, ఆర్థికశాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి బి.మహేష్‌దత్‌ఎక్కా, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చంద్రవదన్, చేనేత జౌళి శాఖ డైరక్టర్ శైలజారామయ్యర్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ నీతుకుమారి ప్రసాద్, పి.సి.సి.ఎఫ్ పి.కె.ఝా, అదనపు అటవీ సంరక్షణ అధికారి ఆర్‌ఎం దోబ్రియల్, సింగరేణి ఏజిఎం వివేక్‌బాబు, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ అధికారులు పాల్గొన్నారు.

పొన్నం దీక్ష భగ్నం నిర్బంధానికి పరాకాష్ట

- మెడికల్ కాలేజీపై మాట్లాడరెందుకు?: ఉత్తమ్

- అంతా చేసి ఇప్పుడు పరామర్శా? కెటిఆర్‌పై మల్లు రవి మండిపాటు

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: మెడికల్‌కాలేజ్ సాధనకోసం ప్రజాస్వామ్య పద్దతిలో ఆమరణదీక్ష చేస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్‌ను ప్రభుత్వం అరెస్టు ఈ పాలకుల నిర్బంధకాండకు పరాకాష్ట అని పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. ముఖ్యమంత్రి గతంలో ప్రకటించిన విధంగా మెడికల్‌కాలేజీని ఏర్పాటు చేయాలని పొన్నం దీక్ష రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగమన్నారు. మంజూరైన కాలేజీని ఏర్పాటు చేయకుండా సిఎం మాటతప్పి ఉద్యమిస్తే అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. సిరిసిల్లలో ఈ పాలకుల దాష్టికానికి బలైన దళితులను పరామర్శించి వారికి భరోసా ఇవ్వడానికి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ వస్తే ఆమె సభకు అనుమతి ఇవ్వకుండా వేలాది పోలీసులతో నిర్బంధం అమలు చేశారని అన్నారు. నేడు పొన్నం ప్రభాకర్‌ను బలవంతంగా అరెస్టుచేసి దీక్షభగ్నం చేశారని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని, కేవలం నిర్బంధం అమలవుతోందని ఉత్తమ్ ఆరోపించారు.

దొంగలు పడ్డ ఆరునెలలకు కుక్కలు మొరిగినట్లు: మల్లు రవి

సిరిసిల్ల దళితులపై పోలీసుల దాడులతో చిత్రహింసలకు గురి చేసి ప్రాణాలను హరిస్తూ మరోవైపు పోలీసుల మద్దతుతో కెటిఆర్ వేములవాడలో దొంగచాటుగా బాదితదళితులను పరామర్శించి నక్క వినయాలు ప్రదర్శిస్తున్నారని పిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి విమర్శించారు. ఆయన వ్యవహారం చూస్తుంటే దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు దళితులపై దాడులు జరిగి వారిపై చిత్రహింసలకు గురి చేశాక ఇప్పుడు వచ్చి వారికి న్యాయం చేస్తామని కెటిఆర్ అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. ఓట్లు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ప్రజల బాధలకంటే అక్రమంగా వచ్చే సంపాధనకు ప్రాధాన్యత ఇచ్చి నేడుదొంగ ఏడుపులు ఏడుస్తున్నారని ఆయన విమర్శించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంకోసం ఆందోళనలు: రత్నాకర్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇందుకోసం మున్సిపాలిటీలోని కార్మిక సంఘాలన్ని జేఏసీగా ఏర్పడి ఆందోళనల నిర్వహణకు సిద్ధం కావాలని ఎఐటీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్‌రావు పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు కనీస వేతనాల పెంపునకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఉద్యమాలు చేపట్టాలన్నారు. నగరంలోని ఎఐటీయుసీ ప్రధాన కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారంపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉజ్జిని రత్నాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో పనిచేస్తు న్న కార్మికులకు 10వ వేతన పరిధిమేరకు జీతాలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు వేతనాల పెంపు, కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ తదితర డిమాండ్లతో 2015లో కార్మికులు చేసిన సమ్మెకు స్పందించిన ప్రభుత్వం త్వరలోనే జీతాలను పెంచడంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చిందని తెలిపారు. దీనిపై అధ్యయనానికి ఒక కమిటీనికూడా ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదికను అందించిన హైదరాబాద్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే జీతాలను పెంచిన ప్రభుత్వం మిగతాకార్మికులకు పెంచలేదని తెలిపారు. తమ ఆందోళనలో భాగంగా ఈనెల 29, 30వ తేదీలలో రెండు రోజులపాటు టోకెన్ సమ్మెను నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా అన్ని మున్సిపాలిటీలలో ధర్నాలు, ప్రదర్శనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని వినతి పత్రా లను ద్వారా అధికారులకు ముందుగానే తెలియ జేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఐటీ యుసీ, మున్సిపల్ యూనియన్ నేతలు ఎస్. విలాస్, పి.శ్రీనివాస్, ఎం.రామోహ్మాన్ పాల్గొన్నారు.

అభివృద్ధిపై తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా..

- అవసరమైతే దీనిపైచర్చకుకూడాసిద్ధం
- కుసంస్కారంగా మాట్లాడడం సిఎంకు తగనిది
- రాజకీయంగా ఎదుర్కోలేకే ఎదురుదాడి
- సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన సురవరం



హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: తెలంగాణ అభివృద్ధికి సంబంధించి తాను లేవనెత్తిన అంశాలను దాటవేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి ఖండించారు. తాను చేసిన వ్యాఖ్యల్లో అవాస్తవాలుంటే సరిచేసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని సురవరం తెలిపారు. ఆగస్టు 1వ తేదీన సీపీఐ రాష్ట్ర కమిటీ సామాజిక న్యాయం - రాష్ట్ర సమగ్రాభివృద్ధి అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో తాను చే సిన ప్రతి విమర్శపై తనకు స్పష్టత ఉందన్నారు. వాటికి కట్టుబడి ఉన్నానని... అవసరమైతే దీనిపై చర్యకు కూడా సిద్ధమని సురవరం సవాల్ చేశారు. తాను వ్యక్తిగత దాడికి దిగలేదని. కుంసస్కారపు మాటలు మాట్లాడలేదని, ముఖ్యమంత్రి, ప్రభుత్వ వైఫల్యాలను రాజకీయంగా ఎత్తిచూపామని, ప్రతిపక్ష పార్టీగా ఇది తమ హక్కన్నారు. ఈ అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడం కూడా తమ బాధ్యతన్నారు. తాము లేవనెత్తిన అంశాలకు సమాధానం చె ప్పడం మీ బాధ్యతకాదాని ప్రశ్నించారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌లపై ఒంటి కాలిమీద లేస్తున్న సీఎం కేసీఆర్ వినయంగా ఉండమని కేంద్రం చెప్పితే సాగిలపడాల్సిన అవసరమేమిటని నిలదీశారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలు న చ్చకపోవచ్చు, కొన్ని మింగుడు పడకపోవచ్చు కూడా కానీ ప్రజాస్వామ్యంలో ఇది సర్వ సాధారణమన్నారు. రాజకీయ విమర్శలు అనివార్యమన్నారు. రాజకీయ సమాధాలు లేనప్పుడు చేసేది వ్యక్తిగత దాడులు, కుసంస్కారపు బా షనేనన్నారు. ఇదీ సీఎంగా మీ విలువను పెంచకపోగా మరింత తగ్గిసుందన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని, తమకు వస్తుందనే భ్రమ కూడా తమకు వస్తుందని లేదన్నారు. ప్రతి విమర్శలో రాజకీయ సంస్కారం చేరువ కావాలని ఆకాక్షంచారు. ఈ మేరకు మంగళవారం సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. తాను లెవనెత్తిన అంశాల్లో కొన్నింటిని ఈ లేఖలో ప్రస్తావించారు. ఇందులో ప్రధానంగా భూసంస్కరణల ఊసెత్తకుండా ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి వాగ్దానమేమైంది, పేదలకు ఇస్తామన్న డబుల్ బెడ్‌రూమ్ పథకం ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. మద్యపానం వల్ల ఆదాయం పేదల ఆరోగ్యాన్ని బలిగొనడం వాస్తవం కాదన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య, వృత్తి కళాశాలలు, యూనివర్శిటీల ప్రైవేటుకరణ రాష్ట్రంలో సాగడం లేదని నిలదన్నారు. చేసిన వాగ్దానాల అమలుకు ఆర్థిక సమస్య అడ్డంకిగా మారినప్పుడు కొత్త సచివాలయం, శాసనసభ మందిరాలు, నూతన కార్యాలయాలు, నూతన నివాస కట్టడాలకు డబ్బులెక్కడివని ప్రశ్నించినట్లు లేఖలో పేర్కొన్నారు. సమ్మెలు, ఆందోళనలు, ధర్నాలు ప్రజాస్వామ్యంలో భాగమని, వీటికి ప్రభుత్వమెందుకు భయపడుతున్నదన్నారు. ధర్నా చౌక్ ఎత్తివేతకు కారణమేమిటన్నారు. రాష్ట్ర ప్రగతి పట్ల కేంద్రం, రాష్ట్రం ప్రకటిస్తున్న లెక్కల్లో తేడాలున్నాయన్నారు. ముఖ్యమంత్రిగా ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులకు ఎందుకు అందుబాటులో ఉండడం లేదని ప్రశ్నించినట్లు చెప్పారు. ప్రజాస్వామ్యమంటే ఐదేళ్లకోకసారి జరిగే ఎన్నికలే కాదని ప్రజా సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తులు, ఆందోళనలు, పోరాటాలు కూడా మార్గమేనన్నారు. రైతుల రుణమాఫీ ఇంకా పూర్తిగా జరగలేదన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు నష్టపరిహారం గాలిమేటలేనా ప్రశ్నించినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన వివిధ రాజకీయ పార్టీల, సబ్బండ వర్గాల ఉమ్మడి పోరాటాల ఫలితమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు ప్రభుత్వం జవాబుదారీతనంగా ఉండాలన్నారు. దేవుళ్ల, పండుగలు, పబ్బాల పేరుతో ప్రభుత్వ సోమ్మును ఉదా రంగా ఖర్చు చేస్తున్నారని. ఇది సెక్యూలర్ రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. రాష్ట్రంలో ఏక వ్యక్తి నియంతృత్వ పాలన సాగుతు ందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పెరుగుతున్నదని, సాగు, తాగు నీటి ప్రాజెక్టులలో పెరుగుతున్న ఖర్చులే ఇందుకు నిదర్శమన్నారు. వీటికి సమాధానం చెప్పని సీఎం సంస్కార హీనంగా మాట్లాడడం సరికాదన్నారు.

పొన్నం దీక్ష భగ్నం దారుణం: సిఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: న్యాయ వ్యవస్థను తప్పు పట్టే విధంగా సిఎం కెసిఆర్ వ్యాఖ్యలు ఉన్నాయని సిఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిఎం వ్యాఖ్యలు కోర్టు దిక్కారమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వారు కోర్టుకు వెళ్లడం వల్లే ప్రాజెక్టులు ఆగుతున్నాయనే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కోర్టులకు వెళ్లడమే తప్పనే విధంగా కెసిఆర్ మాట్లాడుతున్నారని విమిర్శంచారు. న్యాయం కోసం కోర్టుకు వెళ్లడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. నాడు జిఎస్‌టి అద్భుతం అని పొగిడినపుడు కెసిఆర్ నష్టం గురించి తెలియదా అని ప్రశ్నించారు. జిఎస్టీని సమర్థించింది కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు. తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు కెసిఆర్ జిఎస్టీపై కోర్టుకు వెళతానంటున్నారని విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల అన్నారంలకు ఉపయోగిస్తున్న రివర్స్ పంపింగ్ విధానాన్ని ఎస్‌ఆర్‌ఎస్‌పి వరకు కొనసాగించాలన్నారు. కాళేశ్వరం నుంచి రివర్స్ పంపింగ్‌తో తరలించడం ద్వారా వరద సీజన్‌లో విద్యుత్ ఉత్పత్తి కూడా కలిసి వస్తుందన్నారు. దీని ద్వారా 50కిలోమీటర్ల కాలువ నిర్మాణం, అదనంగా రెండు లిఫ్ట్‌ల భారం కూడా తగ్గుతుందన్నారు. గోదావరి ద్వారా రివర్స్ పంపింగ్‌ను అమలు చేస్తే కేంద్ర నిధులు కూడా వస్తాయని తెలిపారు. ప్రభుత్వం భేషజాలకు పోవద్దు ఖజానాకు భారం పడకుండా ప్రజలకు లబ్ధి చేర్చడమే ముఖ్యమని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. కడెంకు దిగువన మరో ప్రాజెక్టు నిర్మిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని జీవన్‌రెడ్డి వెల్లడించారు. పొన్నం దీక్షను భగ్నం చేయడం అప్రజాస్వామికమని అన్నారు. సిఎం ఇచ్చినహామీ నిలబెట్టుకోవాలని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ దీక్ష చేస్తే ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యం చేయించడం దారుణమన్నారు. కరీంనగర్‌కు మెడికల్ కాలేజీ ఇస్తామన్న కెసిఆర్ మాట తప్పారని విమర్శించారు.

డీఫార్మసీలో మిగిలిన 595 సీట్లు!

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: రాష్ట్రంలోని 15 ప్రభుత్వ, ప్రైవేటు డిఫార్మసీ కాలేజీల్లో మొత్తం కన్వీనర్ కోటా సీట్లు 830 ఉండగా.. మొదటి విడతలో 235 సీట్లను కేటాయించగా.. ఇంకా 595 సీట్లు మిగిలి ఉన్నాయి. ఈకోర్సులో అడ్మిషన్లను ఈనెల 4 నుంచి 8 వరకు ఫస్టుఫేస్‌ను చేపట్టారు. ఇందుకు 394 అభ్యర్థులు క్యాలిఫై కాగా 246 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరైనారు. 236 మంది వెబ్‌ఆప్షన్లు పెట్టు కున్నారు. కాగా రాష్ట్రంలో 10 ప్రభుత్వ డీఫార్మసీ కాలేజీల్లో 590 సీట్లు ఉండగా..101 సీట్లను, 5 ప్రైవేటు కాలేజీల్లోని 590 సీట్లు ఉండగా 134 సీట్లను ఫస్టు కేసులో కేటాయించారు. వీటిల్లో ఈతొలివిడతలో వంద శాతం సీట్లు పూర్తయిన కాలేజీ ఒక్కటే ఉండటం గమనార్హం.

తెలంగాణ దోసకాయ కూరలు



రుచి

ఒక్కొక్క రాష్ట్రంలో వంటలు ఒక్కొక్క రకంగా వండుతారు. దోసకాయను ఆంధ్రరాష్ట్రంలో ఒకవిధంగా తెలంగాణలో ఒకరకంగా చేస్తారు. ఆయా ప్రాంతాల అలవాట్లు, సంప్రదాయాలు, జీవనవిధా నం ఈ వంటలపై ప్రభావా న్ని చూపుతాయి. మరి ఈరోజు తెలంగాణ దోసకాయ కూరల్ని ఏవిధంగా చేస్తారో తెలుసుకుందాం.

దోసకాయ కూర

కావాల్సిన వస్తువులు

దోసకాయ : 250 గ్రా.లు
ఉల్లిపాయ : 1, పచ్చిమిర్చి: 2
కరివేపాకు: 2 రెబ్బలు
పసుపు: చిటికెడు
కారంపొడి: 1టీస్పూన్
ధనియాల పొడి: 1 టీస్పూన్
అల్లం వెల్లులి ముద్ద: అరస్పూన్
ఉప్పు: తగినంత
నూనె: 3 టీస్పూన్లు

తయారు చేసేవిధానం

దోసకాయలు పైన పొట్టు తీసి, చేదుచూసుకొని గింజలు తీసేసి చిన్న ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి. గిన్నెలో నూనె వేడి చేసుకొని సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు నిలువుగా చీల్చిన పచ్చిమిర్చి, కరివేపాకు వేసి మెత్తబడే వరకు వేయించాలి. ఇందులో పసుప, అల్లం వెల్లుల్లి ముద్ద, కారం పొడి వేసి కొద్దిగా వేగాక దోసకాయ ముక్కలి తగినంత ఉప్పు ధనియాల పొడి వేసి కలిపి మూతపెట్టి మగ్గనివ్వాలి. మగ్గిన తర్వాత అరకప్పు నీళ్లు పోసి ఉడికించాలి. ముక్కలన్నీ ఉడికి దగ్గర పడ్డాక దింపేయాలి.



దోసకాయ, టమాటా కూర

కావలసిన వస్తువులు

దోసకాయలు : 250 గ్రా.లు
టమాటాలు: 2
ఉల్లిపాయ: 1
పసుపు: అరస్పూన్
కారంపొడి : 1టీస్పూన్
అల్లం వెల్లుల్లి ముద్ద : 1 టీస్పూన్
ధనయాలపొడి: 1 టీస్పూన్
ఉప్పు : తగినంత
కరివేపాకు : 2 రెబ్బలు
కొత్తిమీర : కొద్దిగా
నూనె: 3టీ స్పూన్లు

తయారు చేసే విధానం

దోసకాయ పొట్టు తీసి చేదు చూసుకొని చన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. గిన్నెలో నూనె వేడి చేసి సన్నగా తరిగిన ఉల్లిపాయ వేసి దోరగా వేయించాలి. ఇందులో పసుపు, కరివేపాకు అల్లం, వెల్లుల్లి ముద్ద వేసి కాస్త వేసి దోసకాయ ముక్కలు, కారంపొడి, తగినంత ఉప్పు, ధనియాల పొడి వేసి కలిపి మూతపెట్టాలి. ముక్కలు మగ్గిన తర్వాత న్నగా తరిగిన టమాటా ముక్కలు వేసి కిపి మూతపెట్టి ఉడికించాలి. అవసరమైతే కొద్దిగా నీళ్లు కలుపుకోవచ్చు. కూరంత ఉడికి చిక్కబడ్డాక దింపేయాలి. ఇష్టముంటే పోపులో మెంతికూర కూడా వేసుకోవచ్చు.



దోసకాయ మసాలా కూర

కావలసిన వస్తువులు

దోసకాయ : 250 గ్రా.లు
ఉల్లిపాయ : 1, టమాటాలు : 2
పచ్చిమిర్చి: 2
కరివేపాకు: 2 రెబ్బలు
పసుపు: చిటికెడు
కారంపొడి: 1టీస్పూన్
ధనియాల పొడి: 1 టీస్పూన్
అల్లం వెల్లులి ముద్ద: అరస్పూన్
ఉప్పు: తగినంత
నువ్వులు : 3 టీస్పూన్లు
నూనె: 3 టీస్పూన్లు

తయారుచేసే విధానం

నువ్వులు దోరగా వేయించి పొడి చేసుకోవాలి. గిన్నెలో నూనె వేడి చేసి సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు నిలుపుగా చీల్చిన పచ్చిమిర్చి వేసి దోరగా వేయించాలి. ఇందులో పసుపు, కారంపొడి, అల్లం వెల్లుల్లిముద్ద కారంపొడి వేసి కొద్దిగా వేగిన తర్వాత దోసకాయ ముక్కలు తగినంత ఉప్పు వేసి కలిపి మూతపెట్టి మగ్గనివ్వాలి. ముక్కలు కాస్త వేగిన తర్వాత సన్నగా తరిగిన టమాటాలు, ధనియాలపొడి వేసి కలిపి మూతపెట్టి ఉడికించాలి. అవసరమైతే అరకప్పు నీళ్ల పోసి ఉడికించాలి. దోసకాయ ముక్కలు, టమాటా ముక్కలు ఉడికి దగ్గరపడ్డాక నువ్వుపొడి వేసి కలిపి మరికొద్దిసేపు ఉడికించి, నూనె తేలుతున్నప్పుడు దింపేయాలి. ❐

వైద్య సుభాషితాలు



◆ తిన్న వెంటనే నిద్రపోకూడదనీ, కఫ పిత్తప్రకోపం కలిగి జఠరాగ్ని మందమై పోతుందని, తిన్న తర్వాత ఓ వంద అడుగులైనా వేయాలని వైద్యశాస్త్రం చెబుతోంది. ఆయా ఋతువుల్లో ఆహారం, అలవాట్లు తెలుసుకుని పాటించాలి.

◆ విడివక్కలు నమలడం హానికరం. తమలపాకులతో చేర్చి సుగంధ ద్రవ్యాలను కర్పూరం, జాపత్రి, ఇలాచి, లవంగాలతో సున్నం చేర్చి తాంబూలాన్ని తీసుకుని తింటే జీర్ణశక్తిని కలిగిస్తుంది.

◆ మన ఆరోగ్యం నిమిత్తం తిథి, వార, నక్షత్ర నియమాలను ఏర్పాటు చేసారు.

జఠ రాగ్ని నాభికి ఎడమ వైపున ఉంటుంది. కనుక జీర్ణం అయ్యే వరకూ (అన్నం) ఎడమవై పునకు తిరిగి పడుకోవాలని వైద్యగ్రంధాలు చెపుతున్నాయి.

◆ మంచంలో పడక త్రిదోషాలను పోగొడుతుంది. కర్రతో చేసిన బల్ల వాతాన్ని పోగొడుతుంది. దూదిపరుపుతో కూడిన మంచం వాత కఫాలను పోగొడుతుంది.

◆ తలపాగా ధరించడం జుట్టుకు మంచిది.

◆ పాలతో అన్నం, వేడినీటితో స్నానం శరీరానికి బలాన్ని ఇస్తాయి.

◆ ప్రతీరోజూ అల్లం, శొంఠి, జీలకర్ర, తేనె, కరివేపాకు వాడటం వల్ల ఆరోగ్యం కలుగుతుంది. కాలి బొటనవేలుకు రాగి ఉంగరాన్ని కడితే తీవ్రమైన తలనొప్పి తగ్గుతుంది. భోజనానికి ముందు, మధ్యలో అయినా తరువాతయినా అరటి పండు తినకూడదు.

◆ పాయసం తిన్న తరువాత పెరుగుతో అన్నం తినకూడదు. మజ్జిగ అన్నంలో అరటిపండు కలిపి తినకూడదు.

◆ రాత్రి పెరుగు తినకూడదు. ఒకవేళ వాడవలసి వస్తే పెరుగు, పంచదార, నెయ్యి కలిపి వాడాలి.

అలాగైతే వాతాన్ని పోగొడుతుందని చరకశాస్త్రంలో ఉంది. రాత్రిల్లు మజ్జిగపులుసు తినకూడదు.

◆ త్రయోదశి తిథినాడు వంకాయ వండరాదు, తినరాదు. అష్టమినాడు కొబ్బరి తినకూడదు.

◆ పాడ్యమి తిథినాడు గుమ్మడికాయ కూరను తినకూడదని బ్రహ్మ వైవర్త పురాణం చెబుతోంది.

◆ మనుష్యునిలో చంద్రుని ఆకర్షణాశక్తి ఉండడం వల్ల ఆరోజున ఉపవాసాన్ని విధించారు.

◆ తేనెను వేడి చేయకూడదు. వేడిగా ఉన్న వాటిల్లో కలపకూడదు.

◆ ఆవునేయి కంటికి మంచిది. ఆవు మజ్జిగలో సైంధవలవణం కలిపితే వాతాన్ని పోగొడుతుంది. శొంఠి కలిపితే కఫాన్ని పోగొడుతుంది. ❐



మార్జాలాసనం

ఆసనం చేసే విధానం?

రెండు చేతులను గడ్డం కింద ఉంచుకుని బోర్లాపడుకుని విశ్రాంతి స్థితిలో ఉండాలి.

రెండు అరచేతులను నేలమీద ఉంచి మోకాళ్ల మీద లేవాలి. ఈ స్థితిలో చేతులు (మోచేతులు వంచకుండా) నిటారుగా ఉండాలి.





ఇప్పుడు శ్వాస తీసుకుంటూ వీపును కిందకు వంచి తలను పైకెత్తాలి. తర్వాత శ్వాస వదులుతూ వీపును పైకి లేపుతూ తలను కిందికి వంచి నాభిని చూడాలి.

ఇలా రోజూ పదిసార్లు చేసిన తర్వాత బోర్లా పడుకుని విశ్రాంతి తీసుకోవాలి.

ఉపయోగాలు

ప్రసవం తర్వాత ఈ ఆసనాన్ని చేయడం వల్ల దేహం పూర్వపు ఆకృతిని, దారుఢ్యాన్ని సంతరించుకుంటుంది.

ప్రత్యుత్పత్తి వ్యవస్థకు చక్కటి వ్యాయామం అందడం వల్ల రుతుసంబంధ సమస్యలు తొలగిపోతాయి.

వెన్నెముక సరళతరమవుతుంది. భుజాలు, మోచేతులు, మణికట్టు శక్తిమంతం అవుతాయి.

ఆస్తమా, థైరాయిడ్, గుండె సంబంధిత సమస్యలు తొలగిపోతాయి. ఊపిరితిత్తుల పనితీరు మెరుగవుతుంది.

అజీర్తి మలబద్ధకం సమస్యలు తొలగిపోతాయి.

నడుము కండరాలు శక్తిమంతం అవుతాయి. నడుమునొప్పి ప్రారంభదశలో ఉన్నవారు ఈ ఆసనాన్ని సాధన చేస్తే నొప్పి తగ్గుతుంది.

వీళ్ళు చేయకూడదు

వెన్నుపూసల సమస్య ఉన్నవాళ్ళు, స్పాండిలోసిస్ ఉన్నవాళ్లు చేయకూడదు. మోకాళ్ల నొప్పులు అధికంగా ఉన్నవాళ్లు, అధిక బరువు ఉన్నవాళ్లు నిపుణుల సూచనమేరకు చేయాలి. ❐

తంగేడు పువ్వు

తంగేడు పువ్వు చలువచేస్తుంది. మేహము, కఫము ఇంకా అన్ని రకాల ప్రమేహములు, గ్రహణి వీటిని నివారిస్తుంది. శరీరమునకు కాంతిని ఇస్తుంది. ముఖ్యంగా అతిమూత్ర వ్యాధితో బాధపడేవారికి ఇది గొప్ప ఉపశమనం ఇస్తుంది. దీనిని నీడలో ఎండించి చూర్ణం చేసి, దీనికి సమానంగా పటిక పంచదార కలిపి పూటకు 1 లేక 2 గ్రాములు రెండు పూటలను 30 రోజులు సేవించిన అతిమూత్ర వ్యాధి నివారించును. ఈ పువ్వుల కషాయమునకుపై గుణములు కలిపి ఉంటాయి. ❐



పిల్లలు పాలు, పళ్లు వద్దంటే...!

కొందరు పిల్లలు పాలు తాగరు. పళ్లు తినరు. ఆకుకూరలు, కూరగాయల భోజనాన్ని అస్సలు ఇష్టపడరు. అలాంటి వారితో పాటు తాగించడానికి, పళ్లు తినిపించడానికి కొన్ని సూచనలు...

✪ పిల్లలు ఇష్టంగా పళ్లు తినకపోతే వాటిని ఫ్రూట్ సలాడ్స్‌గా, కస్టర్డ్‌తో కలిపి పెట్టండి. జ్యూస్‌రూపంలో ఇవ్వండి. పాలు తాగకపోతే మిల్క్‌షేక్ ఇవ్వండి. పాలతో తయారైన స్వీట్స్ తినిపించండి.

✪ కూరగాయలు తినకపోతే, వెజిటబుల్ ఆమ్లెట్, గ్రిల్డ్ వెజిటబుల్ శాండ్‌విచ్..ఇలా రకరకాలుగా ఇవ్వండి.

✪ మ్యాగీ వంటివి తింటుంటే...రకరకాల కూరగాయల ముక్కలను దానితో పాటు ఇవ్వండి.

✪ మాంసాహారం తినేవారైతే చేపలు, తిననివారు దాల్స్ తీసుకునేలా చేయండి.

✪ బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్ వంటివి పిల్లలు ఇష్టంగా తింటారు. అవి క్రమం తప్పకుండా చేయడం ద్వారా పిల్లల్లో తినే అలవాటు పెంచవచ్చు. ❐

ఆకారాన్ని బట్టే ఆభరణాలు



మన శరీరంలోని ఏ భాగాల్ని హైలైట్ చేయాలనుకుంటామో, ప్లేడౌన్ చేయాలనుకుంటామో దానిలో జ్యూయలరీ పాత్ర ప్రముఖమైంది. కొనేముందు మన శరీర ఆకృతిని దృష్టిలో ఉంచుకుని నగలు కొనాలి. గుండ్రని ముఖం కలవారు, పొడవాటి డాంగ్లర్స్, చదరపు, దీర్ఘచతురస్రాకారపు ఇయర్‌రింగ్స్ పెట్టుకోవచ్చు. వీరు గుండ్రని చెవిరింగులు ధరిస్తే అంతగా నప్పదు. పొడుగ్గా ముఖం ఉంటే స్టడ్స్ కానీ, షాండ్లియర్ కానీ గోళాకారం, త్రికోణం షేపులవి చెవికి పెట్టుకోవాలి. అండాకార ముఖం వారు (ఓవల్‌షేపు) ఎలాంటి నగలు, చెవిదిద్దులు పెట్టుకున్నా



బాగుంటుంది. మరీ పొడవాటి జుంకీలు బాగుండవు. పొడవు మెడకి చిన్న నెక్లెసు బాగుంటుంది. హార్ట్ షేపు ముఖం ఉండదనుకోండి. కానీ అలా ఉన్నవారు టియర్ డ్రాప్, షాండ్లియర్, గోళాకారం, త్రికోణం ఇయర్‌రింగ్స్ పెట్టాలి. పిరమిడ్ షేప్ చక్కగా నప్పుతాయి. మెళ్లో చిన్న గొలుసు వేసుకోవాలి. నలుచదరం, దీర్ఘచతురస్రాకారపు ముఖం వారు హూప్స్, పొడవాటి టియర్‌డ్రాప్స్, మల్టీ లేయర్డ్ డాంగలర్స్ ధరించాలి. చెవికి. డైమండ్ ఆకారం ముఖం వారు చిన్న వెడల్పు ఇయర్‌రింగ్స్ ధరించాలి. స్టడ్స్ బాగుంటాయి. పెద్ద చెవులుంటే వ్రేలాడే డాంగ్‌లర్స్, టాప్స్ పెట్టాలి. చిన్న చెవులకి జుంకీలు తగిలించాలి. టాప్స్ పెట్టుకోకూడదు. మెడలావుగా ఉన్నవారు అతుకున్నట్లుగా నెక్లెసు ధరించరాదు. పొడుగ్గా ఉన్నవారు చిన్నచిన్న ముత్యాల దండ వేసుకోవాలి. పొడవాటి చేతివ్రేళ్లున్న వారు ఎలాంటి డిజైను ఉన్న ఉంగరం అయినా పెట్టుకోవచ్చు. పెద్దముక్కుకి చిన్న ముక్కెర, చిన్నముక్కుకి పెద్దది పెట్టాలి. పొట్టి స్త్రీలు సన్నని గాజులు, భారీ పొడుగు స్త్రీలు వెడల్పాటి గాజులు వేసుకోవాలి. ❐

పరమాత్మ ప్రాప్తి

ఆధ్యాత్మికం

బమ్మెర పోతన భాగవతములో గజేంద్ర మోక్షంలో గొప్ప పద్యం. తాత్పర్యం మాత్రమే వ్రాయబడుతుంది. ఈ జగము ఎవ్వరిచే సృష్టించబడిందో, ఎవరిలో ఉంటుందో, ఎవరిచే లయింపబడుతుందో, మూలకారకుడెవ్వడో, ఆది మధ్య అంతం లేని వాడెవ్వడో, సర్వం తానైన వాడెవ్వడో, సర్వశక్తిమంతుడెవ్వడో అతనినే నేను శరణు వేడుతున్నాను అని అంటాడు గజేంద్రుడు. పరమాత్ముడు, పరమే శ్వరుడు, దేవదేవుడైన ఆ పురుషోత్తముడిని వేడుకొంటాడు. ఈ వ్యాసములో పురుషోత్తముడి వర్ణన తెలుసుకొనే ప్రయత్నం చేద్దాం.

పరమాత్మ, పరమేశ్వరుడు, పురుషోత్తముడు అక్షర పరబ్రహ్మ అన్న ఆ పరమాత్మయే. ఇక నుండి పరమాత్మ అని వ్రాయబడుతుంది. పరమాత్మ ఉత్కృష్టుడు. సృష్టి స్థితి లయకారకుడు. నీళ్లలో రుచి, సూర్యచంద్రులలో కాంతి భూమి యందు వాసన, తాపసులలో తపస్సు, అన్ని జీవులలో ప్రాణం, అన్ని యందు తేజస్సు బుద్ధి మంతులలో బుద్ధి, ధీరులలో ధైర్యం అయి ఉన్నాడు. బ్రహ్మకు ఆధికారకుడు, అనంతుడు, నాశరహితుడు. సత్, అసత్‌లకు పరమైనవాడు, ఆదిదేవుడు, ప్రాచీన పురుషుడు, సనాతనుడు, జగద్కారకుడు, జగదాధారుడు సమస్తము తెలిసినవాడు, తెలియదగినవాడు, శాశ్వితుడు, కోరికలు కల్పించువాడు, కోరికలు తీర్చువాడు, కర్మతత్వాన్ని, బ్రహ్మతత్వాన్ని తెలియజేయువాడు, శ్రద్ధ విశ్వాసములు ప్రసాదించు వాడు. కవి, పురాణ పురుషుడు, అణువు కంటే చిన్న రూపము గలవాడు, ఊహించలేని శరీరము కలవాడు, సులభ సాధ్యుడు, పరమపూజ్యుడు, ఉత్తమ గురువు ముల్లోకములో సాటిలేనివాడు, అతని కంటే సమానమైన వాడు, కాని అతనికంటె అధికమైనదెవ్వడు లేడు.

జీవిత చక్రములోని దశలు. తల్లిగర్భం, బాల్యం, యవ్వనం, కౌమారం, వృద్ధాప్యం దేహాంతర ప్రాప్తి. ఇది నిరంతరము కొనసాగుతూనే ఉంటుంది. జగద్గురువు శంకరాచార్యులుగారు చెప్పినటుల

పునరపిజననం పునరపి మరణం
పునరపి జననే జఠరేశయనం.
యః సంసారే బహుదుస్సారే
కృపయాపారే పాహి మురారే. ఇది నిరంతరం కొనసాగుతుంది. దీనిని తప్పించుట కొరకు ప్రయత్నం చేయుట ప్రతిజీవికి అవసరం. దానికై నిరంతరం కృషి చేయవలసి ఉంటుంది. అభిమానం, మోహం లేనివారు, ఆసక్తి అనే శోషమును జయించినవారు నిరంతరం పరమాత్మను కొలుచువారు మాత్రం పరమపదం విష్ణు నివాస స్థానం చేరుకోగలుగుతారు. దానిని చేరిన వారికి పునర్జన్మ ఉండదు. పరమాత్మను భక్తి భావముతో ఎవరు ధ్యానిస్తారో వారు పరమాత్మ ప్రాప్తి పొందుతారు. పరమాత్మను నమ్ముకొన్నవారు. దుఃఖ భూయిష్టము అశాశ్వితమైన అయిన ఈ లోకములో తిరిగి జన్మింపరు. అదియే జీవుని లక్ష్యం అయి ఉండాలి.

- జి. గోపాల చంద్ర మోహన్ రావు

వారఫలం

మేషం: పుత్ర పుత్రికల విద్యాగోష్ఠి, సంతోష లాభాలను పొందుతారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మంచి సమాచారం అందుకుంటారు. శ్రమకు అదృష్టం తోడవుతుంది.

వృషభం: గౌరవ భంగం, వృత్తియందు సామాన్య ధనలాభాలను పొందుతారు. స్నేహ పూరితంగా ఉంటుంది. ఉన్నతస్థాయి వ్యక్తులతో స్నేహాలు మరింత బలపరచుకునే యత్నాలు చేస్తారు.

మిథునం: అధికార ప్రాప్తి, సంతానాది సుఖాలను అనుభవిస్తారు. కార్యాలయంలో అధికారుల మెప్పు పొందుతారు. నేర్పుగా వ్యవహరించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. భవిష్యత్తు బంగారు బాటగా కనబడుతుంది.

కర్కాటకం: వృత్తివ్యాపారాల్లో సామాన్య ఫలాలను అనుభవిస్తారు. ప్రమోషన్స్‌కు అవకాశం. తల్లిదండ్రులు ఇంటిలోని పెద్దలకు కావలసిన అవసరాలు సకాలంలో తీర్చి మానసిక ప్రశాంతతను పొందుతారు.

సింహం: గుమాస్తాలతో వైరానికి అవకాశం. జాయింటు వ్యవహారాలు విందు, వినోదాలలో పాల్గొంటారు. నూతన వ్యక్తులతో పరిచయాలు దీర్ఘకాలిక మిత్రత్వానికి దారితీస్తాయి. శ్రమకు తగిన ప్రతిఫలం.

కన్య: యత్నకార్య సిద్ధి, మనోవేదన, వృత్తి ఉద్యోగాలు. సంవృద్ధికరమైన ఆర్థికవనరులు సంతోషానికి కారణం అవుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

తుల: ప్రయాణాలు చేస్తారు. విదేశీ వస్తువులు కొనుట మంచి మాటతీరుతో పదుగురి మెప్పును పొందుతారు. పుస్తకపఠనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

వృశ్చికం: దైవచింతన, విద్యార్థులకు అధిక శ్రమ దూర ప్రాంతాలలోని మీవారితో సంభాషణలు సాగిస్తారు. బ్యాంకు లావాదేవీలు పరిశీలించుకుంటారు. సంతృప్తిపడతారు. హోదా పెరుగుతుంది.

ధనుస్సు: ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం. ధనలాభాలను పొందుతారు. దీర్ఘకాలిక ఆశయాలను నెరవేర్చుకొనడానికి కీలక స్థానాలలో ఉన్న వ్యక్తులతో సంభాషణలు సాగిస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. శత్రువర్గం బలహీనతలు తెలుసుకుని నేర్పుగా వ్యవహరిస్తారు.

మకరం: వ్యాపారంలో రుణాలు చేస్తారు. మనోల్లాసములు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు. ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులవుతారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఇంటాబయటా మీదే పై చేయిగా ఉంటుంది.

కుంభం: అనారోగ్యానికి అవకాశం. మానసిక బాధలు, సుఖహాని. ఏ పనిని చేపట్టినా విజయవంతంగా పూర్తిచేస్తారు. షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

మీనం: పనులకు శాశ్వత పరిష్కారం లభిస్తాయి. సంఘంలో మీకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంటారు. గతంలో మీకు సానుకూల పడని వ్యవహారాలు నేడు సానుకూలపడతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



నేనేరాజు నేనే మంత్రితో..
రానా స్టార్ హీరోల జాబితాలోకి
-దర్శకుడు తేజ

దర్శకుడు తేజ.. ప్రస్తుతం రానా ప్రధాన పాత్రలో నేనే రాజు నేనే మంత్రి అనే సినిమా చేశారు.. ట్రైలర చూసిన చాలా మంది తేజ ఈసారి హిట్ అందుకోవటం ఖాయమనే అంటున్నారు.. సినిమా ఈ శుక్రవారమే విడుదల కానుంది.. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు..

ముందుగా ఈ కథను వేరే హీరోకి చెప్పారట కదా?
అవును.. మొదటిసారి లైన అనుకోగానే. 'అహం' అనే టైటిల్ పెట్టి రాజశేఖర్‌కు చెప్పాను.. కానీ కొన్ని కారణాల వల్ల అనుకున్న కథను చెడగొట్టటం ఇష్టం లేక ఆ ప్రయత్నం మానుకున్నాను.. ఆ తర్వాత కొంచెం డెవలప్ చేసి రానాకు చెప్పాను.. ఆయన వెంటనే ఒప్పుకోవటం వలన సినిమా మొదలైంది.

సినిమా ఎపుడు మొదలైంది?
బాహుబలి2 కంటే ముందే మొదలుపెట్టాను.. కానీ మధ్యలో ఆ సినిమా రావటం, హిట్టవ్వట్టం అన్నీ జరిగిపోయాయి.. ఆ సినిమా తర్వాత మళ్లీ రీస్టార్ట్‌చేసి పూర్తిచేశాను.

ఇంతకు ముందు తేజకి ఈసినిమా తీస్తున్న తేజకి తేడా ఏంటి?
నా గత ఫెయిల్యూర్స్ అన్నీ కథలో లోపం ఉండటం వల్లనే పోయాయని నాకు తెలుసు.. అందుకే ఈసారి కథను బలంగా చెబుదామనుకుని ఈసినిమా చేశాను..

ట్రైలర్‌కు ఎలాంటి స్పందన వస్తోంది?
రెస్పాన్స్ చాలా బాగుంది.. అప్పటి వరకు నన్ను చూసి మొహాలు తిప్పుకున్న వాళ్లంతా దగ్గరకొచ్చి షేక్ హ్యాండ్ ఇచ్చి బాగుందంటున్నారు.

ఈసినిమాలో రానాది నెగెటివ్ పాత్రా?
నెగెటివ్ పాత్రని కాదు.. రెగ్యులర్ సినిమాలోల అయితే హీరోలోని పాజిటివ్స్ మా త్రమే చూపిస్తారు..కానీ ఇందులో అలా కాదు.. జోగేంద్ర పాత్రలోని మంచిని, చెడుని అన్నిటినీ చూపిస్తాం.. నిజజీవితంలో మనిషి ఎలా ఉంటాడో అలాగే ఉంటాడు..

అంటే సినిమా ఎలా ఉంటుంది?
రెగ్యులర్ సినిమాలకు ఒక మీటర్ ఉంటుంది.. కానీ ఈసినిమాకి అలా ఉండదు.. అలాగని కమర్షియల్ అంశాలు లేవని కాదు.. అవి కూడ ఉంటాయి..కానీపాత్రలన్నీ ఆర్ట్ సినిమాలో పాత్రల్లా ఉంటాయి.. చిత్రం తర్వాత ఎలాగో ఇది కూడ అలాగే సినిమా మీటర్ లెక్కలన్నిటినీ తుడిచేస్తుంది.

కథ పూర్తిగా కొత్తదా?
కాదు. కథ అందరికీ తెలిసిందే.. ఎపుడూ మనచుట్టూ జరిగేతదే.. కానీ తీసిన విధానం, చెప్పిన వైవిధ్యం కొత్తవి.

కాజల్ ఎలా నటించింది?
కథ చెప్పగానే సురేష్‌బాబుగారు కాజల్ అయితేనేసినిమా చేద్దాం అన్నారు. కాజల్ కూడ చాలా డెవలప్ అయ్యింది.. ఈజీగా నటించేస్తోంది.. పాత్ర గురించి చెప్పాక. నాకన్నా ఎక్కువగా అందులో లీనమైపోయింది.

ఈసినిమాలో క్యాథరిన్ చేత సిగరెట్ తాగించినట్టున్నారు?
ఆపాత్ర అలాంటిది.. నా ఏ సినిమా చూసినా అందులో ఆడవాళ్ల పాత్రలు చాలా బలంగా ఉంటాయి.. వాళ్ల చుట్టూనే కథ తిరుగుతుంది.. ఇందులో కూడ అంతే. కాజల్, క్యాథరిన్ పాత్రలు చాలా బలంగా ఉంటాయి.

ఈసినిమాతో ఎవరెవరికి పేరొస్తుంది?
ఈసినిమాతో రానా స్టార్‌హీరోల జాబితాలో చేరిపోతాడు.. కాజల్‌కి కూడ మంచి పేరొస్తుంది.. అలాగే సినిమాటోగ్రాఫర్, సంగీతం ఇచ్చిన అనూప్‌రూబెన్స్‌కు మంచి పేరొస్తుంది.

సురేష్‌బాబుగారు ఈసినిమాకు ఎలా హెల్ప్‌చేశారు?
నిర్మాతంటే దర్శకుడిని సెట్‌లో ప్రశాంతంగా పనిచేసుకునేలా చేయాలి. సురేష్‌బాబుగారు అలానే చేశారు.. ఆయన వల్ల సినిమాస్థాయి చాలా పెరిగింది.



నేడు ట్రైలర్ విడుదల

సూపర్‌స్టార్ మహేష్‌బాబు అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న స్పైడర్ చిత్రం టీజర్ ఇవాళ విడుదల కానుంది.. ఉదయం 9 గంటలకు యూట్యూబ్ ద్వారా ఈటీజర్‌ను విడుదల చేయనున్నారు.. మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ఈ టీజర్‌ను విడుదల చేస్తున్నారు.. ఠాగూర్ మధు, ఎన్వీ ప్రసాద్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రం థ్రిల్లింగ్‌గా ఉండనుంది.. దర్శకుడు మురుగదాస్ దర్శకత్వంలో రూపొందిన ఈసినిమాను తెలుగుతో సమానంగా తమిళంలో కూడ సెప్టెంబర 27న భారీ ఎత్తున విడుదల కానుంది. రకుల్‌ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది..

పాలిటిక్స్‌పై ట్వీట్

దర్శకుడు కొరటాల శివ.. ఇపుడు సడన్‌గా ప్రస్తుత రాజకీయాల పైన తన అభిప్రాయాన్ని మరోసారి సోషల్ మీడియా వేదికగా స్పందించారు.. ప్రస్తుత రాజకీయాలు ఎప్పుడూ లేనంతగా కుళ్లిపో యాయని, దేవుడు కూడ ఈ కుళ్లు రాజకీయాలను బాగు



చేయలేడు.. అంటూ ఘాటైన వ్యాఖ్యలతో ట్వీట్ చేశ్వారు.. అంతేకాకుండా కేవలం మన మాత్రం ఈ కుళ్లు రాజకీయాలను సరైన దారిలోకి తీసుకురాగలమని కూడ సూచించారు.. మరి మహేష్‌తో చేస్తున్న సినిమా కథకి ఇపుడు కొరటాల చేసిన వ్యాఖ్యలకు ఏమన్నా దగ్గరి సంబంధం ఉందంటారా? అంటే అవుననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.. అంతే ఈసారి తన సినిమాలో రాజకీయాలకు సంబంధించిన ఏదో .. మెసేజ్‌ని కొరటాల మనకి అందించనున్నారనేది మాత్రం అర్థమవుతుందని అంటున్నారు. కొరటాల శివ డైరెక్టు చేస్తున్న 'భరత్ అనే నేను' చిత్రంలో మహేష్‌బాబు పొలిటీషియన్‌గా..ఇంకా సిఎం కేరెక్టర్‌లో నటిస్తున్నారని,, ప్రచారం జరుగుతున్న వేళ కొరటాల ఇలా సోషల్ మీడియాలో తనదైన శైలిలో రాజకీయాలపై ఇలా స్పందించటం మాత్రం ఇపుడు ఇండ స్ట్రీలో హాట్ టాపిక్ అయ్యింది.

కొత్త సినిమాకు రెడీ





ఖైదీ నెం.150 చిత్రంతో మరోసారి టాప్ దర్శకుల జాబితాలో చేరిన వివి వినాయక్ కొంత గ్యాస్ తర్వాత కొత తసినిమాను ప్రారంభించనున్నారు.. అది కూడా మెగాహీరో సాయిధరమ్‌తేజ్‌తో ..అంత భారీ విజయం తర్వాత వినాయక్ ఏ హీరోతో సినిమా చేస్తారో చూడాలని ఎదురుచూస్తున్న తరుణంలో ఆయన తేజ్‌ను ఎంపిక చేసుకోవటం ఒకింత విశేషం.. ఇప్పటికే 'తిక్క' , 'విన్నర్' రీసెంట్‌గా నక్షత్రం వంటి సినిమాలు చేసిన సాయి ధరమ్‌తేజ్ వినాయక్ చిత్రం కలిసొస్తుందని, మాస్ హీరోగా ఇంకాస్త నిలదొక్కుకునేందుకు సహకరిస్తుందని భావిస్తున్నారు.. ఈచిత్రాన్ని బుధవారం పూజా కార్యక్రమాలతో లాంచ్ చేయనున్నారు.. ప్రముఖ రచయిత ఆకుల శివ ఈచిత్రాన్ని కథను అందిస్తుండగా, పరుచూరి బ్రదర్స్, సత్యానందల్‌లు స్క్రీన్‌ప్లే వర్క్ చేస్తున్నారు.. ఇక ఈ ప్రాజెక్టు ఎపుడు మొదలవుతుంది.. నటీనటులెవరను అనే వివరాలు వెల్ల డికానున్నాయి.



సోఫియో ఫాంటసీ



సోఫియో ఫాంటసీ మూవీ ఏంజెల్ ట్రైలర్ తాజాగా విడుదలైంది.. నాగ అన్వేష్, హెబ్బాపటేల్ జంటగా బాహుబలి పళని దర్శకత్వంలో తెరకెక్కిన ఈసినిమాట్రైలర్ కేవలం 24 గంటల్లోనే మిలియన్ వ్యూస్ తెచ్చుకోవటం విశేషం.. దాదాపు 40 నిముషాల గ్రాఫిక్స్‌తో ఈసినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. నూతన నిర్మాత భువన సాగర్ ప్రముఖ నిర్మాత సింధూరపువ్వు కృష్ణారెడ్డి ఈసినిమాకు స్క్రీన్‌ప్లే నిర్మా పర్యవేఓకులుగా బాధ్యతలు వహించారు.. ఇప్పటికే విడుదలైన ఏంజెల్‌టీజర్‌కు బీమ్స్ కంపోజ్ చేసిన మ్యూజిక్‌కు అనూహ్యమైన స్పందన లభిస్తోంది.. ఈ నేపథ్యంలో తాజాగా విడుదలైన ట్రైలర్‌కు విశేష ఆదరణ లభించటం ఆనందంగా ఉందని నిర్మాత భువన్ సాగర్ తెలిపారు.. అతి త్వరలోనే ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు..

సందీప్ కిషన్ టీజర్ రెడీ


తెలుగుతోపాటు తమిళంలో కూడ మంచి ప్రాజెక్టులు ఎంచుకుంటూ క్రేజ్ సంపాదించుకుంటున్న యంగ్ హీరో సందీప్ కిషన్ ప్రస్తుతం చేసిన సినిమాల్లో తమిళ చిత్రం మాయాన్ కూడ ఉంది..



ముందుగా ఈచిత్రాన్ని ఈనెల 11న రిలీజ్ చేయాలని అనుకోగా, కొన్ని కారణాల వల్ల సెప్టెంబంబర్ 1కి వాయిదా వేశారు.. ఇక ఈ చిత్రం తెలుగు వెర్షన్ ట్రైలర్‌ను ఆగస్టు 10న విడుదల చేయనున్నారని తెలిసింది.. తెలుగులో ఈచిత్రానికి ప్రాజెక్టు జడ్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు.. సివి కుమార్ డైరెక్టు చేస్తున్న ఈ థ్రిల్లర్‌లో లావణ్యత్రిపాఠి హీరోయిన్‌గా నటించగా, జాకీష్రాఫ్ ఒక కీలకపాత్రలో నటించారు.. ఇందులో కూడ నందీప్‌కిషన్ పోలీస్ ఆఫీసర్‌గా కన్పించనున్నారు.

సింగం3 హిందీలో రీమేక్

ఇండియాలోని ప్రముఖ సినిమాటోగ్రాఫర్లలో రవి కె. చంద్రన్ ఒకరు.. అమృత, దిల్ చాహతహై, కలర్స్., ఫనా, వంటి హిట్ చిత్రాలకు సినిమాటోగ్రఫీ చేసి ప్రస్తుతం మహేష్‌బాబు ,కొరటాల శివ కాంబినేషన్‌లో



రూపొందుతున్న 'భరత్ అనే నేను' చిత్రానికి కూడ పనిచేస్తున్నారు.. తాజా సమాచారం ప్రకారం ఆయన దర్శకత్వం చేయబోతున్నట్టు తెలిసింది.. అదికూడ సూర్య నటించిన సింగ ం3 ని హిందీలోకి రీమేక్ చేస్తారట.. ఈ రీమేక్‌లో బాలీవుడ్ యాక్షన్ హీరో సన్నీడియోల్ హీరోగా నటిస్తారట.. ఇక ఈ ప్రాజెక్టు ఎపుడు మొదలవుతుంది..ఇతర నటీనటుల విషయాల ఇంకా తెలియాల్సి ఉంది..కాగా రవిచంద్రన్ 2014లో జీవా హీరోగా 'యాన్' అనే సినిమాకు దర్శకత్వం వహించారు.

స్టాక్ ఎక్స్ఛేంజిల్లో డొల్లకంపెనీలు!

331 కంపెనీలపై సెబి వేటు

న్యూఢిల్లీ, ఆగస్టు 8: స్టాక్ మార్కెట్లలో జాబితా అయి ఉన్న 331 షెల్‌కంపెనీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్టాక్ మార్కెట్ల పర్యవేక్షణ సంస్థ సెబి ఆదేశాలు జారీచేసింది. ఈనెలలోనే ఈ కంపెనీలను ట్రేడింగ్‌కు అనుమతించవద్దని సెబి అన్ని ఎక్స్ఛేంజిలకు లేఖలు రాసింది. మొత్తం 331 కంపెనీలు షెల్ కంపెనీలుగా ఉన్నట్లు సెబి గుర్తించి అన్ని ఎక్స్ఛేంజిలను అప్రమత్తం చేసింది. దీనితో ఒక్కసారిగా మార్కెట్లు దిగజారాయి. బిఎస్ఇ బెంచ్‌మార్క్ సూచి సెన్సెక్స్ 0.54శాతం దిగజారింది. 32,100.90 పాయింట్లకు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 0.50శాతం దిగజారి 10,007 పాయింట్లవద్ద స్థిరపడింది. బిఎస్ఇ మెటల్ సూచి మాత్రమే లాభాల్లో నడించింది. సూచీ 2.6శాతం పెరిగింది. టాటాస్టీల్ 2.6శాతం పెరిగింది. నాలుగుశాతం వరకూ షేర్లుపెరిగి ఆరేళ్ల గరిష్టస్థాయికి చేరాయి. నికరలాభం 921.10 కోట్లకు పెరగడమే ఇందుకు కీలకం. అంతకు ముందు గత ఏడాది 3183 కోట్ల నష్టం చవిచూసిన కంపెనీ ఈ ఏడాది లాభాల్లోనికి వచ్చింది. హిందాల్కో ఇండస్ట్రీస్ ఐదుశాతం పెరిగి గరిష్టంగా పెరిగింది. 2011 ఫిబ్రవరి నుంచి పెరుగుదలలోనే ఉంది. తన సంస్థ నోవాలిస్ ఇంక్ నికరలాభం మూడురెట్లు పెరగడమే ఇందుకుకీలకం. ఈ331 షెల్ కంపెనీల షేర్లు నాలుగోదశలో ఉంచారు. అంతే వీటిని గ్రేడెడ్ సర్వైలెన్స్ మెకానిజమ్ (జిఎస్ఎం) అని పిలుస్తారు. ఈ నాలుగోదశలో జిఎస్ఎం స్టాక్స్‌ట్రేడింగ్ నెలకు ఒకసారి మాత్రమే ఉంటుంది. ఈ కంపెనీలు కూడా స్వతంత్ర ఆడిట్‌కు వెళ్లాల్సి ఉంటుంది. అలాగే ఫోరెన్సిక్ ఆడిట్ కూడా నిర్వహించి తమ ఆర్థికస్థితిగతుల నివేదికలను ఎక్స్ఛేంజిలకు నివేదిస్తాయి. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ 331 కంపెనీలను గుర్తించి సెబీకి నివేదించింది. నెలకు ఒకరోజు అంటే ప్రతినెలలోను మొదటి సోమవారం మాత్రమే ఈ కంపెనీల షేర్లు ట్రేడింగ్‌కు అనుమతిస్తారు. ఎలాంటిధరలు పెరుగుదలను కూడా ఎక్స్ఛేంజిల్లో అనుమతించరు. చివరినిమిషంలో జరిగిన ధరలకు మాత్రమే అనుమతి ఉంటుంది. అదనపు నిఘా డిపాజిట్ 200శాతంవరకూ ట్రేడ్ అయిన విలువల్లో కొనుగోలుదారుల నుంచి వసూలుచేస్తారు. ఈ సొమ్మును ఐదునెలలపాటు ఎక్స్ఛేంజిల్లోనే నిక్షిప్తంచేస్తారు. ఆడిట్లు పూర్తి అయినతర్వాత ఎలాంటి అవకతవకలు లేవని తేలితే మరోసారి పరిశీలిస్తారు. ఈ కంపెనీలు నిజంగా కొనసాగుతున్నట్లు ఎక్కడా ఆధారాలు లభించకపోతే వాటిని వెంటనే ఎక్స్ఛేంజిలనుంచి తొలగిస్తారు. ఎక్స్ఛేంజి ప్లాట్‌ఫామ్‌పై ఎలాంటి సెక్యూరిటీ డీల్స్‌చేసేందుకు అనుమతించరు. అలాగే ఎలాంటి డిపాజిటరీ ఖాతాను కూడా కొనసాగించేవీలులేదు. తొలగింపుప్రక్రియ పూర్తయ్యేంత



వరకూ ఈ కంపెనీ డిపాజిటరీ ఖాతాను కూడా స్తంభింపచేస్తారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇప్పటికే 1.62 లక్షల కంపెనీల రిజిస్ట్రేషన్‌లను రద్దుచేసింది. ఈ కంపెనీలు ఎలాంటి లావాదేవీలు నిర్వహించడంలేదని తేలడంతో నల్లధనం కట్టడికి ఈచర్యలు తీసుకున్నట్లు ప్రకటించింది. మొత్తం స్టాక్‌ఎక్స్ఛేంజిల్లో జాబితా అయిన కంపెనీల్లో ఏడుశాతం కంపెనీలు షెల్‌కంపెనీలుగా ఉన్నాయి. అయితే వీటిని ఎక్స్ఛేంజిల నుంచి తొలగించేముందు సెబి ఇంత భారీ సంఖ్యలో కంపెనీలనుతొలగించేందుకు ఏ విధానం అనుసరించిందని ఒక సంస్థాగత ఇన్వెస్టర్ సలహా సంస్థ ఎండి అమిత్ ట్యాండన్ అన్నారు. నల్లధనం కట్టడికి ఈ చర్యలు తీసుకుంటే ఒక నిర్దిష్టమైన విధానం అనుసరించి ఉండాలి. ఆ విధానాన్ని కూడా వెల్లడించాలని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి షెల్‌కంపెనీలుగా గుర్తించిన వాటికి ముందు నోటీసులు జారీచేసి సంజాయిషీ కోరతారని, ఆ తర్వాత ఆడిట్‌లకు పంపిస్తారని, ఆపై ఆంక్షలతో కూడిన ట్రేడింగ్ విభాగంలోకి మళ్లిస్తారని ట్యాండన్ అన్నారు. ఈ కంపెనీలను ప్రభుత్వం నియమించిన ప్రత్యేక ప్యానెల్ గుర్తించిన కంపెనీలని పెద్దనోట్ల రద్దుకు ముందు ఈ ప్యానెల్ గుర్తించిన కంపెనీల్లో 331కంపెనీలు ఎక్కువ నిధులను పెట్టుబడులను రాబట్టాయని, జాబితా కాని షెల్ కంపెనీల నుంచి ఈ పెట్టుబడులు అందినట్లు చెపుతున్నారు. మొత్తం బిఎస్ఇ గణాంకాలను పరిశీలిస్తే ఈ కంపెనీలకు రూ.12వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటిలో కొన్ని భారీ కంపెనీలు కూడా ఉన్నాయి. సెబి గుర్తించిన కంపెనీల్లో ప్రకాష్‌ఇండస్ట్రీస్, ఎస్‌క్యూఎస్, బిఎఫ్ఎస్, పార్శ్వనాథ్ డెవలపర్స్, పినకాన్ స్పిరిట్స్, గ్వాలంట్ ఇస్పాత్, జెకుమార్ ఇన్‌ఫ్రా, ప్రైమ్ సెక్యూరిటీస్, ద్వితీయ ట్రేడింగ్, ఆధునిక్ ఇండస్ట్రీస్, విబి ఇండస్ట్రీస్ వంటి కంపెనీలున్నాయి. ఈ కంపెనీలను ఐదుమించు రూ.300 కోట్లకు పైబడిన మార్కెట్ విలువలతో ఉన్నాయి. బిఎస్ఇ అందించిన నివేదికలో పిన్ కాన్ స్పిరిట్స్ వివరణ ఇస్తూ తన సంస్థను నిబంధనల మేరకు నిర్వహిస్తున్నామని, సెబి ప్రకటించిన జాబితాలో చేర్చడం అన్యాయమని పేర్కొంది. మొత్తం పూర్తి సమాచారాన్ని స్టాక్ ఎక్స్ఛేంజికి అందిస్తున్నామని, షెల్ కంపెనీల జాబితా నుంచి తొలగించాలని కోరింది. పినకాన్ వాస్తవానికి డివిడెండ్ చెల్లిస్తున్న కంపెనీలని ఎలాంటి ఫిర్యాదులు తమపై లేవని, కనీసం ఇన్వెస్టర్ ఫిర్యాదులు కూడా పెండింగ్‌లోలేవని వాదించింది. తమఉత్పత్తి యూనిట్లలోఉత్పాదన మద్యం ఉత్పత్తికి సంబంధించినవని ప్రభుత్వానికి ఎక్సైజ్ సుంకం కోట్లరూపాయల్లో చెల్లిస్తున్నామని పిన్‌కాన్ వెల్లడించింది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
హిందాల్కో	235.05	3.25
క్రిసిల్	1860.00	0.56
టాటాస్టీల్	615.75	2.63
అరబిందోఫార్మా	726.50	0.32
భారతిఎయిర్‌టెల్	726.50	0.32
ఇక్రా	3949.00	0.84
కార్పొరేషన్‌బ్యాంకు	48.75	0.00
ఇండిగో	1299.00	1.00
ఎన్ఎండిసి	127.45	1.39
అదానీపోర్ట్స్	414.00	0.16
గెయిల్‌ఇండియా	386.70	1.48

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

భెల్	134.80	-2.95
డిఎల్ఎఫ్	178.50	-6.76
డాక్టర్‌రెడ్డీస్	2101.70	-4.91
కోరమండల్	431.45	-2.75
రిలయన్స్‌పా	528.15	-2.63
కోల్‌ఇండియా	244.60	-2.67
టెక్‌మహీంద్ర	398.55	-2.02
ఐటిసి	274.20	-2.07
ఎస్‌బ్యాంకు	1763.30	-2.10
అపోలోటైర్స్	279.70	-2.13
టాటాపవర్	78.25	-2.19

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్స్‌డ్	(Dressed)	91
విత్ స్కిన్	(with skin)	127
స్కిన్‌లెస్	(Skinless)	150

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (9 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	324	Hyderabad
(రిటైల్ ధర రూ.3.95		(Retail Price Rs.3.95)
విజయవాడ	335	Vijayawada
గోదావరి	335	Godavari
విశాఖపట్నం	340	Visakha
వరంగల్	326	Warangal
చిత్తూరు	365	Chittoor
చెన్నై	372	Chennai
ముంబయి	371	Mumbai
న్యూఢిల్లీ	340	New Delhi
కోల్‌కతా	364	Kolkata
బెంగళూరు	365	Bangalore
నమక్కల్	365	Namakkal

బులియన్ ధరలు

	8 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	28980	29010
22 క్యారెట్లు (10గ్రా)99.5	27100	27130
వెండి .999 (కేజి)	40308	41072
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	28970	28980
22 క్యారెట్లు (10గ్రా)99.5	27090	27100
వెండి .999 (కేజి)	40295	41061
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	28990	29000
22 క్యారెట్లు	27110	27120
వెండి బార్ (కేజి)	40336	41085
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29020	29030
22 క్యారెట్లు (10గ్రా)	27140	27150
వెండి (కేజి)	40372	41083
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	28990	29000
22 క్యారెట్లు (10గ్రా)99.5	27110	27120
వెండి .999 (కేజి)	40308	41072
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	28990	29000
22 క్యారెట్లు	27110	27120
వెండి బార్ (కేజి)	40308	41072

రుణభారం తగ్గించేందుకు 'రిల్'బాండ్ల జారీ

ముంబయి, ఆగస్టు 8: రిలయన్స్ ఇండస్ట్రీస్ తన కున్న రుణభారాన్ని తగ్గించుకునేందుకు బాండ్లను జారీచేస్తోంది. మొత్తం 12 బిలియన్ డాలర్లకుపైబడి రుణభారం ఉన్న రిలయన్స్ఇండస్ట్రీస్ వచ్చే రెండు, మూడేళ్లలో భారీగా తగ్గించేందుకు బాండ్లను విక్రయిస్తోంది. భారత్‌లో మెగా సంస్థగా ఉన్న రిలయన్స్ బాండ్లు జారీచేసిన సొమ్ముతోను, వడ్డీని చెల్లించి కొంతమొత్తం తగ్గించుకుంటుందని వెల్లడించారు. రిలయన్స్ తిరిగి చెల్లింపులు 2018నుంచి 2020 వరకూ ఉంటాయని, మూడేళ్ల వ్యవధిలో ఇదే అత్యంత భారీ మొత్తం అవుతుందని నిపుణుల అంచనా. 8.14బిలియన్ డాలర్ల స్వల్పకాలిక రుణాలు, 3.52 బిలియన్ డాలర్ల బాండ్లు, 300 మిలియన్ డాలర్ల రివ్వాలింగ్ రుణం వంటివి ఉన్నట్లు బ్లూంబర్గ్ వార్తాసంస్థ వెల్లడించింది. అంతేకాకుండా వడ్డీచెల్లింపులకింద 1.65 బిలియన్ డాలర్లు కూడా చెల్లించాల్సి ఉంది. రిలయన్స్ రుణాలు గడచిన ఐదేళ్లలో భారీగా పెరిగాయి. టెలికాం బిజినెస్‌లో భారీగా పెట్టుబడులు పెట్టడంతో పెట్టుబడుల రూపంలో రుణభారం కూడా పెరిగింది. బాండ్ మార్కెట్ల నుంచి నిధులు సేకరించడం ద్వారా ఈ రుణాల్లోకొంతమొత్తం తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తోంది. గడచిన దశాబ్దకాలంగా రుణాలభారం తగ్గించుకునేందుకు భారతీయ కార్పొరేట్లు బాండ్ల రూటును ఎంచుకుంటున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన సంస్కరణలు గ్లోబల్ ఇన్వెస్టర్లను భారత్ వైపు ఆసక్తి కలిగించేలా చేసాయి. ఆసియాలోనే రెండో కుబేరునిగా నిలిచిన ముఖేష్ అంబానీ రిలయన్స్ వద్ద తగినంతగా నగదు నిల్వలు కూడా



ఉన్నాయి. అయితే రుణాలపరిమితి తీరిన తర్వాత ఈ నగదును వినియోగించకుండా బాండ్లరూపంలో రీఫైనాన్స్ చేసుకుంటున్నది. ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ ట్రిపుల్‌బి స్కోర్‌ను రిలయన్స్ దీర్ఘకాలిక రుణానికి రేటింగ్ ఇచ్చింది. మూడీ కంపెనీకి బిఎఎ2 రేటింగ్ ఇచ్చింది. వాస్తవానికి రిలయన్స్ రుణాలు వచ్చే మూడేళ్లలో మరింత పెరుగుతాయని, ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు రూ.550వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉంటుందని అంచనా. జూన్30వ తేదీనాటికి రిలయన్స్ బకాయిలు 31బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. రిలయన్స్ నిర్వహణ లాభం 2.3 బిలియన్ డాలర్లు ఆర్జించింది. ముందుగా రుణభారం తగ్గించేందుకు స్థానిక లేదా విదేశీ కరెన్సీ బాండ్లరూపంలో నిధులు సమీకరిస్తుందని అంచనా. అయితే ఎప్పుడు జారీచేస్తుందన్న అంశాన్ని మాత్రంకంపెనీ స్పష్టంచేయలేదు. అయితే విడతలవారీగా బాండ్లను జారీచేసి రుణభారాన్ని తగ్గించుకునేందుకు వీటిని వినియోగిస్తుందని అంచనా.

15%కే వాటాలను పరిమితంచేయండి

ఎల్ఐసికి ఐఆర్‌డిఎఐ ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 8: బీమా నియంత్రణ ప్రాధికార సంస్థ (ఐఆర్‌డిఎఐ) తాజాగా జీవితబీమా సంస్థ వివిధ సంస్థల్లో కొనుగోలుచేసిన వాటాలను 15శాతానికి పరిమితం చేసుకోవాలని ఆదేశించింది. ఎల్అండ్‌టి, ఐటిసిలలో 15శాతానికి వాటాలను తగ్గించుకోవాలని, ఈ ఏడాది డిసెంబరు నాటికి ఈ ప్రక్రియ పూర్తికావాలని కోరింది. కార్పొరేషన్ బ్యాంకు, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్, వంటి వాటిలో కంపెనీ 15శాతానికి వాటాలు తగ్గించుకునేందుకు అవకాశం లేదు. ఎల్ఐసి తన వ్యూహాత్మక పెట్టుబడులు ఇతర కంపెనీల్లో 15శాతానికి మించి ఉన్నాయి. ప్రత్యేకించి కార్పొరేషన్ బ్యాంకు, ఎల్ఐసిహౌసింగ్ ఫైనాన్స్‌సంస్థల్లో ఎక్కువ ఉన్నట్లు ఐఆర్‌డిఎఐ సభ్యులు నీలేష్ సాథే వెల్లడించారు. దీనితో ఐఆర్‌డిఎఐ తక్షణమే ఎల్ఐసి వాటాలను రెండుకంపెనీల్లో 15శాతానికి తగ్గించుకోవాలని లేనిపక్షంలో మార్కెట్లలో అనిశ్చితికి దారితీస్తుందని హెచ్చరించింది. అవసరమైతే మరికొంత వ్యవధి ఇస్తామేకానీ వాటాశాతం తగ్గించాలని ఐఆర్‌డిఎఐ వెల్లడించింది. బిఎస్ఇ గణాంకాలను చూస్తే ప్రభుత్వరంగంలోని భారతీయ జీవితబీమా సంస్థ 16.25శాతం ఐటిసిలోను, 17.97శాతం ఎల్అండ్‌టిలోను వాటాలుకొనుగోలుచేసింది. ఐటిసి స్టాక్ 0.27శాతం దిగువన 280 చొప్పున వాటా పడితే ఎల్అండ్‌టి వాటాలు నిలకడగా 1178చొప్పున సోమవారం కొనసాగాయి. వివిధ విభాగాల్లో బీమారంగం శరవేగంతో వృద్ధిని నమోదు చేస్తున్నదని ఐఆర్‌డిఎఐ ఛైర్మన్ టిఎస్ విజయన్ అన్నారు. అలాగే బీమాపై అవగాహన కూడా మరింత పెరగాల్సి ఉందని అన్నారు. సాధారణ బీమా వృద్ధి 31శాతంగా ఉంది. జీవితబీమా 25శాతం వృద్ధితో ఉంది. ఐదు లక్షల కోట్ల ప్రీమియం ఒక ఏడాదిలో వసూలయింది. బీమా కంపెనీల నిర్వహణ ఆస్తులు మొత్తం రూ.32 లక్షల కోట్లుగా ఉన్నాయి. సాంకేతికంగా బీమా కంపెనీలు మరింతగా వృద్ధిచెందుతున్నాయని, బీమా ఉత్పత్తుల పంపిణీకి మానవీయకోణం కూడా అవసరమని విజయన్ అన్నారు. కంపెనీ వృద్ధివ్యూహానికి ఏజెంట్ల నియామకాలు కొంతకారణం అవుతాయన్నారు. డిజిటైజే షన్‌లేదా సాంకేతికత మోసాలను అరికట్టలేదని, ఎల్ఐసి ఛైర్మన్ వికెశర్మ అన్నారు. టెక్నాలజీతో పాటే మావవనరులు కూడా సంయుక్తంగా పనిచేస్తేనే మోసాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

బాటా ఇండియా నిర్వహణలాభం రూ.95.5 కోట్లు

ముంబయి, ఆగస్టు 8: పాదరక్షల విక్రేతల్లో అగ్రగామిగా నిలిచిన బాటా ఇండియా తొలిత్రైమాసికం నిర్వ హణ లాభాలు పెరిగాయి. రూ.95.5కోట్లకు చేరింది. మార్కెట్‌నిపుణుల అంచనాలను అధిగమించింది. గత ఏడాది కంటే 12శాతం పెంచుకోగలిగింది. ఎక్కువ రాబడుల వృద్ధి, తరుగుదల ఖర్చులు తగ్గడం వంటివి బాటా ఇండియా జూన్‌త్రైమాసిక లాభాలను పెంచాయి. రాబడులు 663.1 కోట్ల నుంచి 736.1 కోట్లకు పెరిగాయి. నిర్వహణలాభం 85.2కోట్ల నుంచి రూ.95.6 కోట్లకు పెరిగాయి. నికరలాభంపరంగా గత ఏడాది రూ.50.5 కోట్ల నుంచి ఈఏడాది రూ.60.4కోట్లకు పెంచుకోగలిగింది. దీనితో బాటా ఇండియా స్టాక్స్ 52 వారాల గరిష్టానికి చేరాయి. 639.75గా కొనసాగాయి. కంపెనీ తన రిటైల్ విస్తరణలోభాగంగా ప్రస్తుతం ఉన్న స్టోర్లను రెండు, మూడోశ్రేణి నగరాలకు విస్తరిస్తోంది. వివిధ ఉత్పత్తుల కేటగిరీలను కూడా పెంచింది. సంస్థ సంఘటిత వార్షికవృద్ధి 13.1శాతం ఉంటే 2019 ఆర్థికసంవత్సరంలో 33శాతం వృద్ధి ఉంటుందని అంచనా వేసింది.


ఎయిర్‌టెల్ భారతి ఇన్‌ఫ్రాలో వాటావిక్రయం

న్యూఢిల్లీ, ఆగస్టు 8: భారతలోని అతిపెద్ద టెలికాం కంపెనీ భారతి ఎయిర్‌టెల్ తన అనుబంధంగా ఉన్న భారతి ఇన్‌ఫ్రాటెల్‌లో 67.53మిలియన్ల షేర్లను విక్రయించి 2570 కోట్లు నిధులు సమీకరిస్తోంది. రుణభారం తగ్గించేందుకు ఈ వాటాల విక్రయం జరుగుతున్నది. భారతి ఎయిర్‌టెల్‌కు రూ.87,840 కోట్ల రుణం ఉంది. ఈ కేటాయింపులవల్ల గ్లోబల్ టవర్ కంపెనీ ఇన్వెస్టర్లు, ఫండ్ మేనేజర్లు, దీర్ఘకాలిక ఫండ్ సంస్థలు, ఎక్కువ మంది పాత ఇన్వెస్టర్లే ఎక్కువ ఉన్నట్లు కంపెనీ వివరించింది. ఈ లావాదేవీకి యుబిఎస్, జెపిమోర్గాన్‌లు జాయింట్ ప్లేస్‌మెంట్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. కంపెనీ జూన్ త్రైమాసికం నివేదికలోనే పదిశాతం వాటాలను నగదీకరిస్తామని వెల్లడించింది. భారతి ఇన్‌ఫ్రాటెల్‌కు అనుబంధంగా ఉన్న నెట్టెల్‌ఇన్‌ఫ్రాలోని వాటాలను విక్రయిస్తామని వెల్లడించింది. ఎయిర్‌టెల్ మార్చిలోనే 10.3శాతం వాటాలను ఇన్వెస్టర్ల కూటమికి రూ.6193.9 కోట్లకు విక్రయించింది. రుణభారం తగ్గించుకుని పోటీని తట్టుకునేందుకు ఈవిక్రయం జరిపినట్లు తేలింది. అక్టోబరులో ఎయిర్‌టెల్ బోర్డు ఒక కమిటీని ఏర్పాటుచేసి ఇన్‌ఫ్రాటెల్‌లో చెప్పుకోదగిన వాటాను విక్రయించేందుకు బాధ్యతలు అప్పగించింది.

ఐపిఒకు వస్తున్న జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్

రూ.10వేల కోట్ల నిధుల సమీకరణ లక్ష్యం

ముంబయి, ఆగస్టు 8: పెట్టుబడుల ఉపసంహరణలక్ష్యం చేరుకునేందుకు ప్రభుత్వ పరిధిలోని లాభదాయక సంస్థలన్నీ కూడా ఐపిఒలకు వస్తున్నాయి. ఐపిఒద్వారా సమీకరించిన నిధులు ప్రభుత్వం నిర్దేశించిన పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం 75వేల కోట్లకు చేరుకోగలమని అంచనా. ఇందులో భాగంగానే బీమా కంపెనీలు కూడా ఐపిఒలకు క్యూకడుతున్నాయి. సోమవారం జనరల్ ఇన్సూరెన్స కార్పొరేషన్ ఐపిఒకోసం డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. ఐపిఒ మొత్తం 14.22 శాతం వాటాలను జారీచేస్తుంది. ఈషేర్‌విక్రయాలను పర్యవేక్షిస్తున్న ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీల వెబ్‌సైట్లలో ఈ వివరాలు వెలుగుచూసాయి. జిఐసి తన ఐపిఒకోసం సిటీగ్రూప్, యాక్సిస్‌కేపిటల్, డచ్‌బ్యాంకు, హెచ్ఎస్‌బిసి, కోటక్ మహీంద్ర కేపిటల్ వంటి వాటిని నియమించుకుంది. ఐపిఒ ద్వారా సుమారు రూ.10వేల కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ప్రభుత్వం 107.5 మిలియన్ల షేర్లను ఈ ఐపిఒలో విక్రయిస్తుంది. కంపెనీ 17.2 మిలియన్ వాటాలను ప్రైమరీ మార్కెట్ల నుంచి నిధులు సమీకరించేందుకు విక్రయిస్తుంది. జిఐసి ఈ ఐపిఒ ద్వారా వచ్చిననిధులను తన మూలధన బేస్‌ను పెంచుకునేందుకు వినియోగిస్తుంది. ప్రస్తుత కంపెనీ స్థాయిని మరింతగా పెంచుకుని బిజినెస్ పెంచుకునేందుకు దోహదంచేస్తుందని వీటిలో కొంతభాగం సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకుసైతం వినియో




గిస్తుందని అంచనా. అక్టోబరులోకాని, నవంబరులో కానీ ఐపిఒ విడుదలవుతుందని అంచనా. జిఐసి పదివేల కోట్ల ఐపిఒను జారీచేసిన పక్షంలో భారత్‌లో ఇదే రెండో అతిపెద్ద ఐపిఒగా చెప్పుకోవచ్చు. 2010లోప్రభుత్వరంగంలోని కోల్‌ఇండియా రికార్డు స్థాయి ఐపిఒ జారీచేసి 15,200 కోట్లు సమీకరించింది.ఐపిఒకోసం బ్యాంకర్లను నియమించి ప్రభుత్వ వాటాలను కొంతశాతం విక్రయించడం ద్వారా పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాన్ని చేరుకుంటుంది. జిఐసితోపాటే ప్రభుత్వరంగంలోని రైల్ వికాస్ నిగమ్, ఐర్కాన్ ఇంటర్నేషనల్, ఇండియన్ రైల్వేఫైనాన్స్ కార్పొరేషన్, ఇండియన్ రైల్వే కేటరింగ్ అంటూ టూరిజం కార్పొరేషన్, రైట్స్ వంటి సంస్థలు ఐపిఒకు వస్తున్నాయి. జిఐసి డిఆర్‌హెచ్‌పి కూడా ఈ ఐపిఒల జాబితాలోనిదే కావడం గమనార్హం. గతనెలలోనే ఎస్‌బిఐ లైఫ్ తన డిఆర్‌హెచ్‌పిని దాఖలుచేసింది. భారతీయ స్టేట్ బ్యాంకు, బిఎన్‌పి పరిభాస్ తమతమ పరిధిలో 80 మిలియన్లు, 40 మిలియన్ల వాటాలను విక్రయిస్తాయి. ఈ రెండింటి వాటాల విక్రయం ద్వారా ఎస్‌బిఐ లైఫ్‌కు రూ.6వేల నుంచి రూ.7వేల కోట్లు సమకూరుతుంది. గడచిన నెల 14వ తేదీ ఐసిఐసిఐలాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఐసిఐసిఐబ్యాంకు ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ తమ డిఆర్‌హెచ్‌పిని దాఖలుచేసాయి. ప్రభుత్వరంగంలోని మరో బీమా సంస్థ న్యూ ఇండియా అస్యూరెన్స్ కూడా ఐపిఒకోసం డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసేందుకు సిద్ధం అవుతున్నది.

డొల్లకంపెనీల తొలగింపు ఎఫెక్ట్!

భారీగా స్టాక్ మార్కెట్ల పతనం


ముంబయి, ఆగస్టు 8: బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 300 పాయింట్లకుపైగా ట్రేడింగ్‌లో దిగజారింది. ప్రభుత్వం పన్నుల ఎగవేతకు నిర్దేశించిన కొన్ని షెల్ కంపెనీలను తొలగించాలన్న ఆదేశాలు జారీచేయడంతో స్టాక్ సూచీ ఒక్కసారిగా దిగజారింది. సెబి ఒక్కసారిగా 331 డొల్లకంపెనీలపై చర్యలు తీసుకోవాలని జారీచేసిన ఆదేశాలు మార్కెట్లను కుదిపేసాయి. పన్నుల ఎగవేతకోసం మాత్రమే ఈ కంపెనీలు ఉపయోగపడుతున్నాయని, అంతేకానీ ఎలాంటి లావాదేవీలు లేవని సెబి తన నిఘాపత్రంలో పేర్కొంది. వెంటనే వీటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. 30షేర్ బిఎస్ఇ సెన్సెక్స్ 259.48 పాయింట్లు దిగువన 32,014.19 పాయింట్ల వద్ద స్థిరపడితే 50షేర్ నిఫ్టీ సూచి 78.85 పాయింట్ల పతనంతో 9978.55వద్ద స్థిరపడింది. పదివేలకు పైబడిన నిఫ్టీ ఒక్కసారిగా పదివేలపాయింట్ల దిగువకు క్షీణించింది. బిఎస్ఇ వివిధ విభాగ సూచీల్లో ప్రధానంగా రియాల్టీ సూచి 4.53శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ సూచి 2.16శాతం, పిఎస్‌యు 2.08 శాతం, విద్యుత్ 1.88శాతం దిగజారాయి. మెటల్ సూచి ఒక్కటే సెన్సెక్స్‌లో 1.63శాతం పెరిగింది. సెన్సెక్స్‌లో భారీగా నష్టపోయిన సంస్థల్లో డా.రెడ్డీస్ ఐదుశాతం, కోల్ ఇండియా 2.79శాతం, ఐటిసి 2.21శాతం, భారతీయ స్టేట్‌బ్యాంకు 1.82శాతం, పవర్‌గ్రిడ్ 1.7శాతం, క్షీణించాయి. లాభాలుపొందిన సంస్థల్లో టాటాస్టీల్ 2.48శాతం, సిప్లా 2.42



శాతం, బజాజ్ ఆటో 0.97శాతం,హిందూస్థాన్ యూనిలీవర్ 0.24శాతం, అదానిపోర్టులు 0.23 శాతం చొప్పున లాభపడాయి. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ముందురోజు 199.21కోట్ల వాటాలను కొనుగోలుచేసారు. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు 308.15 కోట్ల వాటాలను కొనుగోలు చేసినట్లు తేలింది. మార్కెట్లు ఒక్కసారిగా దిగజారడంతో బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో జాబితా అయిన కంపెనీల మార్కెట్ విలువలు కూడా పడిపోయాయి. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంక్‌సూచి 23శాతం ఈ ఏడాది పెరిగింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్‌నేషనల్ బ్యాంకులు క్షీణించడంతో 2.8శాతం దిగజారింది. ఇంధన రంగ స్టాక్స్ ఇండియన్ ఆయిల్ కార్పొ రేషన్, భారత్ పెట్రోలియం కంపెనీలు ఎక్కువ నష్టపోయాయి. 3.4శాతం, 3.7 శాతంగా ఉన్నాయి. నిఫ్టీ మెటల్ సూచి కూడా 3శాతంపెరిగింది. మూడేళ్లలో గరిష్టస్థాయికి చేరింది. టాటాస్టీల్, నోవాలిస్ హిందాల్కో ఇండస్ట్రీస్ విభాగంకంపెనీలు మార్కెట్లకు మద్దతునిచ్చాయి. ఆసియా కంపెనీలషేర్లు నిలకడగా ముగిసాయి. చైనాట్రేడ్ గణాంకాలు కొంత మేర ఒత్తిడిపెంచాయి.కరెన్సీ,కమోడిటీ మార్కెట్లు కొంత అనిశ్చితితో ముగిసాయి. మోర్గాన్ స్టేన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్ ఆసియాపసిఫిక్‌షేర్లు జపాన్ బైట ప్రాంతంలో స్వల్పలాభాలతో ముగిసాయి.

ఆప్టిమస్ నుంచి బ్లాక్‌బెర్రీ కీలైన్ ఎడిషన్

హైదరాబాద్, ఆగస్టు 8: ఆప్టిమస్ ఇన్‌ఫ్రాకామ్ సొంతంగా ఈరోజు బ్లాక్‌బెర్రీ కీవన్ పరిమిత ఎడిషన్ స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించింది. ఆప్టిమస్ తనకు ఉన్న దీర్ఘకాలిక నిబద్ధతతో లైసెన్సింగ్ ఒప్పందంద్వారా బ్లాక్‌బెర్రీ బ్రాండ్‌కు చెందిన మొదటి పరికరం బ్లాక్‌బెర్రీ కీవన్ పరిమిత ఎడిషన్ బ్లాక్‌ను ఉత్పత్తిచేసింది. అమెజాన్ ఇండియాపై ఈ కీవన్‌ను అందుబాటులోకి తెచ్చింది. అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లో కొనుగోలుచేస్తే క్రెడిట్‌కార్డుసభ్యులకు 4 వేల బోనస్‌పాయింట్లు ఇస్తున్నట్లు వెల్లడించింది. బ్లాక్‌బెర్రీ కీవన్ కస్టమర్లు వొడాఫోన్ కస్టమర్లు మూడునెలల కాలానికి అదనంగా 75 జిబి డేటాను పొందుతారని వెల్లడించారు. వ్యాపార కస్టమర్ల అవసరాలను ఈ కీవన్ తీరుస్తుందని ఆప్టిమస్ ఇన్‌ఫ్రాకామ్ ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ హార్దిప్‌సింగ్ వెల్లడించారు. 4.5అంగుళాల డిస్‌ప్లే, కార్నింగ్‌గొరిల్లా గ్లాస్, కీబోర్డ్‌తోపాటు టచ్‌డిస్‌ప్లేకూడా అందుబాటులో ఉంది. 4జిబిరామ్, 64జిబి నిల్వసామర్థ్యంతో ఉన్న ఈపరికరం బిజినెస్‌వ్యక్తులకు ఎంతో మేలుచేస్తుందన్నారు. 8ఎంపి ముందుకెమేరా, 12ఎంపిఆటోఫోకస్ వెనుకకెమేరాలున్నాయి. బ్లాక్‌బెర్రీహబ్‌లో ఎన్నోఇన్‌బిల్ట్ యాప్‌లు పొందే సౌకర్యంఉన్నట్లు కంపెనీ వెల్లడించింది.



తెలంగాణలో ఇండియా ఆన్‌లైన్ విస్తరణ

హైదరాబాద్, ఆగస్టు 8: ఇంటర్‌లింక్డ్ వెబ్‌సైట్స్‌తో భారత్‌లోని అతిపెద్ద ఆన్‌లైన్ నెట్‌వర్క్ ఇండియా ఆన్‌లైన్ తాజాగా హైదరాబాద్‌నగరానికి విస్తరించింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మార్కెట్‌వనరులను అందుకునేందుకు భారీవిస్తరణ ప్రణాళికను అమలుచేస్తోంది. ఇప్పటికే నగరంనుంచి 150కిపైగా కస్టమర్ల నెట్‌వర్క్‌ను పొందిన కంపెనీ ఇపుడు తన గెట్ ఆన్‌లైన్ వేదికపైకి చిన్న,మధ్యతరహా సంస్థల నమోదులో నాలుగురెట్లవృద్ధిని లక్ష్యంగా నిర్దేశించుకుంది. హైదరాబాద్ ఆన్‌లైన్ డాట్ ఇన్ అనే వెబ్‌సైట్ ఎస్ఎంఇలకు వన్‌స్టాప్ డిజిటల్‌మార్కెటింగ్ సొల్యూషన్‌గా ఉంది. అనేక ఫీచర్లతో కూడిన బిజినెస్ వెబ్‌సైట్‌తో సహాఅందమైన ఆన్‌లైన్ ఉనికిని అందిస్తుంది. హైదరాబాద్‌నుంచి కంపెనీ స్థానిక భాగస్వామి సురేఖాన్ టెక్నోసాఫ్ట్ గడచిన ఆరునెలల్లో 200శాతం వృద్ధిని సాధించింది. ఈ వెబ్‌సైట్ ఇపుడు హైదరాబాద్‌నుంచే 1500 ఎస్ఎంఇలను రిజిస్టరుచేసుకోగలిగింది. ఎండి సిఇఒ రాజ్‌కుమార్ జలాన్ మాట్లాడుతూ మెడికల్, ఆతిధ్యం, విద్యారంగానికి చెందిన ఎస్ఎంఇలు తమవద్ద 34శాతం వరకూఉన్నాయని, అన్ని విభాగాల చిన్న,మధ్య తరహా సంస్థలు డిజిటల్‌మార్కెటింగ్ పరిష్కారాలను ఎంతో కోరుకుంటున్నాయ నడానికి ఇదే నిదర్శనంగా చెపుతున్నారు.

డీలర్‌నెట్‌వర్క్ విస్తరణలో పియోజియో



హైదరాబాద్, ఆగస్టు8: పియోజియో వాహనాలు అపే ఆటోలకు కొత్త డీలర్‌షిప్‌ను వర్షిత మోటార్స్‌ను నగరంలో పియోజియో కంపెనీ ఎంపికచేసింది. విక్రయాలు,సేవలు, విడిభాగాలు కూడా వర్షితా మోటార్స్‌లోనే లభిస్తాయని నవదుర్గాగ్రూప్‌కు చెందిన వర్షిత మోటార్స్ అధినేతలు వెల్లడించారు. కూకట్‌పల్లి, నాంపల్లి, సంగారెడ్డి, వికారాబాద్, జహీరాబాద్ ప్రాంతాల్లో పియోజియో సేవలను తమతమషోరూంలలో అందిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు వివరించారు. పియోజియోగ్రూప్‌నకు 100శాతం అనుబంధంగా ఉన్న కంపెనీ తన కార్యకలాపాలను విక్రయిస్తోంది. కంపెనీ మూడు, నాలుగు చక్రాల డీజిల్‌పెట్రోలు, సిఎన్‌జి, ఎల్‌పిజి వేరియంట్లలో విక్రయిస్తోంది. దేశంలో ఇప్పటివరకూ రెండుమిలియన్ల కస్టమర్లకు తమ వాహనాలు అందించామని, 35దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు పియోజియో కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు హెచ్ఎస్ గోయిండి, సీనియర్ ఉపాధ్యక్షులు మాలిండ్‌కపూర్‌లు వెల్లడించారు. ప్రాంతీయ మేనేజర్ బిజు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్షిత మోటార్స్ అధినేత అభిషేక్ తోష్నివాల్ మాట్లాడుతూ 3వీలర్ రిటైల్ ఫైనాన్స్‌లోసంస్థకు ఎంతో ప్రాముఖ్యతఉందని, 2400మందికిపైగా కస్టమర్లు తమకు ఉన్నట్లు తెలిపారు.

తెలంగాణ మార్కెట్‌కు ఫోర్స్‌మోటార్స్ 'ట్రావెలర్‌టి2'

హైదరాబాద్, ఆగస్టు 8: ఫోర్స్ మోటార్స్ నుంచి 20సీట్ల వేరియంట్ ట్రావెలర్ టీ2ను హైదరాబాద్ మార్కెట్‌లో విడుదలచేసారు. కొత్తట్రావెలర్ వ్యాన్ ప్రయాణీకులకు ఎంతో అనువుగా ఉండటమే కాకుండా అదనపుఫీచర్లతో వస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఫోర్స్ మోటార్స్ ఆర్అండ్‌డి విభాగంలోనే అభివృద్ధిచేసిన ట్రావెలర్ టి2-3350కు మంచిమార్కెట్ రాబట్టగలమని కంపెనీ ప్రతినిధులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో అన్నింటికంటే నాలుగుశాతం తేలికగా ఉంటుందని సాబూ వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వెల్లడించింది. ఫోర్స్‌మోటార్స్ 18నెలల గ్యారంటీతోలేదా 1.5 లక్షల కిలోమీటర్ల గ్యారంటీ వస్తుంది. పదివేల కిలోమీటర్లు లేదా రెండునెలల వరకూ ఉచిత సేవలు అందిస్తున్నట్లు వెల్లడించింది. కంపెనీ సేల్స్ డిజిఎం క్షితిజ్ హార్నే, సాబూ ఎండి ప్రశాంత్ సాబూలు మాట్లాడుతూ దక్షిణాది మార్కెట్‌కోసం ట్రావెలర్ టి2ను తీర్చిదిద్దినట్లు వెల్లడించారు. చిన్న చిన్న ఫ్యాక్టరీల్లో ఉద్యోగుల రవాణాకు, కుటుంబాలు పర్యాటక యాత్రలకు ఈ వాహనాలు ఎంతో అనువుగా ఉంటాయని ప్రశాంత్‌సాబూ వెల్లడించారు.



హైదరాబాద్‌కు మార్గ్ ఇఆర్‌పిసేవల విస్తరణ

హైదరాబాద్,ఆగస్టు8: ఇంటిగ్రేటెడ్ బిజినెస్‌మేనేజ్‌మెంట్ సేవలు అందిస్తున్న మార్గ్ ఇఆర్‌పి తన సేవలను విస్తరించింది. తెలంగాణలో మార్గ్ ఇఆర్‌పికేర్‌సెంటర్‌ను ప్రారంభించింది. వస్తుసేవలపన్ను అమలు క్లిష్టతర మైన నేపథ్యంలో ఈకేర్‌సెంటర్‌పరిశ్రమలు, వ్యాపారులకు సహకరిస్తుందని మార్గ్‌ఇఆర్‌పి ఎండి సుధీర్‌సింగ్ వెల్లడించారు. క్లయింట్లకు సులభపూర్వక సేవలు దగ్గరచేయడమే లక్ష్యంగా ఈసెంటర్‌ను ప్రారంభించినట్లు ఆయన అన్నారు. తమకు దేశవ్యాప్తంగా ఏడు లక్షలమందికిపైగా కస్టమర్లు ఉన్నారని వారికి సేవలను విస్తరించడమే తమ లక్ష్యంగా వెల్లడించారు.

చట్టసభల్లో బిసిలకు 50% రిజర్వేషన్‌కు కృషి చేస్తాం

కేంద్ర మంత్రులు దత్తాత్రేయ, రాందాస్ అథవాలే

న్యూఢిల్లీ, ఆగస్టు 8 ప్రభాతవార్త: పార్లమెంటులో బిసి బిల్లు పెట్టి చట్టసభల్లో యాభైశాతం రిజర్వేషన్లు పెట్టేందుకు కృషి చేస్తామని కేంద్రమంత్రులు బండారు దత్తాత్రేయ, రాందాసు అథవాలే మంగళవారం ప్రకటించారు. న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన బిసిల సమావేశానికి ఆర్.కృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రులు సమావేశంలో ఒక అడుగు ముందుకేసి బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు అమలుచేయాల్సిన ఆవశ్యకత ఉందని గట్టిగా సమర్థించారు. బండారు దత్తాత్రేయ ప్రసంగిస్తూ ప్రధాని మోడీ బిసిల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుంటే ప్రతిపక్షాలు అడ్డు తగులుతున్నాయని విమర్శించారు. ఇటీవల జాతీయ బిసి కమిషన్‌కు రాజ్యాంబద్ధమైన హోదా కల్పిస్తే రాజ్యసభలో కాంగ్రెస్‌పార్టీ అడ్డుతగిలి బిసిబిల్లు పాస్ కాకుండా బిసిలకు అన్యాయం చేసిందని విమర్శించారు. ఇంతచిన్న దానికే అడ్డుతగిలితే రేపు బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు పెడితే కాంగ్రెస్ మద్దతిస్తుందా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని కృష్ణయ్య చేస్తున్న


మంగళవారం న్యూఢిల్లీలోని ఎపిభవన్‌లోజరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు దత్తాత్రేయ, అథవాలే, బిసి నేత కృష్ణయ్య తదితరులు

పోరాటానికి దత్తాత్రేయ పూర్తి మద్దతు ప్రకటించారు. మరో కేంద్రమంత్రి రాందాస్ అథవాలే ప్రసంగిస్తూ బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టకపోవడం వల్ల అన్యాయం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యానికి అర్థమేలేకుండా పోయిందన్నారు. బిసిల జాబితాలో 2600 కులాలు ఉంటే 2550 కులాలు ఇంతవరకు పార్లమెంటులో అడుగుపెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిల్లో అత్యంత వెనుకబడిన కులాలున్నాయని వీరికి విద్యా, ఉద్యోగ రాజకీయరంగాల్లో ఇంతవరకు కనీస ప్రాతినిధ్యంలేదని, 10వ వరకు చదవని కులాలు 900 ఉన్నాయన్నారు. అందుకే బిసికులాలను 6 గ్రూపులుగా వర్గీకరించడానికి ప్రయత్నం చేద్దామన్నారు. 44 ఏళ్లుగా 9వేలకు పైగా ఉద్యమాలు చేసి రికార్డు సృష్టించిన కృష్ణయ్య నాయకత్వంలో బిసిలకు రాజకీయ రిజర్వేన్లు ఖచ్చితంగా సాధించి తీరుతామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామియై తమ రిపబ్లిక్ పార్టీ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టేవరకు మద్దతుంటుందన్నారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రిజర్వేషన్లు సాధించడమే తన అంతిమ లక్ష్యమని, విజయం సాధించేవరకు వదలిపెట్టమన్నారు. త్వరలో జాతీయస్థాయిలో బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సభలో ఎపి, తెలంగాణకు చెందిన బిసి నాయకులు గుజ్జకృష్ణ, శంకరరావు, మల్లేష్ యాదవ్, వరప్రసాద్‌యాదవ్, ఆర్.సత్యనారాయణ, నీల వెంకటేష్, వేణుమాధవ్, గుజ్జరమేష్, దాసకర్తి చారి, శారదాగౌడ్, బిక్షపతి, రామలింగం తదితరులు ప్రసంగించారు సభకు కోలా జనార్థన్ సమన్వయకర్తగా వ్యవహరించగా.. రెండు రాష్ట్రాలకు చెందిన బిసి ఉద్యోగ, కుల, సంఘాలకు చెందిన వందలాది మంది నాయకులు పాల్గొన్నారు.

రాహుల్‌జీ! భద్రత వద్దని ఎక్కడికెళ్తున్నారు?

లోక్‌సభలో హోంమంత్రి రాజ్‌నాథ్ నిలదీత
ప్రోటోకాల్ వాహనం వద్దన్నందునే ఘటన
రక్షణ సిబ్బందిని ఎందుకు తిరస్కరిస్తున్నారో చెప్పాల్సిందే



న్యూఢిల్లీ, ఆగస్టు 8 : రాహుల్‌గాంధీ గుజరాత్ పర్యటనలో భద్రతా వైఫల్యం ఎక్కడా లేదని తేల్చి చెప్పారు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్. మంగళవారం లోక్‌సభలో కాంగ్రెస్‌పార్టీ రాహుల్ కాన్వాయ్‌పై జరిగిన దాడికి నిరసన వ్యక్తంచేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయటంపై హోంమంత్రి మండిపడ్డారు. వాస్తవాలు కాంగ్రెస్‌పార్టీ సభ్యులు చూడకుండా మాట్లాడుతున్నారని, రాహుల్‌గాంధీ తన పర్యటనల సంద ర్భంగా భద్రతని ప్రక్కకు పెడుతుండటం వల్లే ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఇందుకు కారణాలేంటని నిల దీసారు. ఇప్పటికి గత రెండేళ్లుగా 6 విదేశీ పర్యటనలకు వెళ్లారని, దేశంలో పలు ప్రాంతాలలో పర్యటనలకు వెళ్లే క్రమంలో ఆయన ఎక్కడెక్కడికి వెళ్తున్నదీ ప్రభుత్వానికి ముందుగా తెలియజేయాలి. ఎస్పీజీ సిబ్బందిని తమతో తీసుకు వెళ్లాలి. కానీ రాహుల్ ఈ రెండు పనులూ చేయరు. ఎస్పీజీని ఎందుకు తిరస్కరిస్తున్నారో చెప్పాల్సిన బాధ్యత ఆయనదేనని అన్నారు మంత్రి.

రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటన సందర్భంగా అక్కడి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు ప్రోటోకాల్‌ని అనుసరించి చేసిందని, విమానాశ్రయం వద్ద బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని సైతం ఉంచిందని వివరించారు. అయితే తనకు కల్పించిన సెక్యూరిటీని, వాహనాన్ని కాదనుకుని తన ప్రయివేటు కార్యదర్శితో కలిసి వేరొక వాహనాన్ని రాహుల్‌గాంధీ ఎంచుకున్న తీరు ఎంత వరకు సమంజసమన్నారు. భద్రతా సిబ్బంది తమ వాహన ఏర్పాటు విషయాన్ని రాహుల్‌కు చేరవేసినా ఆయన తిరస్కరించారని, అయినప్పటికీ భద్రతా సిబ్బంది రాహుల్ వాహనాలను అనుసరించారని చెప్పారు. పదే పదే వాహనాలు మారుస్తూ గుజరాత్‌లో తిరగటం వల్ల ఏ వాహనం ఎక్కారో గుర్తించడం కొంత ఇబ్బందికరమైందని, సెక్యూరిటీ పద్ధతులు, సిబ్బంది సూచనలు రాహుల్ పాటించకపోవటం వల్లే ఈ ఘటన జరిగిందని స్పష్టం చేసారు రాజ్‌నాథ్. గుజరాత్‌లో రాహుల్‌పై దాడి జరిగిన మరుక్షణమే అక్కడి సర్కారు స్పందించి చర్యలు చేపట్టిందని, ఈ క్రమంలోనే బిజెపికి చెందిన పార్టీ నేతతో సహా మరి ముగ్గురిని అరెస్టు చేసిన విసయం కాంగ్రెస్‌పార్టీ గమనించాలని సూచించారు.

కాశ్మీర్‌లో రాళ్లురువ్వుతోంది ఉగ్రవాదులైతే..

మరి గుజరాత్‌లో రాళ్లు విసిరింది ఏ వాదులో?

లోక్‌సభలో విరుచుకుపడ్డ కాంగ్రెస్ సభ్యుడు ఖర్గే- కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌పై మండిపడ్డ కాంగ్రెస్
అడిగినదానికి మినహా అన్నీ చెప్తున్నారని ఆగ్రహం



న్యూఢిల్లీ, ఆగస్టు 8 : సీనియర్ నేత మల్లిఖార్జున ఖార్గే బిజెపి కార్యకర్తలను ఉగ్రవాదులతో పోలుస్తూ మాట్లాడటంపై దుమారం రేగింది. మంగళవారం లోక్‌సభలో ఆయన రాహుల్‌పై గుజరాత్‌లో జరిగిన రాళ్ల దాడిపై మాట్లాడుతూ కాశ్మీర్‌లో పోలీసులపై రాళ్లు రువ్వుతోంది తీవ్రవాదులు, ఉగ్రవాదులంటూ కేంద్ర ప్రభుత్వం తమ అసమర్ధతని చెప్పుకుంటోందని, మరి గుజరాత్‌లో రాహుల్ గాంధీపై రాళ్లురువ్విన వారు ఏ తరహా తీవ్రవాదులో కూడా ప్రభుత్వం సలహా ఇస్తే బాగుంటుందని వ్యాఖ్యానించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి నేతలు ఒక్కసారిగా లేచి నిలబడటంతో ఖార్గేకు మద్దతుగా కాంగ్రెస్ సభ్యులు కూడా నిలబడి నినాదాలు చేయటంతో సభ హోరెత్తింది. ఈ దశలో స్పీకర్ ఎంత నిలవరించినా సభ అదుపులోనికి రాకపోవ టంతో వాయిదా పడింది. తాము అడిగే ప్రశ్నకు జవాబు మినహా హోంమంత్రి సభలో అన్నింటి పైనా వివరణ లిస్తున్నారంటూ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేత శశిరుథీర్ భగ్గుమన్నారు. ఆయన పార్లమెంటు బైట మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ, ఇటీవల గుజరాత్‌లో తమ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ పర్యటన విషయంలో అక్కడిరాష్ట్ర ప్రభుత్వం సెక్యూరిటీ ఏర్పాట్లలో, ప్రోటోకాల్‌ని సైతం పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందునే కాన్వాయ్‌పై బిజెపి కార్యకర్తల దాడి జరిగిన విషయమై సభలో ప్రశ్నిస్తే హోంమంత్రి సూటిగా సమాధానం ఇవ్వటం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. సమస్యను ప్రక్కదోవపట్టించేలా మాట్లాడటంలో రాజ్‌నాథ్ సిద్ధహస్తులని వ్యాఖ్యానిస్తూ, తమ నేత పెనుముప్పు పొంచి ఉన్నందునే భద్రతాపరంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సి బాధ్యత ఆయా రాష్ట్రప్రభుత్వాలపై ఉన్నప్పటికీ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయకపోవటంవల్లే దాడులు జరిగాయని అన్నారు. ఈ విషయంలో మంత్రి సభలో ఇచ్చినజవాబు తమకు ఏమాత్రం సంతృప్తి నివ్వ లేదన్నారు. తమనేత బుల్లెట్‌ప్రూఫ్ వాహ నాన్నితీసుకోలేదంటూ గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారని, వాస్తవానికి ప్రతి నాయకుడు ప్రజలతో మమేకమై ఉండాలని అనుకుంటాడని, అలాగే ప్రతి సందర్భంలోనూ హోదాలను వినియోగించి, బుల్లెట్‌ప్రూఫ్ వాహనం వాడాలని భావించడని అన్నారాయన. ఈ క్రమంలోనే పార్టీనేతల కారులో ముందుకు వెళ్లిన తమ నేతపై దాడికి పాల్పడటం ఖచ్చితంగా భద్రతా వైఫల్య మేనన్నారు శశిరూథర్.

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నాయీ బ్రాహ్మణులను ఆర్థికంగా పరిపుష్టం చేసేదిశగా ప్రభుత్వం ముందడుగు

నాయీ బ్రాహ్మణులకు 250 కోట్ల నిధులు కేటాయింపు
కుల వృత్తులను బలోపేతం చేయడం ద్వారానే బంగారు తెలంగాణ: మంత్రి జోగు రామన్న


రిబ్బన్ కట్‌చేస్తున్న మంత్రి జోగురామన్న, తలసాని, శ్రీనివాస్‌గౌడ్‌లు

బేగంపేట ఆగస్టు 8,ప్రభాతవార్త: గ్రామీణప్రాంతాల్లోఉన్న నాయి బ్రాహ్మణులను ఆర్థికంగా పరిపుష్టం చేసే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందని, ఇందులో భాగంగా నాయి బ్రాహ్మణులకు 250కోట్ల నిధులను కేటాయించిందని మంత్రి జోగురామన్న అన్నారు. మంగళవారం బేగంపేట ప్యాలెస్‌లో నాయి బ్రాహ్మణులకు ఆధునిక హెయిర్‌స్టైల్స్, బ్యూటీషియన్ యంత్రాల ప్రదర్శన, అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు జోగురామన్న,తలసాని శ్రీనివాస్‌యాదవ్,ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌లతోపాటు నాయి బ్రాహ్మణ సంఘాల నేతలు పాల్గొన్నారు. నాయి బ్రాహ్మణుల ఆధునిక హెయిర్‌స్టైల్స్, బ్యూటీషియన్ యంత్రాల అవగాహనా కార్యక్రమంలో జోగు రామన్న మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి అన్నిరకాలైన కులవృత్తులలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, నాయిబ్రాహ్మణులు ఆధునికతకు దూరంగా సంప్రదాయ పనిముట్లపైనే ఆధారపడుతున్నారన్నారు. నాయి బ్రాహ్మణులు పల్లెల్లో నేటికీ పాత పద్ధతులనే అనుసరిస్తున్నారని, దీనిలో మార్పులు తెచ్చి వారికి ఆధునిక పనిముట్లను సబ్సిడీ పద్ధతిలో అందజేసేందుకు ప్రభుత్వం వినూత్నంగా మొబైల్ సెలూన్లను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. వీరి కోసం ఈ ఏడాది ప్రభుత్వం 250కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. మంత్రి తలసాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ బీసీల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ఇందులో భాగంగా పాడిపశువులు,గొర్రెలు,కోళ్లు వంటి వాటిని అందజేసేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, ఎంబీసీ ఛైర్మన్ శ్రీనివాస్, బిసి కమీషన్ సభ్యులు గౌరీ శంకర్, ఆంజనేయులు గౌడ్, బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అశోక్‌కుమార్, నాయి ఫెడరేషన్ ఎండీ రమాదేవి. కార్పోరేటర్ ఉప్పల తరుణి,నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు దేవరకొండ నరేందర్‌రావుతో పాటు 2వేల పైచిలుకు నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ కనిపించడం లేదు

ఎంపి మిస్సింగ్ పేరుతో అమేథీలో పోస్టర్లు
ఇది బిజెపి పనేనంటూ కాంగ్రెస్ రుసరుసలు



అమేథీ, ఆగస్టు 8 : తమ పార్లమెంటు సభ్యుడు రాహుల్‌గాంధీ కనిపించడం లేదంటూ ఆమేథీ నియోజక వర్గంలో పోస్టర్లు దర్శనమివ్వటంతో కాంగ్రెస్‌పార్టీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కాంగ్రెస్ పార్టీకి ఆదినుంచి రాయ్‌బరేలి, అమేథీలు అండగా ఉంటున్నాయి. ఉత్తర ప్రదేశ్‌లోని ఈ రెండు నియోజకవర్గాలకు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు ప్రాతినిధ్యం వహిస్తుండగా, తాజాగా జరిగిన శాసనసభ ఎన్నికలలో ఈ నియోజక వర్గాలలో సైతం కాంగ్రెస్ పూర్తి పట్టుని కోల్పోయింది. ఈ క్రమంలోనే పలు శాసనసభ నియోజకవర్గాల నుంచి బిజెపి శాసనసభ్యులు ఎన్నిక అయిన విషయం తెలిసిందే. దీంతో గత కొంత కాలంగా రాహుల్ గాంధీ అమేథీ వైపు కన్నెత్తి చూడటమే మానేసారు. పార్లమెంటు సభ్యుడిగా ఈ ప్రాంతంలో పర్యటించేందుకు ఆసక్తి చూపక పోవటమే కాకుండా పార్లమెంటు నిధులతో చేయాల్సి అభివృద్ధి కార్యక్రమాలూ పక్కకు నెట్టేయటంతో రాహుల్‌గాంధీతోనే ఇక తేల్చుకోవాలని అనుకున్నారో ఏమో? ఆయన కనిపించడంలేదని, ఎవరికైనా కనిపిస్తే ఈ నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలియ జేయాలంటూ గోడపత్రికలు ముద్రించి పలు చోట్ల అంటించారు. ఈ పని బిజెపి చేసి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ తమ దైన శైలిలో ఆరోపణలకు దిగుతుంటే, జనాన్ని పట్టించుకోకుంటే పరిస్థితి ఇలానే ఉంటుందని బిజెపి నేతలు ప్రత్యారోపణలకు దిగుతున్నారు. మరోవైపు అమేథీకి రాహుల్‌ని పంపకుంటే, రాబోయే లోక్‌సభ ఎన్నికలలో మరింత దిగజారుతామన్న ఆందోలన కాంగ్రెస్ శ్రేణులలోనూ వినవస్తోంది.

నకిలీ విత్తనాలు అమ్మిన నేరగాడు జానకీరాంపై పిడి అమలు


నకిలీ విత్తనాలు అమ్మి పిడి కింద జైలు పాలయిన జానకీరాం

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: నకిలీ విత్తనాలు అమ్మి రైతులను నిండా ముంచి కొందరి ఆత్మహత్యకు కారణమైన గోపీకృష్ణ, సృష్టి అనే కంపెనీల అధినేత చిన్నం జానకీరాం అలియాస్ గోపీకృష్ణపై పిడి అమలు చేస్తూ రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. జానకీరాం తన తండ్రి స్థాపించిన గోపీకృష్ణ అనే విత్తనాల కంపెనీకి 2004లో అధినేతగా వచ్చాడు. బిఎస్‌సి కంప్యూటర్స్ చదివిన జానకీరాం మొదటి నుంచి నేర ప్రవృత్తి కలవాడు. 2004 నుంచి విత్తనాల కంపెనీని నిర్వహిస్తున్న జానకీరాం కొంత కాల ం క్రితం సృష్టి అనే మరో కంపెనీని ఏర్పాటు చేసి నకిలీ విత్తనాల విక్రయాలకు తెరలేపాడు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్‌పూర్ కేంద్రంగా ఇతని కంపెనీలు నడుస్తుండగా ఈ కంపెనీల నుంచి నకిలీ పత్తి విత్తనాలు, ఇతర పంటలకు చెందిన విత్తనాలు తయార వుతున్నాయి. ఇదే సమయంలో ఇతని కంపెనీల తరపున ఏజెంట్లుగా, డీలర్లుగా వున్న వారు కూడా ఎలాంటి అర్హతలు లేని వారుగా తేలింది. కనీస విద్యార్హత లేని వారిని జానకీరాం తన కంపెనీల తరపున డీలర్లు, ఏజెంట్లుగా నియమించాడు. ఈ కారణంగా జానకీరాం కంపెనీల నుంచి విత్తనాలు కొన్న వందలాది మంది రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోగా కొందరు రైతులు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన నకిలీ విత్తనాల వ్యవహారంపై కఠినంగా వ్యవహరించాలని సర్కారు ఆదేశించడంతో రాచకొండ పరిధిలో విత్తనాల కంపెనీలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా హయత్‌నగర్ పరిధిలోని జానకీరాంకు చెందిన రెండు కంపెనీలలో నకిలీ విత్తనాల బండారం రట్టయింది. అయితే అంతకు ముందే జానకీరాంపై నకిలీ విత్తనాలు, అడ్డగోలు వ్యాపారాలకు సం బంధించి రెండు కేసులున్నాయి. తాజాగా మూడవ కేసు కూడా నమోదవడంతో జానకీరాంను గత జూన్ నెల 27వ తేదీన అరెస్టు చేశారు. జానకీరాంతో పాటు మరి కొందరు నకిలీ విత్తనాల వ్యవహారంలో అరెస్టయ్యారు. కాగా జానకీరాంపై మూడు కేసులుండడంతో అతనిపై పిడి అమలు చేస్తూ కమిషనర్ మహేష్ భగవత్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం చర్లపల్లి జైల్లో వున్న జానకీరాంను ఇదే జైల్లో ఏడాది పాటు వుంచాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. రాచకొండ పరిధిలో ఇప్పటి వరకు పలు రకాల నేరాలు చేసిన అనేకమంది నేరగాళ్లపై పిడి అమలు చేసినా నకిలీ విత్తనాల కేసులో ఒక వ్యాపారిపై ఇది అమలవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

టివిఎస్ నుంచి జూపిటర్ క్లాసిక్



చెన్నై,ఆగస్టు 8: దేశీయ ద్విచక్రవాహన కంపెనీ టివిఎస్ మోటార్స్ తన ప్రతిష్టాత్మక స్కూటర్ జూపిటర్‌లో కొత్త క్లాసిక్ మోడల్‌ను తెచ్చింది. ఢిల్లీ ఎక్స్‌షోరూం ధరగా రూ.55,266 లుగా ప్రకటించింది. త్వరలోనే దేశంలోని అన్ని షోరూమ్ లలో ఈ స్కూటర్ అందుబాటులోనికి వస్తుంది. ప్రస్తుతం ఉన్న జూపిటర్‌కు కాస్త భిన్నంగా టివిఎస్ ఈ కొత్త స్కూటర్‌ను తీర్చి దిద్దింది. సరికొత్త రంగుల్లో కాకుండా గుండ్రని అద్దాలను వాహ నానికి అమర్చారు. వీటివల్ల జూపిటర్ మరింత ఆకర్షణీయంగా ఉంటుందని, ఇంజన్ సామర్థ్యంలో ఎలాంటి మార్పు లేదని కంపెనీ ఉపాధ్యక్షుడు అనిరుద్ధ హాల్దార్ వెల్లడించారు. 110సిసి సామర్థ్యంతో ఇంజన్ 7.9బిహెచ్‌పి శక్తిని విడుదలచేస్తుంది.

పేటిఎం నుంచి పోస్ట్‌కార్డ్ ఫీచర్

హైదరాబాద్, ఆగస్టు 8: డిజిటల్ చెల్లింపులసేవల సంస్థ పేటిఎం కొత్తగా వినియోగదారులకు రెండు ఫీచర్లను ప్రవేశపెట్టింది. పేటిఎం పోస్ట్‌కార్డ్ ఈ ఆప్షన్‌తో సందేశాలద్వారా బంధువులు,స్నేహితులకు కానుకగా సొమ్ములు పంపించుకోవచ్చు. రెండోఫీచర్ ఫోన్‌బుక్‌ద్వారా కూడా నేరుగా డబ్బు పంపించే వెసులుబాటు కల్పిస్తూ ఈ ఫీచర్లను అందుబాటులోనికి తెచ్చింది. పేటిఎం పోస్ట్‌కార్డ్ ఆప్షన్ ఐఒఎస్, ఆండ్రాయిడ్ ఫోన్లలో అందు బాటులోనికి తెచ్చింది. ఫోన్‌బుక్ ఫీచర్‌మాత్రం కేవలం ఆండ్రాయిడ్‌ఫోన్లకే పరిమితంచేసింది. ప్రస్తుతం ఆండ్రాయిడ్‌ఫోన్లలో అందుబాటులో ఉన్న ఆప్షన్‌తో ఆటోమేటిక్‌గా వాలెట్‌కి డబ్బులు యాడ్ చేసుకునే సదుపాయం ఉంది. మరో వారంరోజుల్లో ఐఒఎస్ యూజర్లకు సైతం అందుబాటులోనికి తెస్తామని పేటిఎం వెల్లడించింది. పోస్ట్‌కార్డ్‌ఫీచర్‌లో ముందు పేటిఎంలో ఉన్న పోస్ట్‌కార్డ్ ఆప్షన్‌పై క్లిక్‌చేయాలి. ఎవరికైతే పోస్ట్‌కార్డ్ ద్వారా సొమ్ములు పంపాలనుకుంటున్నారో వారి ఫోన్ నెంబరు నమోదుచేయాలి. తర్వాత మెసేజ్‌తోపాటు ఎంత డబ్బు పంపుతున్నారో ఆ మొత్తం జతచేయాలి. ఏసందర్భంలో ఈ పోస్ట్‌కార్డ్ గిఫ్ట్ పంపాలనుకుంటు న్నారన్న ఆప్షన్ కూడా పేటిఎంలో ఉంటుంది. అంటే పండుగ సందర్భాలు లేక ధన్యవాదాలు చెపుతు గిఫ్ట్ పంపుతున్నారా అనే ఆప్షన్లు పేటిఎంలలో ఉంటాయి. ఇక ఫోన్‌బుక్ ఫీచర్‌లో సొమ్ములు పంపించాలంటే ముందు పేటిఎం యాప్‌ను అప్‌డేట్ చేసుకుని తర్వాత ఫోన్‌బుక్‌లో సెండ్‌మనీ ఆప్షన్ ఉంటుంది. ఎంతసొమ్ము పంపాలనుకుంటున్నారో ఎంటర్ చేసి క్లిక్‌చేస్తే సదరు వ్యక్తికి సొమ్ము చేరిపోతుందని కంపెనీ వెల్లడించింది.


ఆ చోటు మసీదుదే... అయితే కాస్త దూరంగా నిర్మాణం

నిర్మాణం, వివాద శాంతియుత పరిష్కార హక్కులు మావే - రామ జన్మభూమి కేసులో షియా వక్ఫ్ బోర్డు అఫిడవిట్
వక్ఫ్ బోర్డు నిర్ణయాన్ని స్వాగతించిన బిజెపి - 11 నుంచి సుప్రీం నిరంతర విచారణలు

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : అయోధ్యలో వివాదస్పద బాబ్రీ మసీదు స్థలం తమకే చెందుతుందని, అయితే వివాద పరిష్కారాలకు రామజన్మభూమికి దగ్గర్లోనే మసీదు నిర్మాణం జరుపుకుంటామని షియా కేంద్ర వక్ఫ్ బోర్డ్ సుప్రీంకు నివేదించింది. మంగళవారం ఈ మేరకు ఉత్తర ప్రదేశ్‌కి చెందిన ఈ బోర్డు 30 పేజీల వివరణలతో తన అఫిడవిట్‌ను సమర్పిస్తూ, వివాదస్పద స్థల పరిధిలో ఉన్న బాబ్రీ మసీదు తమ వారసత్వ సంపదగా పేర్కొంటూ కక్షిదారులతో చర్చలు జరుపుకుని సమస్యని శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు తమకే హక్కు, అధికారాలు ఉన్నట్లు వివరించింది. ప్రస్తుత వివాదాస్పద ప్రదేశానికి సహేతుకమైన స్థలంలో మసీదు నిర్మాణం చేపడతామని పేర్కొంది. ఇందుకు సుప్రీం ఆదేశాలకు అనుగుణంగా ఓ కమిటీన ఏర్పాటు చేస్తామని, ఇందుకు కొంత సమయం కేటాయించాని కోరింది. రామజన్మభూ వివాదంపై అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సత్వర విచారణలు చేపట్టాలంటూ పిటీషన్లు దాఖలు క్రమంలో వక్ఫ్‌బోర్డు నివేదిక ప్రాముఖ్యతని సంతరించుకుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఖేహార్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగస్టు 11 నుంచి నిర్విరామంగా విచారణ చేస్తామంటూ ఇప్పటికే కేంద్రం, యుపిప్రభుత్వాలతో పాటు కక్షిదారులందరికీ నోటీసులు పంపింది. కాగా 2010లో అలహాబాద్ హైకోర్టు వివాదస్పద రామజన్మభూమి, బాబ్రీ మసీదు లున్న 2.77 ఎకరాల భూమిని మధ్యే మార్గంగా మూడు భాగాలుగా విభజించి తీర్పుని ప్రకటించిన విషయం విదితమే. అలహాబాద్ హైకోర్టు తీర్పుపై విభేదిస్తూ అప్పట్లో అనేక పిటీషనుల దాఖలు కావటంతో అన్నింటిని కలగలిపి విచారిస్తామని సుప్రీం ప్రకటించింది. అయితే గత ఏడు వత్సరాలుగా ఈ పిటీషన్లపై కనీస కదలిక లేదంటూ బిజెపి సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి అత్యవసర విచారణకు సిద్ధం కావాలని, కేసుల విచారణ వేగవంతం కావాలని సుప్రీంని ఆశ్రయించారు. ఈ పిటీషన్‌ని పరిగణలోనికి తీసుకున్న సుప్రీం ధర్మాసనం ఈ నెల 11 నుంచి విచారణ ప్రారంభించనుంది.

స్వాగతించిన బిజెపి

రామజన్మభూమి కట్టడాన్ని అంగీకరిస్తూనే కొంత దూరంలో మసీదు నిర్మించుకుంటామంటూ షియా వక్ఫ్‌బోర్డు వాదనని బిజెపి ఆహ్వానించింది. ఈ మేరకు బిజెపి రాజ్యసభ సభ్యుడు సుబ్రహ్మణ్యస్వామి మీడియాతో మాట్లాడుతూ షియాలు తమ వంతు సహకారాన్ని రాముడి మందిరానికి అందిం చేందుకు ముందుకు రావటం హర్షణీయమని, ఇదంతా ఆ భగవంతుడి లీలే




నంటూ వ్యాఖ్యా నించారు.

అది విలువలేని బోర్డు

రామజన్మభూమిపై తమకే అన్ని హక్కులు ఉన్నాయంటూ ఉత్తరప్రదేశ్ షియాల వక్ఫ్ బోర్డు సుప్రీంలో అఫిడవిట్ దాఖలు చేయటంపై ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ అఫిడవిట్‌ను సుప్రీం కోర్టు పరిగణలోనికి తీసుకోవద్దని, ఎలాంటి నిర్దేశిత విలువలు షియా వక్ఫ్‌బోర్డుకు లేవని లా బోర్డు ప్రకటించింది.

మైలాన్ నుంచి హెచ్‌ఐవి నిరోధక వ్యాక్సిన్ 'అవోంజా'

హైదరాబాద్, ఆగస్టు 8: భారత్‌లో పెచ్చుమీరి విస్తృతంగా వ్యాపిస్తున్న హెచ్‌ఐవి వ్యాధినిరోధక చికిత్సలో వినియోగించేందుకుగాను మైలాన్ తక్కువ మోతాదులోని అవోంజా మందులను మార్కెట్‌లకు విడుదల చేసింది. భారత్‌లో తగుమాత్రపు మోతా దులో హెచ్‌ఐవి చికిత్సకోసం మొట్టమొదటి సారిగా ప్రపంచ ఆరోగ్యసంస్థ సిఫారసుచేసిన యాంటీ రిట్రోవైరల్ మందును విడుదలచేస్తోంది. భారత్‌లోని రోగులకు అతి తక్కువ ధరలకు అందుబాటులోనికి తెచ్చేందుకు సహకరిస్తోంది. మైలాన్ ఎస్‌వి అనుబంధంగా ఉన్న ప్రముఖ అంతర్జాతీయ ఫార్మాకంపెనీ మైలాన్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాంటీ రిట్రోవైరల్ మందు అవోంజా (టిఎల్‌ఇ 400)కి భారత ఔషధ నియంత్రణ డైరెక్టర్ జనరల్ ఆమోదం లభించింది. అవోంజా అనేది ఒక నిర్ణయించిన మోతాదుల



కలయిక అని వీటిలో లమివుడైన్, ఈఫవిరెంజ్, టెనోఫోవిర్‌డైఐసోప్రోక్సిల్ ఫ్యుమరేట్ మాత్రలు 400 మిల్లీగ్రాములు,300 మిగ్రాములు, 300 మిగ్రాములు ఉన్నాయి. హెచ్‌ఐవి ఎయిడ్స్ కోసం చికిత్స పొందుతున్న ప్రజలకు ప్రత్యామ్నాయ ఉత్తమ చికిత్సగా ప్రపంచ ఆరోగ్యసంస్థ ఈ మందును సిఫారసు చేసింది. మైలాన్ అధ్యక్షుడు రాజీవ్‌మల్లిక్ మాట్లాడుతూ అవోంజాని అభివృద్ధిచేసి భారత్‌లో హెచ్‌ఐవి రోగులకోసం తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న యాంటీ రిట్రోవైరల్ వ్యాక్సిన్‌లకంటే తక్కువ ధరకు అవోంజా రోగులకు లభిస్తుందని, భారత్‌లో ఈ కలయికని అందించే మొదటి కంపెనీ మైలాన్ అని ఆయన అన్నారు. భారత్‌లో హెచ్‌ఐవితో 21.17 లక్షలమంది ప్రజలు బాధపడుతున్నట్లు రెండేళ్ల క్రితమే అంచనా వేసారు. వీరిలో 6.5శాతం మంది 15 ఏళ్ల లోపు చిన్నపిల్లలే ఉన్నారు. రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో మణిపూర్‌లో హెచ్‌ఐవి ప్రాబల్యం 1.15 శాతంగా అత్యధికంగా ఉన్నట్లు కేంద్రం అంచనా వేసింది. వయోజనుల్లో ఈ ప్రాంతాల్లో మరింత వ్యాపించిందని అంచనా. ఆ తర్వాత మిజో రాంలలో 0.08శాతం, నాగాలాండ్‌లో 0.78 శాతం, ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణల్లో 0.66శాతం, కర్ణా టకలో 0.45 శాతం, గుజరాత్‌లో 0.42శాతం, గోవా రాష్ట్రాల్లో 0.40శాతంగా ఎయిడ్స్‌వ్యాధిగ్రస్తులున్నట్లు ఆరోగ్య శాఖ అంచనావేసింది. హెచ్‌ఐవి పరీక్షల్లో పాజిటివ్ ఫలితాలు వచ్చినవారు సిడి4కౌంట్ లేదా క్లినికల్ దశతో సంబంధంలేకుండా యాంటీరిట్రోవైరల్‌చికిత్స పొందుతారు. 2030 నాటికి ఎయిడ్స్‌ని అంతంచేసే భారత్ దేశం తన సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలు నెరవేర్చుకోడంలో భారత్‌కు మైలాన్ అవోంజా మద్దతునిస్తుందని వెల్లడించింది. అంతర్జాతీయంగా 100కి పైగా అభివృద్ధి చెందుతున్నదేశాల్లో హెచ్‌ఐవి ఎయిడ్స్‌కోసం చికిత్స పొందుతున్న 50శాతం రోగులకు మైలాన్ ప్రాణాల్ని కాపాడే ఎఆర్‌విలను సరఫరాచేస్తోంది. కంపెనీ సమగ్రమైన ఎఆర్‌వి పోర్టుఫోలియో 14 క్రియాశీలక ఔషధ ముడిపదార్థాలు, 50వరకూ పూర్త యిన మోతాదులను ఫస్ట్‌లైన్, సెకండ్‌లైన్, పీడి యాట్రిక్ మోతాదుల్లో ఉన్నట్లు మైలాన్ రాజీవ్‌మల్లిక్ వివరించారు.

కమ్మనిపాలలో కాలకూట విషం

- హానికారక రసాయనాలతో కల్తీచేస్తున్న వైనం, వరుసగా పట్టుబడుతున్న పాలకల్తీ ముఠాలు

- మరో ఇద్దరు పాలకల్తీవ్యాపారుల అరెస్టు, అక్రమార్కులపై ఉక్కుపాదం..ఎసిపి మల్లారెడ్డి

ఇబ్రహీంపట్నం,అగస్టు 8,ప్రభాతవార్త: అక్రమార్కుల వక్రబుద్ధితో ఆరోగ్యప్రదాయినిగా నిలవాల్సిన పాలు కల్తీకోరల్లో చిక్కి కాలకూటం విషం చిమ్ముతున్నాయి. మనిషి ఆరోగ్యానికి దోహదంచేసే విటమిన్‌లు, పోషకాలను పుష్కలంగా అందించే పాలు నేడు హానికారరసాయనాలతో విషతుల్యం అవుతున్నా యి. తక్కువపరిమాణంలో స్వచ్ఛమైన పాలను తీసుకొని అందులో రసాయన మిశ్రమాలను కలపడం ద్వారా పాలను అధికంచేసి సొమ్ము చేసుకోవాలన్న దుష్టబుద్ధితో కొందరు పాల వ్యాపారులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడవుతోంది. అయితే అక్రమార్కుల భరతంపట్టేదిశగా పట్నం పోలీసులు చేపడుతున్న తనిఖీల్లో పాలకల్తీ ముఠాలు ఒక్కొక్కటిగా పట్టుబడుతున్నాయి. అరునెలల క్రితం ఓముఠా స్వచ్ఛమైన పాలలో యూరియాను కలుపుతూ అడ్డంగా దొరికిపోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. మంచాల మండలం జాపాల అనుబంధగ్రామం అస్మత పూర్‌లో ఈఘటన వెలుగు చూసింది. ఇది మరవకముందే యాచారం మండ లం మేడిపల్లిలో



పట్టుబడిన కల్తీ పాలవాహనాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

మరో ముఠా పాలను కల్తీచేస్తూ పోలీసులకు చిక్కింది. ఇబ్రహీంపట్నం లోనూ పాలకల్తీ ముఠాను పోలీసులు నిఘాపెట్టి పట్టుకు న్నారు. కొద్దిరోజుల క్రితం అదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధి లోనూ పాలకల్తీ కేంద్రాలపై పోలీసులు దాడులు జరపడం విశేషం. అయా సంఘటనల్లో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్‌కు తరలించారు. నిందితులతోపాటు హానికారక రసాయానాలను విక్రయిస్తున్న వారిని సైతం పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడం గమనార్హం. ఈక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి మల్లారెడ్డి నేతృత్వంలో పోలీసులు ప్రత్యేకనిఘా పెట్టడంతో ఒక్కొక్కటిగా కల్తీముఠాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఇబ్రహీంపట్నం సమీపంలో ఓ వాహనానంపై అనుమానంతో పోలీసులు తనిఖీలు జరుపగా అందులో కల్తీపాలు తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈపాలను యాచార ం మండలం మొగుళ్లవంపు నుంచి ఓఆటోలో నగరానికి తరలిస్తుండగా ఇబ్రహీంపట్నం కట్టమైసమ్మ సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. ఈ తనిఖీల్లో ఇద్దరు నిందితులు మూడెడ్ల యాదగిరిరెడ్డి(46), చందూరిమహే ష్(26)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అటోతో పాటు ఏడుపాలడబ్బాలు, 280లీటర్ల పాలను వారు స్వాధీనం చేసుకున్నారు. ఈపాలలో కలిపేందుకు వాడుతున్న రసాయనాన్ని పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. పట్టుబడిన కల్తీపాల మిశ్రమాన్ని స్వచ్ఛమైనపాలను వేరుగావేరుగా పరిశీలించగా కల్తీపాలు గులాబివర్ణంలో కన్పించాయి. గతంలో జరిగిన సంఘటనల్లో వేర వేరు రసాయానాలు వాడగా ఇందులోమాత్రం హైడ్రోజన్‌పెరాక్సైడ్‌ను వాడినట్లు ఏసిపి తెలిపారు. ఇది కేవలం పాలను ఎక్కువకాలం నిల్వఉంచేందుకు వాడే రసాయనంగా చెప్పారు. అక్రమాలకు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని అయన హెచ్చరించారు. కాగా మీడియాసమావేశంలో ఇబ్రహీంపట్నం సిఐ స్వామి, ఎస్సైలు విజయ్, శంకర్‌కుమార్, కానిస్టేబుల్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నికలో టిడిపికి
ఓటమి భయం పట్టుకుంది: తమ్మినేని సీతారాం

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: తెలుగుదేవం పార్టీకి నంద్యాల ఉప ఎన్నికలో ఓటమి భయం పట్టుకుందని వైఎస్సార్సీ అధికార ప్రతినిధి తమ్మినేని సీతారాం అన్నారు. అందుకే నంద్యాల ఎన్నికల్లో గెలుపు కోసం ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతి, అరాచకాలకు పాల్పడుతుందన్నారు. మంగళవారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నంద్యాలలో ఎలాగైనా గెలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్య విలువలను పక్కన పెడుతున్నారన్నారు. కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, టిడిపి నగదు పంపిణీకి పోలీసులు కాపలా కాస్తున్నారని తమ్మినేని ఆరోపించారు. మంత్రులు, ఎంఎల్‌ఏలు, టిడిపి నాయకులు నంద్యాలలో తిష్టవేసి పోలీస్ పహారాలో డబ్బులు, మద్యం ఏరులై పారించడం దారమన్నారు. రాత్రికి రాత్రే శిలాఫలకాలు లేకుండా టెంకాయలు కొడుతున్నారన్నారు. ఎక్కడా చూసినా, ఎందులో చూసిన అవినీతి కనిపిస్తుం దని, బాబుకు గాలి దొరకడం లేదని, లేకపోతే దాన్ని కూడా లీటర్ల కొద్ది ప్యాకెట్‌లలో అమ్ముకునే వాడంటూ ఎద్దేవా చేశారు. నంద్యాల బహిరంగ సభలో చంద్ర బాబుపై వైఎస్ జగన్ చేసినా వ్యాఖ్యల్లో ఏ తప్పు లేదని తెలిపారు. నంద్యాల ఉప ఎన్నిక సజావుగా సాగాలంటూ కేంద్ర బలగాలు మోహరిం చాలని గవర్నర్, ఈసికి ఈసందర్భంగా తమ్మినేని సీతారా విజ్ఞప్తి చేశారు. స్వేచ్ఛాయుత వాతా వరణం లో సజావుగా ఎన్నికలు జరపాలని కోరారు. సిఎం మంత్రి ప్రజాస్వామ్యాన్ని ఏవిధంగా నవ్వులుపాలు చేస్తున్నారో, ఎన్నికలను ఎంత అప హాస్యం చేస్తున్నారో ఇక్కడ దురాగతాల్ని ఎండగట్టాలన్నారు.

'స్వీయ నిఘా' పెంచుకోండి

సిడబ్ల్యుసి సమావేశంలో అధినేత్రి సోనియా సూచన

వ్యక్తిగత దాడులపై అప్రమత్తంగా వ్యవహరించాలి

అహ్మద్‌పటేల్‌ని ఓడించాలని బిజెపి కుట్ర పన్నింది


అత్యవసర సమావేశానికి హాజరుకాని రాహుల్

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : వ్యక్తిగత దాడుల నుంచి తమని తాము కాపాడుకునేందుకు పార్టీ నేతలు ఎవరికి వారే సొంతంగా నిఘా పెంచుకోవాల్సిన అవసరం ఉందని సోనియాగాంధీ వ్యాఖ్యానించారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సిడబ్ల్యుసి ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడు దాడులను ప్రోత్సహించదని, ప్రస్తుతం దేశంలో పరిస్థితులు వివిధ వైవిధ్యాలతో నిండి ఉన్నందున ఉద్దేశ పూర్వకంగానే పార్టీ నేతలపై పలువురు దాడికి దిగుతున్నట్లు ఆమె ఆరోపించారు. ఇది నేతల వ్యక్తిగత స్వేచ్ఛపై చేస్తున్న దాడేనని తను భావిస్తున్నానని అన్నారామె. ప్రస్తుత తరుణంలో మన స్వేచ్ఛపై జరుగుతు న్న దాడిని నిలువరించు కునేందుకు స్వీయ నిఘా ను పెంచుకోవటం ద్వారానే శత్రువులకు దూరంగా అప్రమత్తతో వ్యవహరించవచ్చని నేతలకు సూచిం చారామె. ఈ సందర్భంగా గుజరాత్‌లో జరిగిన రాజ్యసభ ఎన్నికలపై చర్చజరిగింది. పార్టీలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్న అహ్మద్ పటేల్ ని ఓడించాలని తొలి నుంచి బిజెపి కుట్రలు చేస్తోం దని ఆరోపించిన సోనియా, ఎన్నిక సమయానికి మరి ఇద్దరు కాంగ్రెస్‌శాసనసభ్యులు బిజెపి అభ్యర్థి కి ఓటు వేయటంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసా రు. మరోవైపు దేశంలోని యువతని నిర్జీవ పరిస్థి తి నెలకొందని, రైతాంగం ఎదుర్కొంటున్న పరిస్థితులపై కేంద్రం చేష్టలుడిగి చూడటంపై ఈ సమావేశంలోపాల్గొన్న మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆందోళన వ్యక్తం చేసారు. కాగా క్విట్ ఇండి యా ఉద్యమ 75వ వార్షికోత్సవం సందర్భంగాజరిగిన ఈప్రత్యేక సిడబ్ల్యుసి సమావే శానికి కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ హాజరు కాలేదు. ఆయన వైరల్ ఫీవర్‌తో బాధపడుతు న్నం దునే ప్రస్తుత సమావేశానికి హాజరుకాలేదని ఎఐసిసి కమ్యూనికేష్స్ ఛైర్మన్ రాందీప్ సుర్జేవాలా మీడియాకు చెప్పారు.



మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, చిత్రంలో మాజీ ప్రధాని మన్మోహన్ తదితరులు

భూ రికార్డుల ప్రక్షాళనపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి: చాడ



హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: తెలంగాణ భూ రికార్డుల ప్రక్షాళనలకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించడం మంచిందేనని సీపీఐ తెలిపింది. కానీ దానికి ముందు రాష్ట్రస్థాయిలోని రెవెన్యూ నిపుణులు, రైతు సంఘాలు, రాజకీయ పా ర్టీలతో వర్క్‌షాపు ఏర్పాటు చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. వర్క్‌షాప్‌లో ప్రభుత్వం తన వైఖరిని వివరించి అందరి అభిప్రాయాలతో ముందుకు సాగాలని సూచించారు. దీనివల్ల ఆచరణాత్మకమైన కార్యాచరణను రూపొందించాలన్నారు. ఆ తర్వాత జిల్లా, మండల స్థాయిలోనూ అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు. గతంలో అనేక సార్లు భూ రికార్డుల గురించి చెప్పినప్పటికీ ఆచరణ రూపం దాల్చలేదన్నారు. తాజాగా తెలం గాణ ప్రభుత్వం గ్రామ గ్రామాన సర్వే చేసి భూ రికార్డులు సరిచేస్తామన్న సీఎం కేసీఆర్ ప్రకటన నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. 1936లో సర్వే జరిగినా 1954లో అధికారికంగా అమల్లోకి వచ్చాయన్నారు. కానీ ఇప్పటి వరకు వీటిలో మార్పులు చేయకపోవడంతో రికార్డులన్ని తారుమారై వివాదాలకు దారితీస్తున్నాయని తెలిపారు. నాటి నుంచి ఇప్పటివరకు భూ వ్యవహారాలు పెద్ద ఎత్తున లిలిగేషన్స్‌లుండడం, వేల సంఖ్యలో కోర్టులో పెండింగ్ ఉండడం వ్యవస్థ తీరుతెన్నులకు అద్ధం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే భూ రికార్డులు ఆవశ్యకమన్నారు. భూముల సర్వే బాధ్యతలను మూడు గ్రామాలకు కలిపి ఒక అధికారికి అప్పగించాలనే ప్రభుత్వ యోచన స రికాదన్నారు. రెవెన్యూ అధికారితో పాటు వ్యవసాయ, పంచాయతీరాజ్ అధికారులను ఇందులో భాగస్వాములను చేయాలని సూచించారు. పట్టా, ప్రభుత్వ భూములు (శిఖం, ఇనాం, పోరంబోకు, బండరాయి, సీలింగ్ భూములు) వివాదాస్పదమవుతున్నాయని తెలిపారు.

కాచిగూడ - కాకినాడ టౌన్ ప్రత్యేక రైలు

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కాచిగూడ – కాకినాడ టౌన్‌కు రెండు ప్రత్యేక రైళ్ళను దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. కాచిగూడ – కాకినాడ టౌన్ (07452) రైలు ఈ నెల 24న కాచిగూడలో 18:45 గంటలకు బయలుదేరి తర్వాత రోజు 5:40 గంటలకు కాకినాడ టౌన్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్ – కాచిగూడ (07453) రైలు ఈ నెల 27న కాకినాడ టౌన్‌లో 18:10 గంటలకు బయలుదేరి త ర్వాత రోజు 5 గంటలకు కాచిగూడకు చేరుకుంటుంది. రెండు ఎసీ టు టయర్, నాలుగు ఎసీ త్రి టయర్, ఏడు స్లీపర్ క్లాస్‌లు, రెండు లగేజీ బోగీలతో మల్కాజ్ గిరి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఎలూరు,. తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్ల కోట స్టేషన్ల మీదుగా రాకపోలు సాగిస్తుంది.

సిగ్నల్, టెలికమ్యూనికేషన్ చీఫ్ ఇంజనీర్‌గా వినయ్ మోహన్ బాధ్యతల స్వీకరణ

దక్షిణ మధ్య రైల్వే సిగ్నల్, టెలికమ్యూనికేషన్స్ చీఫ్ ఇంజనీర్‌గా వినయ్ మోహన్ శ్రీవాస్తవ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. 18984లో ఇండియన్ రైల్వేలో చేరిన ఈయన జబల్‌పూర్‌లోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలే జీలో బిటెక్‌ను కాన్పూర్‌లో ఎంటెక్‌ను పూర్తి చేశారు. రైల్వేలో వివిధ హోదాల్లో పనిచేసిన శ్రీవాస్తవ చీఫ్ ఇంజనీర్‌గా బాధ్యతలను స్వీకరించారు.

అదనపు కోచ్‌ల ఏర్పాటు: ప్రయాణీకుల వెయిటింగ్ భారీగా పెరగడంతో పలు రైళ్లకు అదనపు కోచ్‌లను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. వాటి వివరాలను మంగళవారం రైల్వే అధికారులు వెల్లడించారు. సికింద్రాబాద్ – కాకినా డ టౌన్ (07075) ఈ నెల 11న, తిరుగు ప్రయాణంలో ఈ నెల 12న కాకినాడ టౌన్ – సికింద్రాబాద్ (07076) ప్రత్యేక రైళ్ళలో రెండు స్లీపర్ క్లాస్ కోచ్‌లను, కాచిగూడ – కాకినాడ పోర్ట్ (07425) ఈ నెల 11 నుంచి సెప్టె ంబర్ 22 వరకు, తిరుగు ప్రయాణంలో కాకినాడ పోర్ట్ – కాచిగూడ (07426) ఈ నెల 12 నుంచి సెప్టెంబర్ 23 వరకు ప్రత్యేక రైళ్ళ ఒక స్లీపర్ కోచ్‌ను, అదే విధంగా కాచిగూడ – కృష్ణారాజపురం (07603) ఈ నెల 13 నుంచి 24 వరకు, తిరుగు ప్రయాణంలో కృషాష్ణరాజపురం – కాచిగూడ (07604) ఈ నెల 14 నుంచి 25 వరకు ప్రత్యేక రైలులో ఒక స్లీపర్ కోచ్‌ను అదనంగా ఏర్పాటు చేస్తున్నారు.

పెనుకొండలో ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రెక్వెస్టు స్టాఫ్: ప్రయాణీకుల విజ్ఞప్తి మేరకు భువనేశ్వర్ – బెంగుళూరు సిటీ భువనేశ్వర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు పెనుకొండ వద్ద రిక్వెస్టు స్టాఫ్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు రైల్వే మంత్రిత్వశాఖ అనుమతి మంజూరు చేసింది. దీంతో రెండు ని మిషాల ఈ ఎక్స్‌ప్రెస్ పెనుకొండలో అగుతుందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. భువనేశ్వర్ – బెంగుళూరు (18463) ప్రశాంత్ ఎక్స్‌ప్రెస్ పెనుకొండకు 8:38 గంటలకు చేరుకొని 8:40 గంటలకు బయలుదేరుతు ఉంది. తిరుగు ప్రయాణంలో బెంగుళూరు – భువనేశ్వర్ (18464) ఎక్స్‌ప్రెస్ పెనుకొండకు 16:38 గంటలకు చేరుకొని 16:40 గంటలకు బయలుదేరుతుంది.

కూరగాయల ధరలను నియంత్రించాలి: తమ్మినేని



హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: రాష్ట్రంలో కూరగాయల ధరలు భగ్గుమంటుండడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఎం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ధరల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం సంచార వాహనాల ద్వారా సబ్సిడీ రేట్లకే కూరగాయలను అందజేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. టమోట, బెండకాయ, బీన్స్, ఇతర కూరగాయాలతో పాటు ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి, వంటనూనెలు, బియ్యం తదితర నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతూ సామాన్యులను బెంబేలెత్తుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. టమోట, పచ్చిమిర్చి ధరలు కొంతమేరకు తగ్గినా దళారులు ఆ ఫలితాన్ని ప్రజలకు అందనీయడం లేదన్నారు. ధరల పెరుగుదలతో ఇంటి వారాంతపు బడ్జెట్ పెరిగి కుటుంబ అవసరాలకు సరిపడ కూరగాయాలను తగ్గించుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. దీంతో శరీరానికి అందాల్సిన పోషకాలు అందడం లేదన్నారు. వర్షాలు పడి పంట చేతికొచ్చే సమయంలోనే ధరలిలా ఉంటే రానున్న రోజుల్లో పరిస్థితులెలా ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కూరగాయలు సాగుచేసి రాజధానికి అందించేవారన్నారు. ప్రస్తుతం ఈ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధహస్తాల్లో చిక్కుకున్నాయని విమర్శించారు. వీటికి తోడు రైతుకు మద్దతు ధర నిర్ణయించడం, సబ్సిడీలు అందజేయడం, రవాణా సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వ ం విఫలమవ్వడంతో దళారులదే ఇష్టారాజ్యమైందన్నారు. దీంతో అటు రైతు ఇటు వినియోగదారులు బాధిలవుతున్నారని ఆరోపించారు. కూరగాయలను సబ్సి డీ రేట్లకే అందజేసేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సంచార వాహనాల ద్వారా నిర్ణీత ధరలకే విక్రయించాలని, రైతులు కూరగాయల సాగును పెంచే విధంగా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఓపెన్ యాక్సెస్‌పై అదనపు సర్‌చార్జీలు..!

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చేసే వినియోగదారులపై అదపపు సర్‌చార్జీలు మోపాలని నిర్ణయించాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ డిస్కంలు ఓపెన్ యాక్సెస్ ద్వారా విద్యుత్ కొనుగోళ్లు చేపట్టే సంస్థల నుంచి సర్‌చార్జీలు వసూలు చేసేందుకు అనుమతించాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలిని ఆశ్రయించాయి. టిఎస్ఎస్‌పిడిసిఎల్ సెక్షన్ 42,2003విద్యుత్ చట్టం ప్రకారం ఓపెన్ యాక్సెస్ ద్వారా విద్యుత్ కొనుగోళ్లకు అనుమతించేందుకు దరఖాస్తు చేసుకున్నాయి. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లు చేపట్టే పరిశ్రమలు, సంస్థలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులకు సర్‌చార్జీలు వసూలు చేస్తున్నాయి. ఈ సర్ చార్జీలు కొన్ని రాష్ట్రాల్లో యూనిట్‌కు రూ.2 వరకు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోనూ ఓపెన్ యాక్సెస్ ద్వారా విద్యుత్ కొనుగోళ్లు చేపట్టే పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య వర్గాలు ట్రాన్స్‌మీషన్ వ్యవస్థను ప్రభుత్వ రంగం సంస్థల నుంచే వినియోగించుకుంటున్న నేపథ్యంలో సదరు సంస్థలపై అదనపు సర్‌చార్జీలను వేసేందుకు నిర్ణయించాయి. ఈ విషయంపై 2017-18కు సంబంధించి అదనంగా సర్‌చార్జీలను అనుమతించాలని డిస్కంలు ఇఆర్‌సిని కోరిన నేపథ్యంలోవిద్యుత్ నియంత్రణ మండలి సెప్టెంబరు 6సాయంత్రం 5గంటల లోపు దీనిపై అభ్యంతరాలు వెల్లడించాలని ప్రకటించింది.

విద్యుత్ కార్మికుల ఆత్మహత్యలను నిలువరించాలి: తమ్మినేని

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: క్రమబద్దీకరణ విషయంలో ఆందోళనలకు గురవుతున్న విద్యుత్ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని సీపీఎం ఆందోళన వ్యక్తం చేసింది. విద్యుత్ కార్మికుల ఆత్మహత్యలను ఆపేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవా లని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రవ విజ్ఞప్తి చేశారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించిన టీఆర్ఎస్ అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.

జిఎస్టిపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి: సిపిఎం

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: జీఎస్టీ వల్ల రాష్ట్ర ప్రజలపై పడుతున్న భారాలను తగ్గించడానికి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అఖిలపక్షాన్ని ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్ళాలని సీపీఎం డిమాండ్ చేసింది. జీఎస్టీ భారాలపై రాజీలేని పోరాటం చేస్తామని సీఎం కేసీఆరే స్వయంగా ప్రకటించి 24 గంటలు గడవకుండానే దీనిపై వెచిచూద్దామని పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సీఎం తన స్వప్రయోజనాల కోసం బీజేపీతో రాజీపడి రాష్ట్ర ప్రజలను బలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఎంబీ.భవన్‌లో మంగళవారం కార్యకర్తల సమావేశం జరిగింది.

మిషన్ భగీరథ ద్వారా డిసెంబర్ నాటికి అన్ని గ్రామాలకు తాగునీరు: చీఫ్ సెక్రటరీ ఎస్.పి.సింగ్

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: మిషన్ భగీరథ కింద డిసెంబర్ నాటికి అన్ని గ్రామాలకు తాగునీటి అందించాల్సి ఉన్నందున జిల్లా కలెక్టర్లు తరచూ పనులను సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ అన్నారు. ఈ పథకం కింద 19 ఇంటెక్ వెల్స్ నిర్మించాల్సి ఉండగా, 16 వెల్స్ నిర్మాణం పూర్తయిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో యెల్లేరు భూపాలపల్లిలోని ములుగు-ఘన్‌పూర్, కొత్తగూడెం జిల్లాలో దుమ్ముగూడెం ఇంటెక్ వెల్స్ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ పనులను కలెక్టర్లు సమీక్షించి వేగవంతం చేయాలని సూచించారు. ఈపథకం కిందకొత్తగా 50 ట్రీట్ మెంట్ ప్లాంట్‌లను నిర్మిస్తున్నట్లు ఈ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ల పనులు నిర్ణీత గడువులోపల పూర్తయ్యేందుకు పర్యవేక్షించాలని కోరారు. కొన్ని జిల్లాలోని ప్రైవేటు వ్యవసాయ భూముల నుంచి వెళ్లన్న 240 కిలోమీటర్ల పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్ ఏర్పాటుకుగానూ 18,590 పనులకు గానూ 12,248 పనులను కాంట్రాక్టర్లకు అప్పగించడం జరిగిందన్నారు. గ్రామాలలో 10,343 పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో 1237 పనులు పూర్తయినట్లు తెలిపారు. అంతర్గత పైప్‌లైన్ నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్లు శ్రద్ధ చూపించాలన్నారు. ప్రతి వారం సమీక్షించాలన్నారు. మిషన్ భగీరథలో భాగంగా మొదటి విడతగా 12 జిల్లాలలో, రెండవ విడదత 18 జిల్లాలో తాగునీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. 18 మున్సిపాలిటీలలో వివిధ పథకాల కింద నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు.

జిఎస్‌టిపై కేంద్రం స్పందించకపోతే న్యాయపోరాటం

జిఎస్‌టి సంక్షేమ పథకాలకు గుదిబండ కాకూడదు: మంత్రి ఈటల

నిజామాబాద్ ఆగస్టు 8, ప్రభాతవార్త: వస్తుసేవల పన్ను(జిఎస్‌టి) విషయంలో రాష్ట్రం కోరిన అంశాలపై కేంద్రం సానుకూలంగా స్పందించకపోతే న్యాయపోరాటం చేస్తామని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. మంగళవారం నిజామాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిఎస్‌టి కౌన్సిల్ సమావేశానికి నేను హాజరైనా, మంత్రి కెటిఆర్ హాజరైనా అక్కడ ప్రభుత్వ వాదననే వినిపిస్తామన్నారు. ఎవరు హాజరైతే ఏంటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ జిఎస్‌టిపై అనవసర రాజకీయం చేస్తోందని ఆయన విమర్శించారు. జిఎస్‌టి సంక్షేమ పథకాలకు గుదిబండ కాకూడదని చెప్పారు. ప్రతి సారి సమావేశాల్లో సామాన్య ప్రజల మీద భారం పడకుండా చూడాలని కోరామన్నారు. దేశంలో ఒకే పన్ను విధానం రావాలని అప్పటి యూపిఏ, ఇప్పటి బిజేపి(ఎన్‌డిఏ) ప్రభుత్వాలు ఎంపవర్డ్ కమిటీ వేసుకుని విధివిధానాలు తయారుచేశాయని చెప్పారు. అనంతరం జిఎస్‌టిపై నిర్వహించిన ప్రతి కౌన్సిల్ సమావేశానికి రాష్ట్రం ప్రభుత్వం తరఫున హాజరై పలు నిర్మాణాత్మకమైన సూచనలు చేశామన్నారు. రాష్ట్రాలను అడుక్కునే వారి వలే చేయవద్దని చెప్పామన్నారు. కొత్త పన్ను విధానంలో ప్రాక్టికల్ టాక్సేషన్ ఉండాలని చెప్పామన్నారు. పన్ను చెల్లించేలా ఉండాలే తప్ప ఎగపెట్టే విధంగా ఉండకూడదని సూచించామన్నారు.

ఆర్టీసీ నష్టాలను తగ్గిస్తున్నాం!...జీతాలకు ఇబ్బందుల్లేవ్!!

జిహెచ్ఎంసి నుంచి రెండేళ్లుగా నిలిచిపోయిన సాయం!?: ఆర్టీసీ ఎండి ఎం.వి.రమణారావు

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: తెలంగాణ ఆర్టీసీని నష్టాల నుంచి బయటపడేసేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాలు..సూచనల మేరకు తీసుకుంటున్న చర్యల వల్ల సత్ఫలితాలు వస్తున్నాయనీ..నష్టాలను తగ్గిస్తున్నామని టిఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ జి.వి. రమణారావు వెల్లడించారు. సంస్థ ఉద్యోగులకు వేతనాల చెల్లింపులు సక్రమంగా ఉన్నాయా? అనీ ప్రభాతవార్త ప్రతినిధి' ప్రశ్నించగా అలాంటిదేమీ లేదని..1వ తేదీనే అందరికి జీతాలు సక్రమంగానే చెల్లిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా టిఎస్ సాధించిన ప్రగతి..సంస్థలోని కార్మికుల సమస్యలు వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను మంగళవారం ఆయన వివరించారు. టిఎస్ ఆర్టీసీలోని 55 వేల మంది కార్మికులు, ఉద్యోగుల వేతనాల కోసం ప్రతి నెల 120 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు రమణారావు తెలిపారు. పీకల్లోతు నష్టాలలో ఉన్న టిఎస్ ఆర్టీసీని ఆదుకునేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ నుంచి సాయం అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు 2015-16 ఆర్థిక సంవత్సరంలో 330 కోట్ల సాయం అందించారని ఆయన పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత 2016-17, 2017-18 ఆర్థిక సంవత్సరాలలో జీహెచ్ఎంసి నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని తెలిపారు. ముఖ్యంగా సంస్థకు వస్తున్న నష్టాల్లో హైదరాబాద్‌లోనే ఎక్కువగా ఉన్నాయన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయరాదని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి: జి.చెన్నయ్య

హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 8, ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశం జాతీయ సమస్య అని తెలుగు రాష్ట్రాలలో ఎస్సీలను ఎబిసిడిలుగా వర్గీకరించరాదని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం న్యూ ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయ సహాయ మంత్రి రాందాస్ అత్వావాలేను కలిసి వినతి పత్రాన్ని ఆయన సమర్పించారు. ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు, గత ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, జాతీయ ఎస్సీ కమిషన్ వర్గీకరణ సాధ్యం కాదని తీర్పు ఇచ్చాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం వర్గీకరణ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి మాల, మాదిగల మధ్య చిచ్చుపెట్టాయని, పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టరాదని కేంద్ర మంత్రికి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగిందన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టరాదని డిమాండ్ చేస్తూ ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జంతర్ మంతర్ వద్ద ధర్నాలు నిర్వహిస్తామని, ఆదే విధంగా కేంద్ర మంత్రులకు వినతి పత్రాలను సమర్పిస్తామని ఆయన వివరించారు.

మాజీ ఎంపి రమేష్ రాథోడ్‌పై ఎమ్మెల్యే రేఖానాయక్ ఫిర్యాదు

ఆదిలాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఆదిలాబాద్ మాజీ ఎంపి రమేష్ రాథోడ్‌పై నిర్మల్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖానాయక్ పోలీసులకు ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది. రమేష్ రాథోడ్ తన పట్ల దురుసుగా ప్రవర్తించాడని ఆమె పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె అనుచరులు నిర్మల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. దీంతో ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు, దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారు. కాగా రమేష్ రాథోడ్ టిడిపి నుంచి ఎంపీగా గెలిచి గత ఎన్నికల్లో ఓడిపోయారు. ఇటీవలే ఆయన కూడా టిఆర్ఎస్‌లో చేరారు.

'ప్రజాస్వామ్యంలో 12మంది సిఎం పదవిని ఆశిస్తే తప్పేంటి'?

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీలో 12మంది ముఖ్యమంత్రి అభ్యర్థులుంటే హరీష్‌రావుకున్న అభ్యంతరమేమిటో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జి.నిరంజన్ ప్రశ్నించారు. నాయకత్వ లేవితో టిఆర్ఎస్ పార్టీలో కెసిఆర్ తప్ప వేరే వారికి ముఖ్యమంత్రి యోగ్యత లేదేమోకానీ దశాబ్దాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి యోగ్యత గల నాయకులు అనేక మంది ఉండడం కాంగ్రెస్ పార్టీకే గర్వకారణమన్నారు. గత 1970కు పూర్వం నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, డా. మర్రిచెన్నారెడ్డి, వి.బి.రాజు, పి.వి.నర్సింహారావు లాంటివారు, 1970 తరువాత డా. మర్రిచెన్నారెడ్డి, పి.వి.నర్సింహారావు. రాజారామ్, టి.అంజయ్య, విజయ భాస్కర్‌రెడ్డి, జలగం వెంగళరావు, భవనం వెంకట్రామ్, ఎన్.జనార్థన్‌రెడ్డి, జి.వెంకటస్వామి, పి.శివశంకర్‌లాంటివారు అనేక మంది ఏక కాలంలో ముఖ్యమంత్రి అభ్యర్థులుగా ఉన్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అభ్యర్థులు లేకుండా టిఆర్ఎస్ లాంటి నియంతృత్వ రాచరిక పోకడల పార్టీలో జరుగుతుందేమె కానీ కాంగ్రెస్ పార్టీలాంటి ప్రజాస్వామ్య పార్టీలో అది సహజమని హరీష్‌రావు గుర్తిస్తే మంచిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై కంటే ప్రజా సమస్యల గురించి ఆలోచిస్తే మంచిదని నిరంజన్ హితవు పలికారు.

'పార్లమెంటులో బిసి బిల్లు ఆమోదించే వరకు ఉద్యమం చేపట్టాలి'

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: చట్టసభల్లో యాభై శాతం రిజర్వేషన్లు సాధించడమే ఇప్పుడు బిసిలకు ఏకైక లక్ష్యం కావాలనీ..అందుకు జాతీయ స్థాయిలో బిసి సామాజికవర్గాలకు చెందిన కుల సంఘాలు, నాయకులు ఉమ్మడిగా దేశవ్యాప్తంగా పోరాటం చేయాల్సిన ఆవశ్యత ఏర్పడిందని ఏపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసెన శంకర్‌రావు తెలిపారు. దేశంలో సామాజిక న్యాయం, సామాజిక మార్పు, పరివర్తన జరగాలంటే చట్టసభలోప్లి బిసిలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించినపుడే సాధ్యమన్నారు. ఈప్రజాస్వామ్య కర్తవ్యాన్ని విస్మరిస్తున్న పాలక ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి రాజకీయ రిజర్వేషన్ల సాధనకు ఉద్యమబాట పట్టడం బిసినాయకత్వానికి ప్రస్తుతం తక్షణ కర్తవ్యమన్నారు. ఈదిశగా పార్లమెంటులో బిసి బిల్లు పెట్టించి, ఆమోదించవరకు జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని చేపట్టి వివిధ రూపాల్లో బలంగా కొనసాగించాల్సి ఉందన్నారు.

'కేసులను మాఫీ చేస్తూ ప్రభుత్వం జిఓ జారీ చేయడం దారుణం'

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: తెలుగుదేశం నేతలపై నమోదైన కేసులను మాఫీ చేస్తూ చంద్రబాబు నాయుడి ప్రభుత్వం జి.ఓలు విడుదల చేయడం దారుణమని వైఎస్సార్సీ ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. తనవాడు అయితే చాలు ఎన్ని నేరాలు అయినా కేసులు ఎత్తివేస్తామన్న చంద్రబాబు ధోరణిపై ఆయన మండిపడ్డారు. మంగళవారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కేసుల ఉపసంహారణపై పిల్ దాఖలు చేశామన్నారు. తన పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందన్నారు. గృహ దహనాలు, టూటీలు, ప్రభుత్వ ఉన్నతాధికారులను నిర్భందించడం, మహిళపై అత్యాచార యత్నాలు, హత్యయత్నాలు లాంటి నేరాలు చేస్తే ఐపిసి కింద కేసులు నమోదు చేస్తారన్నారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి జి.ఓలు విడుదల చేయించడం దారుమన్నారు. ఎవరైనా చట్ట ప్రకారం, ధర్మం ప్రకారం వ్యవహరిస్తే వాళ్ళ అక్కడి నుంచి ఔట్ అన్నారు. జిఓ పద్దతి ప్రకారం తయారు అవుతాయని, ప్రభుత్వం వాటిని పూర్తిగా మార్చివేసిందన్నారు.

శ్రీశాంత్ కల నెరవేరేనా?



కేరళ హైకోర్టులో ఊరట
నిషేధం ఎత్తివేయాలని బిసిసిఐ ఆదేశాలు
మళ్లీ జట్టులోకి పునరాగమనం చేస్తా
జట్టులోకి వస్తే అద్భుతాలు సృష్టిస్తానన్న శ్రీశాంత్

పి.వి.రమణ/స్పోర్ట్స్‌ప్రతినిధి: పదేళ్ల క్రితం పదునైన ఫాస్ట్ బౌలింగ్‌తో భారత్ జట్టులో సుస్థిర స్థానం సంపాదించుకున్న శ్రీశాంత్ కెరీర్ ఉన్నత దశలో ఉండగా, వివాదాలతో పక్కకితప్పుకోవాల్సి వచ్చింది. ప్రతిభ ఉన్నా, ప్రత్యర్థులపైకి తరచూ గొడవలకి వెళ్తున్నాడనే అపవాదు అతని కెరీర్ ఆరంభం నుంచి ఉంది. ఐపిఎల్‌లో నోటి దురుసు కారణంగా, స్పిన్నర్ హర్భజన్ సింగ్ చేత చెంపదెబ్బలు తినడమే దీనికి నిదర్శనం. అనంతరం 2013 ఐపిఎల్‌లో స్పాట్ ఫిక్సింగ్ కారణంగా అతనిపై బిసిసిఐ జీవితకాల నిషేధం విధించడం, తాజాగా కేరళ హైకోర్టు దాన్ని ఎత్తివేయాలని తీర్పు చెప్పడంతో మళ్లీ శ్రీశాంత్ వార్తల్లోకి వచ్చాడు. ఒక వేళ ఈ ఫాస్ట్ బౌలర్‌పై నిషేధం వేటు పడకపోయుంటే, అతను ఖచ్చితంగా భారత్ జట్టులో అగ్రశ్రేణి బౌలర్‌గా ఎదిగి ఉండేవాడని రికార్డులు చెబుతున్నాయి. అయితే తాజాగా ఒక జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మళ్లీ తిరిగి భారత జట్టులోకి వస్తానని, 2019 వరల్డ్ కప్ ఆడాలని ఉందని, జట్టులోకి వస్తే పాక్ బౌలర్ అమీర్‌లా అద్భుతాలు సృష్టిస్తానంటున్నాడు శ్రీశాంత్ క్రికెట్ కెరీర్‌లోని పలు అంశాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

నిషేధాన్ని ఎత్తివేయాలని హైకోర్టు ఆదేశాలు: టీమిండియా ఫాస్ట్ బౌలర్ శ్రీశాంత్‌కు కేరళ హైకోర్టులో ఊరట లభించింది. శ్రీశాంత్‌పై బిసిసిఐ విధించిన జీవితకాల నిషేధాన్ని ఎత్తివేయాలని కేరళ హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. 2013లో ఐపిఎల్‌లో స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణలతో ఢిల్లీ పోలీసులు శ్రీశాంత్‌ను అరెస్టు చేయడంతో బిసిసిఐ అతనిపై జీవితకాల నిషేధం విధించింది. గతేడాది ఢిల్లీ పోలీసులు ఫిక్సింగ్‌పై సరైన ఆధారాలు చూపలేకపోవడంతో ఢిల్లీలోని ట్రయల్ కోర్టు కూడా స్పాట్ ఫిక్సింగ్ కేసులో శ్రీశాంత్‌ను నిర్దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే. ఈ తీర్పు తర్వాత తనపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని శ్రీశాంత్ బిసిసిఐని కోరినప్పటికీ బోర్డు తిరస్కరించింది. నిషేధంపై గత రెండేళ్లుగా బిసిసిఐతో పోరాడుతున్న శ్రీశాంత్ గత మార్చిలో కేరళ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టు క్లీన్‌చిట్ ఇచ్చినా బోర్డు తనను కావాలని వేధిస్తోందని పిటిషన్ వేశాడు. నిర్దోషిగా కోర్టు ప్రకటించిన తర్వాత కూడా తనపై నిషేదాన్ని ఎత్తివేయకపోవడం రాజ్యాంగ హక్కులను కాలరాయడమేనని అతను వాదించాడు. ప్రాథమిక సమాచారంతోనే ఢిల్లీ పోలీసులు తనను అరెస్టు చేశారని, ఆ సమాచారం ఢిల్లీ కోర్టు ముందు ఉంచగా తిరస్కరించినట్లు వెల్లడించాడు. నిషేధం ముందు కనీసం తన వాదనని కూడా బిసిసిఐ వినకపోవడం శోచనీయమని అప్పట్లో శ్రీశాంత్ ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై స్పందించిన హైకోర్టు అతడు నిర్దోషిగా తేలినా బోర్డు ఎలా నిషేధిస్తుంది? సహజ న్యాయాన్ని తిరస్కరించడమే అవుతుందని తీర్పు సందర్భంగా కేరళ హైకోర్టు వ్యాఖ్యానించింది. 2013లో శ్రీశాంత్‌తో పాటు ఇద్దరు రాజస్థాన్ రాయల్స్ ఆటగాళ్లు అజిత్ చండీలా, అంకిత్ చవాన్‌లను స్పాట్ ఫిక్సింగ్ కేసులో ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈనేపథ్యంలో బిసిసిఐ శ్రీశాంత్‌పై నిషేదం విధించింది. దీంతో పాటు స్కాట్లాండ్ క్రికెట్‌లీగ్ 2017లో ఆడేందుకు చూసిన శ్రీశాంత్‌కి నిరభ్యంతర పత్రంజారీ చేయడానికి బిసిసిఐ నిరాకరించింది. తాజాగా హైకోర్టు తీర్పుతో శ్రీశాంత్‌కు ఊరట లభించింది.

హైకోర్టు తీర్పుపై స్పందించిన బిసిసిఐ: భారత ఫాస్ట్ బౌలర్ శ్రీశాంత్‌పై ఉన్న జీవితకాల నిషేధాన్ని ఎత్తివేయాలని కేరళ హైకోర్టు తీర్పునివ్వడంపై తాజాగా బిసిసిఐ స్పందించింది. కేరళ హైకోర్టు తీర్పు ఈరోజే ఇచ్చింది. బిసిసిఐ న్యాయ విభాగం దాన్ని పరిశీలిస్తుండటంతో ప్రస్తుతం ఏమి మాట్లడలేను. ఆ విభాగం ఇచ్చే సూచనల్ని బోర్డు సభ్యులతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని బిసిసిఐ తాత్కాలిక అధ్యక్షుడు సి.కె.ఖన్నా వెల్లడించారు. మరోవైపు కేరళ క్రికెట్ అసోసియేషన్‌ఈతీర్పుపై సంతోషంవ్యక్తంచేసింది. శ్రీశాంత్‌కి మొదటి నుంచి అసోసియేషన్ మద్ధతుగా నిలుస్తోంది. సోమవారం అతడికి అనుకూలంగా తీర్పువచ్చింది. అయితే, శ్రీశాంత్ విషయంలో బిసి సిఐ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

మళ్లీ జట్టులోకి వస్తానని నమ్మకం ఉంది: కేరళ హైకోర్టు తీర్పు నేపథ్యంలో శ్రీశాంత్ తాను తిరిగి భారత్ తరుపున ఆడతాననే నమ్మకం కలిగిందని ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. టీమిండియా జట్టులో తొలిసారి చోటు దక్కించుకున్నప్పుడు కంటే ఇప్పుడు ఎంతో సంతోషంగా ఉందని అన్నాడు. కోర్టు తీర్పు పట్ల శ్రీశాంత్ సంతోషాన్ని వ్యక్తం చేశాడు. దోషులుగా తేల్చిన మహ్మద్ అమీర్ లాంటి ఆటగాళ్ళ, ఐసిసి, ఆయా దేశాల క్రికెట్ సంఘాల మద్ధతుతో వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీల్లో ఆడుతున్నారు. తాను కూడా త్వరలో భారత్ తరుపున క్రికెట్ ఆడుతానని ఆశాభావం వ్యక్తం చేశారు. నేను క్రికెట్ ఆడేందుకు బిసిసిఐ, కేరళ క్రికెట్ అసోసియేషన్ అనుమతి ఇస్తే ప్రాక్టీస్ మొదలు పెడతా. నా వయసు 34ఏళ్లు. సచిన్, మిస్బా, యూనిస్ ఖాన్ లాంటి ఆటగాళ్లు 40ఏళ్లు వచ్చేవరకు క్రికెట్ ఆడారు. వారే నాకు స్ఫూర్తి. 2019 ప్రపంచకప్‌లో ఆడాలనేది నా కల. కానీ నేను వరల్డ్ కప్ ఆడితే అది నిజంగా అద్భుతమే అవుతుంది అని శ్రీశాంత్ అన్నాడు. అద్భుతం జరిగితే తప్ప ఈ కల సాకారం కాదని నాకు తెలుసు. కానీ నేను అద్భుతాలు నమ్ముతాను కానీ నాకు నమ్మకం ఉంది. బౌలింగ్ విభాగంలో ప్రస్తుతం పోటీ ఎక్కువగా ఉంది. ఒకప్పుడు నేను జట్టులోకి వచ్చినప్పుడు కూడా ఇలాంటి పరిస్థితే ఉంది. ఒకప్పుడు నేను జట్టులోకి వచ్చినప్పుడు కూడా ఇలాంటి పరిస్థితే ఉండేది. గంటకు 140కి.మీ. వేగంతో బంతులేసే అవకాశం కోసం ఎదురు చూస్తున్నా. టెస్టుల్లో 100 వికెట్లు తీయాలనేది నాలక్ష్యం. ఇంకో 13 తీస్తే అది నెరవేరుతుంది. కేరళ తరుపున రంజీ ట్రోఫీ నెగ్గాలనేది నా చిరకాల వాంఛ. నా అనుభవాన్ని కేరళ ఆటగాళ్లతో పంచుకుంటా. నాకు ఆరు నెలలు సమయం ఇవ్వండి నేనేంటో చూపిస్తా అన్నాడు. నా ప్రతిభ మీద నా నమ్మకం ఉంది. తప్పకుండా పునరాగమనం చేయగలను అని శ్రీశాంత్ ధీమా వ్యక్తం చేశాడు. 2010లో ఫిక్సింగ్ కారణంగా ఐదేళ్ల పాటు నిషేధానికి గురై..మళ్లీ పాక్ జట్టులోకి పునరాగమనం చేసిన ఫాస్ట్ బౌలర్ మహ్మద్ అమీర్ తరహాలో, భారత్ జట్టులోకి మళ్లీ రావాలని కోరుకుంటున్నట్లు శ్రీశాంత్ వెల్లడించారు. ఆయన కల నెరవేరేనా, లేదో వేచి చూడాలి మరి.

మూడో టెస్టుకు టీమిండియా జట్టులో
జడేజా స్థానంలో అక్షర్ పటేల్?
శ్రీలంక జట్టులో హెరాత్ దూరం





కొలంబో: మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఆతిథ్య శ్రీలంకతో చివరిదైన మూడో టెస్టు ఆగస్టు 12 పల్లెకెలెలో ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. కొలంబోలో జరిగిన రెండో టెస్టులో నిబంధనలను ఉల్లంఘించినందుకు ఐసిసి ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాపై సస్పెన్షన్ వేటు పడిన సంగతి తెలిసిందే. దీంతో జడేజా స్థానంలో తుది జట్టులో ఎవరుచోటు దక్కించుకుంటారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఓ యువ బౌలర్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. గుజరాత్‌కు చెందిన అక్షర పటేల్ భారత్ తరుపున 30వన్డేలు, 7టీ20లు ఆడాడు. వన్డేల్లో 35 వికెట్లు తీయగా టీ 20ల్లో 7వికెట్లను తీశాడు. టెస్టుల్లో మాత్రం ఇంకా ఆడలేదు. సస్పెన్షన్‌కు గురైన జడేజా స్థానంలో అక్షర్ పటేల్‌ని ఎంచుకోవాలని బిసిసిఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అక్షర పటేల్ దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్నాడు. బిసిసిఐ గనుక అతడిని మూడో టెస్టుకి ఎంపిక చేస్తే దక్షిణాఫ్రికా పర్యటనను మధ్యలోనే వదిలేసి నేరుగా శ్రీలంకకు చేరుకోవాల్సి ఉంటుంది. ఇదేగనుక జరిగితే శ్రీలంక పర్యటనలో హార్థిక్ పాండ్యా తర్వాత భారత్ తరుపున టెస్టుల్లో ఆరంగేట్రం చేసిన ఆటగాడిగా అక్షర పటేల్ నిలుస్తాడు. ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా అక్షర పటేల్, రాహుల్ ద్రవిడ్ కోచింగ్ నేతృత్వంలోని భారత్-ఏ తరుపున దక్షిణాఫ్రికాలో పర్యటిస్తున్నాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో అక్షర్ పటేల్ 3 మ్యాచుల్లో 6 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపిఎల్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్, ముంబై ఇండియన్స్ తరుపున ఆడాడు.

శ్రీలంక జట్టులో హెరాత్ దూరం: మూడో టెస్టుకి శ్రీలంక వెటరన్ స్పిన్నర్ రంగనా హెరాత్ దూరం కానున్నాడు. ఈమేరకు శ్రీలంక క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. గత మూడు వారాలుగా రంగనా హెరాత్ విశ్రాంతి లేకుండా ఆడుతుండటంతో శ్రీలంక క్రికెట్ బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. అంతకుముందు శ్రీలంక ప్రధాన పేసర్ నువాన్ ప్రదీప్ గాయం కారణంగా టెస్టు సిరీస్‌కు దూరమైన సంగతి తెలిసిందే. హెరాత్‌కు ఎటువంటి గాయం అవలేదని, గత మూడు వారాల నుంచి అధిక వర్క్‌లోడ్ కారణంగా అతడికి మూడో టెస్టులో విశ్రాంతి కల్పించాలని శ్రీలంక క్రికెట్ బోర్డు మేనేజర్ అపాంక గురుసిన్హా తెలిపారు. జింబాబ్వేతో జరిగిన ఏకైక టెస్టులో హెరాత్ 71.1 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఆ తర్వాత భారత్‌తో జరిగిన రెండు టెస్టుల్లో 91 ఓవర్ల పాటు బౌలింగ్ వేశాడు. ఇలావరుసగా మూడు టెస్టుల్లో సుమారు 200 ఓవర్లు బౌలింగ్ చేయడంతో హెరాత్‌పై విపరీతమైన భారం పడింది. అతని వయస్సు దృష్టిలో పెట్టుకుని విశ్రాంతినిచ్చామని అపాంక గురుసిన్హా తెలిపారు. మరోవైపు రాబోయే రెండు నెలల్లో పాకిస్తాన్‌తో శ్రీలంక టెస్టు సిరీస్‌ను ఆడనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం సరైందేనని చెప్పాడు. మూడుటెస్టుల సిరీస్‌లో ఇప్పటికే రెండు టెస్టులను కోల్పోయిన లంకజట్టు మూడో టెస్టులో కనీసం పరువు నిలుబెట్టుకోవాలని చూస్తోంది.

ఆసీస్ ప్రపంచ రికార్డుని కోహ్లీసేన బద్దలు కొడుతుంది: రవిశాస్త్రి



కొలంబో: ఆతిథ్య శ్రీలంకతో కొలంబో వేదికగా రెండో టెస్టులో విజయం సాధించి టీమిండియా మూడు టెస్టుల సిరీస్‌ను 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 622/9 వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. తద్వారా టెస్టుల్లో 29వసారి 600కు పైగా పరుగుల మార్కును భారత్ తన ఖాతాలో వేసుకుంది. అయితే ఈఘనతను భారత్ కంటే ఆసీస్ మూడు సార్లు అధికంగా సాధించి అగ్రస్థానంలో కొనసాగుతోంది. టెస్టు క్రికెట్‌లో ఆస్ట్రేలియా 32సార్లు 600కు పైగా పరుగుల మార్కును అందుకుని ప్రపంచ రికార్డుని సాధించింది. అయితే ఈరికార్డుని అధిగమించే సత్తా కోహ్లీసేనకు ఉందని టీమిండియా ప్రధాన కోచ్ రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు.

ఆసీస్ వరల్డ్ రికార్డును అధిగ మించడానికి స్వల్పదూరంలో ఉన్నాం. నారెండేళ్ల పర్యవేక్షణలో ఆసీస్ సాధించిన రికార్డును భారత్ బద్దలు కొడుతుంది. కాకపోతే ఏ సమయంలో అనేది మాత్రం చెప్పలేనని రవిశాస్త్రి పేర్కొన్నాడు.

ఆల్ రౌండర్‌గా అగ్రస్థానంలో జడేజా



టాప్‌లో కొనసాగుతున్న భారత్ జట్టు

దుబాయి: ఐసిసి టెస్టు బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్న జడేజా మరో అరుదైన ఘనతను అందుకున్నాడు. బంగ్లాదేశ్ ఆటగాడు అల్‌హసన్‌ను వెనక్కునెట్టి ఆల్‌రౌండర్‌గా అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. భారత్-శ్రీలంక మధ్య కొలంబోలో జరిగిన రెండో టెస్టులో జడేజా బ్యాట్, బంతితోనూ రాణించిన సంగతి తెలిసిందే. ఈ టెస్టులో జడేజా 70 పరుగులు సాధించడంతో పాటు 7 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో అతడు ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. భారత్‌కు చెందిన పలువురు ఆటగాళ్లు తమ ర్యాంకులను మెరుగు పరుచుకున్నారు. బ్యాట్స్‌మెన్‌లలో పుజారా ఒక మెట్టు పైకెక్కి 3వ స్థానాన్ని దక్కించుకున్నాడు. 132 పరుగులు సాధించిన రహానె 11 స్థానాలు ఎగబాకి ఆరోస్థానంలో నిలిచాడు. కోహ్లీ ర్యాంకులో ఎలాంటి మార్పులేదు. ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. కెఎల్ రాహుల్ (11), సాహా (44), రవీంద్ర జడేజా (51) కూడా తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు. బౌలర్ల జాబితాలో జడేజా అగ్రస్థానంలో కొనసాగుతుండగా మరో భారత ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ రెండో ర్యాంకును చేజార్చుకున్నాడు. ఇంగ్లాండ్‌కి చెందిన అండర్సన్ రెండో స్థానంలో నిలవగా, అశ్విన్ మూడో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. మహ్మద్ షమి(20), ఉమేశ్ యాదవ్ (22) తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు. ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా అగ్రస్థానంలో కొనసాగుతుండగా అల్‌హసన్, రవిచంద్రన్ అశ్విన్, మొయిన్ అలీ, బెన్ స్టోక్స్ ఆతర్వాత స్థానాల్లో కొనసాగుతున్నాడు. జట్ల విషయానికొస్తే 123 పాయింట్లతో భారత్ జట్టు అగ్రస్థానంలో కొనసాగుతుండగా 2012 నుంచి సరైన సిరీస్ విజయం కోసం ఎదురుచూస్తున్న దక్షిణాఫ్రికా ఏడు పాయింట్లు చేజార్చుకున్నా రెండో స్థానాన్ని నిలబెట్టుకుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగు టెస్టుల సిరీస్‌ని 3-1తో ఇంగ్లాండ్ చేజిక్కించుకున్నా ర్యాంకింగ్స్‌లో మాత్రం ఇంగ్లాండ్ నాలుగో స్థానం నుంచి మూడో స్థానానికి ఎగబాకింది.

దక్షిణాఫ్రికాతో సిరీస్‌కి ముందు 99 పాయింట్లతో ఉన్న ఆ జట్టు మూడు విజ యాలతో ఆరు పాయింట్లు ఖాతాలో వేసుకుంది. శ్రీలంక వేదికగా జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌లో ఇప్పిటికే 2-0తో ఆధిక్యం సాధించిన భారత్ చివరి టెస్టులో కూడా గెలిస్తే 125 పాయింట్లతో అగ్రస్థానాన్ని మరింతసుస్థిరం చేసుకోనుంది.



నన్ను కోహ్లీతో పోలుస్తారేంటి?



ఆ పోలికే వద్దు: బాబర్ ఆజామ్

ఇస్లామాబాద్: భారత కెప్టెన్ విరాట్ కోహ్లీతో తనని అస్తమానం పోల్చుతుండటంతో పాకిస్తాన్ మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ బాబర్ అజామ్ ఒకింత మెరుగైన బ్యాటింగ్‌తో అజామ్ ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటికే బ్యాట్స్‌మెన్‌గా నిరూపించుకున్న కోహ్లీతో ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్న తనని పోల్చడం సరికాదని అజామ్ సూచించాడు. కొద్దిరోజుల క్రితం అజామ్ ఓ క్రీడా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రపంచంలోనే నంబర్ వన్ క్రికెటర్‌గా ఎదగాలన్నది నాకోరికన్నాడు. పాకిస్తాన్ కోచ్ మిక్కి ఆర్థర్ ఇటీవల మాట్లాడుతూ బాబర్ అజామ్ యంగ్ గన్. అతను ప్రత్యేకమైన క్రికెటర్? కెరీర్ ఆరంభంలో విరాట్ కోహ్లీ ఎలా ఉండేవాడో ఇప్పుడు అజామ్ అలానే ఆడుతున్నాడు. ఇది అతిపెద్ద ప్రశంస అని నాకు తెలుసు. కానీ...దీనికి అతను అర్హుడే అని వెల్లడించాడు.

ఈ ప్రశంసపై తాజాగా అజామ్ స్పందించాడు. విరాట్ కోహ్లీ గొప్ప బ్యాట్స్‌మెన్. నేను ఇంకా నేర్చుకునే దశలోనే ఉన్నా. మా ఇద్దరి మధ్య పోలికలు ఎలా ? నన్ను బాబర్ అజామ్‌గా గుర్తిస్తే చాలు. నేను కోహ్లీలా ఆడటం లేదు. నాకంటూ ప్రత్యేక శైలి ఉంది. కెరీర్‌లో కొన్ని దీర్ఘకాలిక లక్ష్యాలున్నాయి. వాటిని అనుసరించి అడుగు లేస్తున్నా. కానీ ఎప్పటికైనా కోహ్లీలా జట్టుకి ఉపయోగపడే ఇన్నింగ్స్‌లు ఆడా లని ఉందని అని అజామ్ వెల్లడించాడు. ట్విట్టర్‌లో అజామ్ అభిమానులతో స్వయంగా ఛాటింగ్‌లో పాల్గొన్నాడు.

ఈసందర్భంగా ఓ అభిమాని మీ అభిమాన ఆటగాడు ఎవరని అడుగ్గా ఎబి డివిలియర్స్, విరాట్ కోహ్లీ, హషీమ్ ఆమ్లా అని తెలిపాడు. తాను క్రికెట్‌ను ఎంచుకునేందుకు తన అంకుల్ కారణమని ఆయనతో కలిసి వీధుల్లో క్రికెట్ ఆడిన సంఘటనలు ఇంకా గుర్తు ఉన్నాయని ఓ అబిమాని అడిగిన ప్రశ్నకు అజామ్ సమాధానం ఇచ్చాడు.

నన్ను జట్టులో నుంచి తీసేయండి : జులన్ గోస్వామి



న్యూఢిల్లీ: ఐసిసి మహిళల ప్రపంచకప్ ఆరంభంలోనే తనను జట్టు నుంచి పక్కకి తప్పించాల్సిందిగా భారత ఫాస్ట్ బౌలర్ జులన్ గోస్వామి కోచ్‌ని స్వయంగా కోరిందట.

అయితే అప్పుడు కోచ్ ఈ సూచనని తిరస్కరించడంతో టోర్నీ మొత్తం ఆడిన జులన్ 10 వికెట్లు పడగొట్టింది. ముఖ్యంగా ఇంగ్లాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చిరస్మరణీయమైన 3/23 బౌలింగ్‌తో ఆకట్టు కుంది. కానీ బ్యాటర్లు తడబడటంతో భారత్ జట్టు 9 పరుగుల తేడాతో ప్రపంచకప్‌ని చేజార్చుకున్న విషయం తెలిసిందే. టోర్నీ ఆరంభంలో వెస్టిం డీస్‌తో మ్యాచ్ ముగిసిన అనంతరం కోచ్ తుశార్‌తో నా బౌలింగ్ గురించి చర్చించాను.

నేను మెరుగ్గా బౌలింగ్ చేయలేక పోతున్నానని...తర్వాత మ్యాచ్‌లో జట్టు నుంచి పక్కకి తప్పించాల్సిందిగా కోరాను. కానీ...కోచ్ నా అభ్యర్థనని తిరస్కరించారు. వద్దు నువ్వు భారత బౌలింగ్ విభాగాన్ని ముందుండి నడిపించాలని సూచించారని జులన్ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.